


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 164 వెల : 4 గురువారం 29 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

## ఎన్టీఆర్ నుంచి ప్రేరణ పొందా : మోడీ నివాళి



**న్యూఢిల్లీ, మే 28:** ఎన్టీఆర్ జయంతి సందర్భ ంగా ప్రధాని నరేంద్ర మోదీ నివాళి అర్పించారు. ఆయన తెలుగు సినీ రంగంలో విశిష్ట నటుడు.. దార్శనికత ఉన్న నాయకుడు అని కొనియాడారు. సినిమాల్లో ఎన్టీఆర్ పోషిం చిన పాత్రలను ఇప్పటికీ ప్రజలు తలచుకుంటూనే ఉంటు న్నా రని చెప్పారు. సమాజ సేవ, పేదలు, అణగారిన వర్గాల సాధి కారతకు కృషి చేశారన్నారు. ఆయన నుంచి ఎంతో ప్రేరణ పొందినట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని కూటమి ఎన్టీఆర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేస్తోందని వివరించారు.

### విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న

# బిఆర్ఎస్

- ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం
- కెసిఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బిఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడిక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు



**/హైదరాబాద్,మే28:** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తా యని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు.

వివరాలు 2లో

## జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

- లబ్దిదారులకు మంజూరు లేఖలు అందించాలి
- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటీ సిఎం భట్టి ఆదేశం



**/హైదరాబాద్,మే28:** రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని

వివరాలు 2లో



## తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

### - సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**/హైదరాబాద్,మే28:** తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965,

వివరాలు 2లో

### ముప్పై ఏళ్ల పోరాటానికి


## దక్కిన గుర్తింపు

- పద్మశ్రీ ఉద్యమకారులకు దక్కిన గౌరవం ● మందకృష్ణ మాదిగా వెల్లడి



**/హైదరాబాద్,మే28:** వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారులం దరికీ దక్కిన గౌరవం అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు అని తెలిపారు. 1994లో ఉద్యమం మొదలైందని, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటమన్నారు. సమాజంలో అన్ని వర్గాల అండదండలతోనే ఉద్యమం సాధ్యమయింద న్నారు. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మందకృష్ణ మాదిగ అన్నారు. మంగళవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన పద్మ పురస్కా రాల రెండో విడత ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా మందకృష్ణ పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. పద్మశ్రీ పురస్కారం ఉద్యమానికి దక్కిన అభినందనలు.

వివరాలు 2లో



## పంట నష్టపోయిన రైతులకు ఊరట

### - పరిహారాన్ని ఖాతాల్లో జమచేసిన ప్రభుత్వం

**/హైదరాబాద్,మే28:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరట నిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధు లను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై

## మండిపడ్డ కెటిఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కెసిఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కెటిఆర్ ఆరోపణలు



**/హైదరాబాద్,మే28:** మేడిగడ్డ బ్యారేజీ పై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్డీయే నివేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శిం చారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోప ణలను ఎల్ అండ్ టీ ఖండించడం సంతోష మన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడి గడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నిం చడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభు త్వానికి పూర్తిగా చెంపపెట్టు

వివరాలు 2లో



### టిడిపి జాతీయ అధ్యక్షుడిగా

## చంద్రబాబు

- మహానాడులో ఏకగ్రీవంగా ఎన్నిక
- ఇప్పటికే 30 ఏళ్లుగా అదే పదవిలో చంద్రబాబు
- మరో రెండేళ్ల పాటు ఆయనే అధ్యక్షుడు

**కడప,మే28:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నారా చంద్రబాబు నాయుడు మరో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. ఇప్పటికే ఆయన ఆ పదవిలో 30 ఏళ్లు పూర్తి చేసుకు న్నారు. 1995 లో తొలిసారి పార్టీ పగ్గాలు చేపట్టిన ఆయన అప్పటి నుంచి కొనసాగుతునే ఉన్నారు. టీడీపీ అధ్యక్ష ఎన్నిక ప్రతి రెండేళ్లకొకసారి జరుగుతుంది.

వివరాలు 2లో

## వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

### - బిజెపి నేతలకు కిషన్ రెడ్డి క్లాస్



**/హైదరాబాద్,మే28:** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ముఖ్యనేతలతో సమావేశమై నేతలకు క్లాస్ ఇచ్చారు. కొందరు నేతలు వ్యక్తిగత ఎజెండాలో పని చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు- ప్రెస్ మీ

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# 12 లక్షలు లంచం డిమాండ్

## - ఆర్ఐ కృష్ణను అరెస్ట్ చేసిన ఎసిబి

**రంగారెడ్డి,మే 28:** లంచం తీసుకుంటున్న అధికారులు ఎంత మందిని అరెస్ట్ చేసినా.. అవినీతి చేసే వాళ్లలో మాత్రం ఏమాత్రం మార్పు రావడం లేదు. చిన్న పని పెద్ద పని అనే తేడా లేకుండా లంచం డిమాండ్ చేసే అధికారులు రోజురోజుకీ పెరిగిపోతున్నారు. తాజాగా అవినీతి నిరోధక శాఖ అధికారుల వలలో లంచగొండి అధికారి చిక్కాడు. పట్టాదార్ పాస్ పుస్తకంలో 7 గుంటల స్థలం నమోదుకు లంచం డిమాండ్ చేసిన ఇబ్రహీంపట్నం ఆర్ఐ కృష్ణని అధికారులు అరెస్ట్ చేశారు. రూ.12లక్షలు ఇస్తే భూమిని పాస్‌బుక్‌లో నమో దు చేస్తానని బాధితుడిని కృష్ణ బెదిరించాడు. ఆర్ఐతో మాట్లాడిన కాల్ రికార్డులను బాధితులు ఎసిబి అధికారులకు ఇచ్చారు. దీంతో ఆర్ఐ కృష్ణను ఎసిబి అధికారులు అరెస్ట్ చేశారు.

# తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా ఏకే సింగ్

(మొదటి పేజీ తరువాయి)

జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితుల య్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

# ముప్పై ఏళ్ల పోరాటానికి దక్కిన గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగతంగా నా పేరుతో పద్మశ్రీ వచ్చినా.. ఇది ఉద్యమకారుల ందరికి దక్కిన గౌరవం. సమాజంలో అన్ని వర్గాల అండదం డలతోనే ఉద్యమం సాధ్యమయింది. 1994లో ఉద్యమం మొద లైంది, ఎమ్మార్పీఎస్‌ది ముప్పై ఏళ్ల పోరాటం. సుప్రీంకోర్టు సైతం ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యమ లక్ష్యం నెరవేరింది, కేంద్రం గుర్తింపు కూడా ఇచ్చింది. పద్మశ్రీ అవార్డును గౌరవంగానే కాదు బాధ్యతగా ఫీల్ అవుతున్నాం. ఇంకా పరిష్కారం కాని సమస్యల కోసం భవిష్యత్ ప్రయాణం ఉంటుంది. చట్టసభల్లో పరిష్కారం కావాల్సిన సమస్యలు ఉన్నాయి. రాజకీయాల్లోకి వచ్చినా కండువా మారదు. రాజకీయ చైతన్యం కోసం కూడా సిద్ధం అవుతాం. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీతోనే మాదిగలకు అన్యాయం జరిగింది. ఏపీలో చంద్రబాబు నాయుడు మాదిగలకు ప్రాతినిధ్యం పెంచారు' అని మందకృష్ణ మాదిగ అన్నారు.

# టిడిపి జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబు

(మొదటి పేజీ తరువాయి)

2014 రాష్ట్ర విభజన వరకు పార్టీ అధ్యక్షునిగా ఆయన ఉన్నారు. ఆ తర్వాత జాతీయ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.కాగా నేడు మహానాడులో పార్టీ కార్యవర్గాన్ని ఎన్నుకొనేందుకు నోటిఫికేషన్ విడుదల అయింది. మొదట అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగిన తర్వాత మిగిలిన కార్యవర్గం ఏర్పాటు అవుతుంది. అయితే టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు అధ్యక్షపదవి ఏకగ్రీవం అవుతూనే ఉంది.ఇక పార్టీ అధ్యక్షపదవికి చంద్రబాబు ఒక్కరే నామినేషన్ వేశారు.. దీంతో ఆయనను జాతీయ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.. ఆయన ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు..

# 4కోట్ల విలువైన గంజాయి పట్టివేత

**భద్రాద్రి కొత్తగూడెం,మే28:** తెలంగాణలో డ్రగ్స్, గంజాయిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నా.. నిత్యం ఎక్కడో ఒక చోట పట్టుబడుతూనే ఉంది. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. వీటి రవాణా మాత్రం ఆగడంలేదు. ఈజీ మనీకి అలవాటు పడ్డ వారు గంజాయిని రవాణా చేస్తున్నారు. తాభాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భారీగా గంజాయి పట్టుబడింది.



పక్కా సమాచారంతో బుధవారం జూలూరుపాడు మండలంలో పోలీసులు తనిఖీలు నిర్వహించి 8.30 క్వింటాళ్ల గంజాయి పట్టుకున్నారు. అనంతరం తొమ్మిది మంది సభ్యుల ముఠాను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన గంజాయి ధర మార్కెట్ లో

# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బిఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు.వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్స్‌లర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు.చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# జూన్ 2న రాజీవ్ యువ వికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తొడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి తో పాటు- రాష్ట్ర జి.డి.పి. లో వారిని భాగస్వామ్యం చేసే విధంగా యూనిట్ల ఎంపిక జరగాలని సి.ఎస్ సూచించారు. అదేవిధంగా వాతావరణ శాఖ విడుదల చేసిన హెచ్చరికల నేపథ్యంలో సంబంధిత జిల్లాలలో కురుస్తున్న వర్షాల పట్ల జిల్లా కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముందు జాగ్రత్తలపై దృష్టి సారించాలని సి.ఎస్ అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎస్సీ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ సెక్రెటరీ ఇ.శ్రీధర్, బీసీ సంక్షేమ కమిషనర్ బాల మాయాదేవి, మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా తదితరులు పాల్గొన్నారు.

# మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగ డుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలు ఒడటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలా కోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి. లేకపోతే అన్నదాతల ఆగ్రహానికి ముఖ్యమంత్రితో పాటు- కాంగ్రెస్-బీజేపీల కుట్ర రాజకీయాలకు తెలంగాణ రైతులు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం' అని ఎక్స్‌లో కేటీఆర్ రాసుకొచ్చారు.

# కెసిఆర్‌తో మరోమారు హరీష్ రావు భేటీ

## ● కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు



**గజ్వేల్,మే28:** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం.విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే

# వ్యక్తిగత ఎజెండాతో విమర్శలు తగవు

(మొదటి పేజీ తరువాయి)

వ్యక్తిగత దూషనలకు దిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీ కార్యాలయాన్ని వ్యక్తి గత అవసరాలకు వాడుకుంటే ఊరుకునేది లేదని నేతలకు గట్టిగా చెప్పారు. పార్టీ ఆఫీసులో పార్టీ లైన్ ప్రకారమే మాట్లాడాలని సూచించారు. ఇక మీదట ప్రెస్ మీట్లు- పెట్టాలంటే అనుమతి తప్పనిసరి అని పేర్కొన్నారు. ఇది తనతో పాటు- అందరికీ వర్తిస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. బీజేపీ పార్టీ నేతలు హుందాగా ప్రవర్తించాలని సూచించారు.బీజేపీ అంటే బాధ్యతగల పార్టీ అని సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన పార్టీ అని కీలక వ్యాఖ్యాలు చేశారు. రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా పార్టీ ఆఫీస్‌ను ఆశ్రయిస్తున్నారని.. అలాంటి వారికి న్యాయం చేసేలా నేతలు పోరాటం చేయాలని సూచించారు. అలా కాకుండా, ఇష్టం వచ్చినట్లు- ప్రెస్‌మీట్‌లు పెట్టి వ్యక్తిగత దూషణలకు దిగుతే చర్యలు తప్పవని స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

# మావోయిస్టుల పేరుతో బెదిరింపు లేఖ

## ● దండుగులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్,మే28:** మేడ్చల్ జిల్లాలోని షాపూర్‌నగర్‌లో మావోయిస్టు పేరుతో బెదిరింపు లేఖ కలకలం సృష్టించింది. మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోదరుడి కుటు-ంబాన్ని లేఖలో లక్ష్యంగా చేసుకున్నారు. రూ.50 లక్షలు ఇవ్వకపోతే కూన రవీందర్‌గౌడ్ కుమారుడు కూన రాఘవేందర్ గౌడ్‌ను చంపుతామని అందులో పేర్కొన్నారు. రెండు ఇళ్లను బాంబులతో పేల్చేస్తామని హెచ్చరించారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి ముందు వస్తువులు ధ్వంసం చేసి అక్కడ లేఖను ఉంచారు. ఈ క్రమంలో జీడిమెట్ల పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్టుల లేఖ కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 21న మావోయిస్టుల పేరుతో నిందితులు లేఖ రాశారు. వారిని కూన రాఘవేందర్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉంటున్న రాజు, అతడి స్నేహితుడిగా గుర్తించారు. నిందితుల వద్ద నాటుబాంబులు, 3 సెల్‌ఫోన్లు, 2 బెదిరింపు లేఖలను స్వాధీనం చేసుకున్నారు. నాటుబాంబులను వారు విజయనగరంలో కొనుగోలు చేసినట్లు తెలిసింది. కారుపై ఎరుపు రంగు టవల్‌లో లేఖ పెట్టి వెళ్లిపోయారు. ఘటన ఈ నెల 21న జరిగినట్లు- రాఘవేందర్‌గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరాల్లో ఓ వ్యక్తి మాస్క్ ధరించి వచ్చినట్లు- గుర్తించారు. తాజాగా నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

# బాసర ఆర్జీయూకెటిలో నోటిఫికేషన్ విడుదల

**బాసర,మే 28:** ఆర్జీయూకేటీ- బాసర, మహబూబ్ నగర్ సెంటర్ లలో ఆరు సంవత్సరాల సమీకృత విద్యా విధానంలో ఇంజనీరింగ్ విద్యను అభ్యసించుటకు అడ్మిషన్ నోటిఫికేషన్ ను వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్ విడుదల చేశారు. గ్రామీణ పేద విద్యార్థులకు 2008వ సంవత్సరంలో ప్రారంభించిన ఈ విశ్వవిద్యాలయం సాంకేతిక విద్యను అందించడమే లక్ష్యంగా ఏర్పాటయిందని, తదనుగుణంగా ఇంజనీరింగ్ విద్యను అందిస్తున్నామని తద్వారా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేద

# రుతుస్రావసమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ

**కరీంనగర్ మే 28 :** రుతుస్రావసమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత గురుంచి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అవగాహన కల్పించారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ ఆధ్వర్యంలో చామనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముక్దంపూర్ గ్రామం లోని ఇటుక బట్టీలలో పనిచేస్తున్న కార్మికులకు స్పెషల్ ఇమ్మ్యునైజేషన్ రెండవ రౌండ్ లో భాగంగా వ్యాక్సిన్ మిస్సయిన పిల్లలందరికీ వాక్సినేషన్ చేయడం జరిగిందన్నారు. మరియు అక్కడ ఉన్న 150 మంది మహిళలకు ఆరోగ్య మహిళా హెల్త్ క్యాంపు నిర్వహించి పరీక్షించి అవసరమైన వారికి మందులు ఇచ్చారని పేర్కొన్నారు. ముగ్గురు మహిళలకి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశారు. వాళ్ళకి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలు తెలుసుకుని చికిత్స అందించారు. తమకు తామే సెల్ఫ్ గా బ్రెస్ట్ క్యాన్సర్ గురించి సెల్ఫ్ ఎగ్జామినేషన్ ఎలా చేసుకోవాలో పివో ఎం సి హెచ్ డాక్టర్ సన వివరించారు. తర్వాత అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అక్కడ ఉన్న మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ రుతు స్రావసమయంలో తీసుకోవలసిన పరిశుభ్రత గురించి




వాళ్ళకి అవగాహన కలిగిస్తూ రుతుస్రావ సమయంలో కనీసం రోజుకు నాలుగు నుంచి ఆరు గంటలకు ఒకసారి ప్యాడ్ లను మార్చుకోవాలని, శక్తినిచ్చే ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాల్షియం అధికంగా ఉన్న ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. బహిష్టులను వాయిదా వేయడం కోసం తరచూ మాత్రలు వాడకూడదని దానివల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుందని, వాడిన శానిటరీ ప్యాడ్ లను పాత పేపర్లో చుట్టి బయటకి కనబడకుండా పారవేయాలని, వాటిని కాల్చి వేయడము లేదా భూమిలో పాతి పెట్టడం చేసుకోవాలి కానీ మరుగుదొడ్డిలో వేయకూడదని అవగాహన కలిగించారు. అక్కడ ఉన్న మహిళలందరికీ సానిటేషన్ ప్యాడులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమము యూని సెఫ్ మరియు హోప్ ఫర్ లైఫ్ ఫౌండేషన్ వారి సహ కారంతో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఐ ఓ డాక్టర్ సా జిద, పిఓ ఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా , చామనపల్లి వైద్యాధికారిడాక్టర్ఫిరోజ్,ప్రాథమికఆరోగ్యకేంద్రంసిబ్బందిపాల్గొన్నారు.

# జిల్లా విద్యాధికారి సరెండర్




**కరీంనగర్ మే 28 :**
ఇటీవల నిర్వహించిన ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యా యుల శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను జిల్లా విద్యాధికారి జనార్దన్ రావును ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. కరీంనగర్ జిల్లా విద్యాధికారిగా డైట్ కళాశాల ప్రిన్సిపాల్ మొండయ్యకుఅదనపుబాధ్యతలు అప్పగించారు.

# లింగ నిర్ధారణలు పరీక్షలు చట్టరీత్యా నేరం

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత

**రాజన్న సిరిసిల్ల మే 28 :** లింగ నిర్ధారణలు పరీక్షలు చట్టరీత్యా నేరమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రజిత అన్నారు. బుధవారం రోజున జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రజిత అధ్యక్షతన పి సి పి ఎన్ డి టి అడ్వైజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ గర్భస్థ పూర్వ పిండా మరియు గర్భస్థ లింగ నిర్ధారణ లింగ నిర్ధారణలు పరీక్షలు చట్టరీత్యా నేరమని అన్నారు. గర్భస్రావాలు భ్రూణ హత్యలు నివారించాలని, గర్భస్థ శిశువులను కాపాడవలసిన బాధ్యత మన అందరిపై ఉందని, లింగ నిర్ధారణ పరీక్షలు నిషేధించబడినాయని పి సి పి ఎన్ డి టి యాక్ట్1994-1996 రూల్స్ ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నడిపే స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడంతో పాటు, చట్టాలు అమలు చేసి 50,000 రూపాయల జనమానతోపాటు, మూడు సంవత్సరాలు జైలు శిక్ష విధించవలసిన ఆవశ్యకతను ఈ




సందర్భంగా తెలిపారు. స్కానింగ్ నిర్వాహకులు ప్రతి గర్భిణీ స్త్రీ స్కానింగ్ వివరాలు ఫామ్ ఎఫ్ లో పొందుపరుస్తూ, వారి యొక్క వివరాలు స్కానింగ్లో రెండు సంవత్సరాల వరకు స్కానింగ్ హార్డ్ డిస్క్ లో నిల్వ ఉంచాలని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు సూచించినారు. ఈ సందర్భంగా పి సి పి ఎన్ డి టి టోల్ ఫ్రీ నెంబర్ ను 9440054641విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో పి సి పి ఎన్ డి టి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అంజలి ఆల్ఫ్రెడ్, డాక్టర్ అనిత, డాక్టర్ రామకృష్ణ, ఎన్జీవో ప్రెసిడెంట్ చింతూజు భాస్కర్, లీగల్ అడ్వైజర్ శాంతి ప్రకాష్ శుక్ల, ఝాన్సీ లక్ష్మి, డిప్యూటీ డెమో రాజకుమార్, హెచ్ ఇ బాలయ్య, డిఇఓ మహేష్ పాల్గొన్నారు

# వైద్యారోగ్య శాఖలో

## పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



### జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహణ

**రాజన్న సిరిసిల్ల, మే : 27**
జిల్లాలో వైద్యారోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పలు పోస్టులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిన భర్తీ చేసేందుకు మంగళవారం ఇంటర్వ్యూలు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధ్యక్షతన నిర్వహించారు. ఇది వరకే అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించగా, ఔట్ సోర్సింగ్ ప్రాతిపాదికన 4 మెడికల్ ఆఫీసర్ పోస్టులకు గానూ 1 అభ్యర్థి, కాంట్రాక్టు ప్రాతిపదికన 1 ల్యాబ్ మేనేజర్ పోస్టులకు గానూ 6 అభ్యర్థులు, 5 ఎం.ఎల్.హెచ్.పి. పోస్టులకు గానూ 11 మంది అభ్యర్థులు హాజరు అయ్యారు. ఈ ఇంటర్వ్యూలలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.రజిత, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్ పరిధిలో విద్యాహక్కు చట్టం 2009 అమలు చెయ్యాలి

**ఈ చట్టం ద్వారా ఎస్సీ,ఎస్టీ లకు 25 శాతం వెంటనే అమలు చెయ్యాలి టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్**

**మిర్యాలగూడ 28 మే ( న్యూస్ : 9 )**నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో గల సబ్ -కలెక్టర్ కార్యాలయం నందు బుధవారం విద్యాహక్కు చట్టం 2009 ద్వారా మిర్యాలగూడ పట్టణం తోపాటుగా డివిజన్ పరిధిలో ఉన్న ప్రైవేట్,ఇతర కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఎస్సీ,ఎస్టీల పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు 25% సీట్లు కేటాయించుటకు తగిన విధముగా చర్యలు చేపట్టవలసిందిగా మిర్యాలగూడ సబ్ -కలెక్టర్ కి తెలంగాణ రాష్ట్ర గిరిజన సమితి సభ్యుల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం టి.ఆర్.జి.ఎస్ వ్యవస్థాపకులు ధీరావత్ రవి నాయక్ మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శి ధీరావత్ శ్రీను నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025-26 విద్యా సంవత్సరం జూన్ మొదటి




వారంలో ప్రారంభం కాన్నందున విద్య హక్కు చట్టం 2009 అమలు చేసేందుకు తగిన విధంగా విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలను జారీ చేసి అమలు పరిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి చేయడం జరిగిందని అలాగే మిర్యాలగూడ పట్టణంలోని శ్రీ చైతన్య,నారాయణ విద్యాసంస్థలతో పాటుగా ఇతర ప్రతిష్టాత్మకమైన కార్పొరేట్ విద్యా సంస్థలు పుట్ట గొడుగుల్లా ఉద్భవించుతూన్నాయని తెలియజేస్తూ వారికి అధిక ఫీజుల మీద ఉన్న వ్యామోహం పేద విద్యార్థుల విద్య మీద లేదని విమర్శిస్తూ...చట్ట విరుద్ధంగా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు లక్షలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రస్తుత పరిస్థితి నెలకొన్నదని ఇట్టి గుత్తాధిపత్య విద్యా సంస్థలకు ముక్కుతాడు వేసేందుకు యూపీఏ వన్ ప్రభుత్వం ద్వారా విద్యాహక్కు చట్టం 2009 ద్వారా అమలులోకి తెచ్చిందని కానీ నేటి వరకు ఆ చట్టం అమలు చేసేందుకు చర్యలు మాత్రం శూన్యమని,కావున ప్రాంతీయ కార్యనిర్వాహక ప్రభుత్వ ఉన్నతాధికారి తగు చర్యలు తీసుకొని బడుగు బలహీన వర్గాల పేద పిల్లలకు విద్య అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా మేరావత్ రాగ్యా నాయక్,ధనావత్ శ్రీను నాయక్ లతో పాటుగా సంఘం సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# వర్షాకాలంలో ముంపుకు గురి కాకుండా మడికొండ వెస్ట్ సిటీ కాలనీలో కచ్చా కాల్వ తీయించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు




**హన్మకొండ జిల్లా.** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 64వ డివిజన్ మడికొండ పరిధిలోని వెస్ట్ సిటీ కాలనీ మొన్న సాధారణ 20 లక్షల రూపాయల నిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి అనంతరం కాలనీని సందర్శించి వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా వెస్ట్ సిటీ కాలనీ ముంపునకు గురి కాకుండా కచ్చా కాలువ తీయించి డ్రైనేజీ బయటికి వెళ్లే విధంగా చేయాలని ఆనాడు గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు మున్సిపల్ అధికారులకు ఆదేశించారు..నేడు ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వారి సిబ్బందితో కలిసి కచ్చా కాలువ తీయించి వర్షాకాలంలో ముంపునకు గురికాకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండా కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజు గారికి అధికారులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన మడికొండ వెస్ట్ సిటీ కాలనీ ప్రజానీకం....

# గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేసే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు గారు




**హైదరాబాద్ జిల్లా:** హైదరాబాద్ బంజారాహిల్స్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ నందు తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఐఐటీ, ఎన్ఐటి, నీట్, ఎస్ఎస్సి, ఐపీఈ, స్పోర్ట్స్ లో ఉత్తమ మార్కుల సాధించిన గురుకుల విద్యార్థులకు అవార్డులు ప్రధానోత్సవ కార్యక్రమంలో గౌరవ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా మరియు బీసీ సంక్షేమ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మరియు సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ...అనంతరం ఎమ్మెల్యే నాగరాజు గారు సీఎం రేవంత్ రెడ్డి గారితో కలిసి ఉత్తమ మార్కులు సాధించిన గురుకుల విద్యార్థులకు లాప్టాప్స్, మరియు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులను, ప్రశంస పత్రాలను అందజేశారు....ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు అధికారులు విద్యార్థి, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు....

# - పలు వివాహాది శుభకార్యాలకు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు




**ములుగు జిల్లా** ఈ రోజు ములుగు జిల్లా కేంద్రములోని డి ఎల్ ఆర్ గార్డెన్ లో జరిగిన గ్రామ పంచాయతీ పంపు ఆపరేటర్ సత్యం కుమారుడి వివాహానికి ములుగు మండలం ఇంచర్ల గ్రామం లోని ఎం ఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు దరుగుల రవి కూతురి సారి ఫంక్షన్ కు గోవిందరావుపేట మండలం పసర అన్నె బోయిన కేశవరావు కుమారుడి వివాహానికి తాడ్వాయి మండలం కామారం గ్రామానికి చెందిన పాయం గోపాల్ కూతురి వివాహానికి హాజరైన ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి వర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క గారు ఈ కార్యక్రమములో జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీలను మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు గారు



**వరంగల్** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ పరిధిలోని దేవన్నపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ముందు మిషన్ భగీరథ పైపులేన్ లీకేజై నీరు వృధా పోతుందని స్థానికులు డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి సమాచారం అందజేయగానే వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్ని గంటల వ్యవధి లోనే పైప్ లైన్ మరమ్మతులు చేయించి నీరు వృధా కాకుండా చేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు...మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ విషయం స్థానికులు సమాచారం తెలియజేయగానే వెంటనే స్పందించి మరమ్మతులు చేయించిన ఎమ్మెల్యే నాగరాజు గారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన దేవన్నపేట కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు...

## 19 ఏండ్ల నిరీక్షణ తర్వాత నేడు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యే నాగరాజు గారి కృషితో సీఎం రేవంత్ రెడ్డి గారి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న గిరిజన మహిళ రాజశ్రీ

**వర్ధన్నపేట,** పోలీస్ విధి నిర్వహణలో భాగంగా ఎన్కౌంటర్లో ప్రాణాలు కోల్పోయిన భీమ్ సింగ్ కుటుంబానికి ఉద్యోగం అందజేసిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం...నేడు మరో సీఎం గారి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్న రాజశ్రీ...విధి నిర్వహణలో అమరులైన పోలీస్ కుటుంబాలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం.. పోలీస్ కుటుంబాల కోసం హోంగార్డు నుంచి డీజీపీ పిల్లల కోసం యంగ్ ఇండియా స్కూల్ తీసుకొచ్చిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పోలీసు కుటుంబాల తరఫున ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు..




# వర్ధన్నపేట నియోజకవర్గానికి యంగ్ ఇండియా

**వర్ధన్నపేట** నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసింది. రూ.200 కోట్లతో నిర్మించనున్న ఈ పాఠశాలకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి గారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుప్రత్యేకధన్యవాదాలు తెలిపారు...



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మూడోసారీ ఫెయిల్ అయిన రాకెట్ మస్క్ కు మరో ఎదురుదెబ్బ



కొందరు కొన్నింటికి చాలా ఎక్కువగా కోరుకుంటారు. వారెంత కోరుకుంటారో.. అవి వారికి అందనట్లుగా మారు తుంటాయి.తాజాగా అలాంటి పరిస్థితినే ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ ఎదుర్కొంటున్నారు. అంతరిక్ష రంగంలో తాను తిరుగులేని శక్తిగా మారాలన్న తపన ఆయనకు ఎంత ఎక్కువన్న సంగతి తెలిసిందే. అంతరిక్ష రంగంపై మరింత పట్టు సాధించేందుకు ప్రయత్నిస్తున్న మస్క్ కు వరుస పెట్టి ఎదురుదెబ్బలు తగులుతున్నాయి.ఆయనకు చెందిన స్పేస్ ఎక్స్ సంస్థకు ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే రెండుసార్లు మెగా రాకెట్ ప్రయోగాలు వైఫల్యమైన వేళ..
ముచ్చటగా మూడోసారి ప్రయోగానికి సిద్ధమైంది. అయితే.. ఈసారీ ఆయన సంస్థకు చెందిన ప్రయోగం ఫెయిల్ అయ్యింది. స్పేస్ ఎక్స్ సంస్థ రూపొందించిన స్టార్ షిప్ మెగా రాకెట్ ప్రయోగం మరోసారి ఫెయిల్ అయ్యింది.సదూర అంతరిక్ష యాత్రల కోసం స్పేస్ ఎక్స్ సంస్థ రూపొందించిన రాకెట్ ప్రయోగం ప్రయోగించిన అరగంటకు గాల్లోనే పేలిపోయింది. స్టార్ షిప్ రాకెట్ ఇలా పేలిపోవటం ఇది వరుసగా మూడోసారి. అంతరిక్ష రంగంలో తిరుగులేని విజయాలు సాధించాలన్న మస్క్ కల మాత్రం తీరని పరిస్థితి.

## ఉద్యోగులకు డీఏలు, బకాయిల చెల్లింపుపై కీలక నిర్ణయం



**హైదరాబాద్ :**ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పేందుకు ప్రభుత్వం సిద్దమైంది. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి కారణంగా ఉద్యోగులు.. పెన్షనర్లకు చెల్లించాల్సి ఉన్న బకాయిల పైన ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిటైర్డు ఉద్యోగుల బెనిఫిట్ల తో పాటుగా పెండింగ్ చెల్లించడానికి ప్రభుత్వం ముందకొ చ్చింది. అదే విధంగా ఉద్యోగులకు రెండు డీఏలతో పాటుగా ఆరోగ్య పథకం ప్రకటించేలాకసరత్తు జరుగుతోంది. ఇందుకు ముహూర్తం ఖరారైంది.తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ముందుకొచ్చింది. ఉద్యోగుల సమస్యల పై ఈ నెల 29న సమావేశాన్ని నిర్వహిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఇప్పటికే ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, పంచా యితీ రాజ్ కార్యదర్శి లోకేశ్‌కుమార్, ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణభాస్కర్‌లతో ప్రభుత్వం సబ్-కమిటీని ఏర్పాటు చేసింది. ఉద్యోగులు లేవనెత్తిన సమస్యల గురించి సబ్-కమిటీ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు. 29న సబ్-కమిటీ సమావేశంలో ఉద్యోగ సంఘాలు లేవనెత్తిన అంశాలు, వాటి పరిష్కారంపై చర్చిచాలని నిర్ణయించారు.భట్టితో భేటీ తర్వాత ఉద్యోగుల జేఏసీ చైర్మన్ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు కీలక అంశాలన వెల్లడించారు. ఉద్యోగులకు రూ.11 వేల కోట్ల బకాయిలు చెల్లిస్తామని ఉప ముఖ్యమం త్రి హామీ ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆరోగ్య పథకం(ఈహెచ్ఎస్)ను ప్రకటిస్తామని చెప్పారని వెల్ల డించారు. ఐదు డీఏలలో ఒకటి లేదా రెండింటిని అందజేస్తామని చెప్పారని వివరించారు. జూన్ 2న సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రకటన చేస్తారని చెప్పారు.ఈ మేరకు జూన్ 2 రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం నాడు ఉద్యోగుల అంశాల పైన ప్రభుత్వం కీలక ప్రకటన దిశగా కసరత్తు జరుగుతోంది. ఉద్యోగులు చాలా కాలంగా నిరీక్షిస్తున్న ఆరోగ్య పథకం విధి విధానాల పైన ఉద్యోగ సంఘాల నేతల నుంచి అభిప్రాయ సేకరణ చేసారు. అదే విధంగా ఉద్యోగు సంఘాల విలీనం కు రంగం సిద్దమైంది. ఇక నుంచి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సంఘాలన్నీ ఒకే జేఏసీ గా పని చేయాలని డిసైడ్ అయ్యారు.

## రైతుల ఖాతాల్లో నిధులు జమ.. చెక్ చేసుకున్నారా



**హైదరాబాద్, మే 28:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి శుభవార్త చెప్పింది. అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతులకు ఆసరాగా నిలిచింది. రైతులకు ఊరటనిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. పంట నష్ట పరిహారం నిధులను బుధవారం నాడు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇటీవల వడగంట్ల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 29 జిల్లాల్లోని 5,528 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ అంచనా నివేదిక ప్రచారం ప్రభుత్వం రూ. 51.52 కోట్లను విడుదల చేసింది. ఈ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోనే జమ చేయాలని సంబంధిత అధికారులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. మే నెలకు పంట నష్టపరిహారం నిధులను త్వరలోనే విడుదల చేస్తామని మంత్రి తుమ్మల ప్రకటించారు.

## తెలంగాణ హైకోర్టు కొత్త సీజేగా అపరేష్ కుమార్



**హైదరాబాద్, మే 28:** తెలంగాణహైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది.అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పట్టా పొందారు. 1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార?ండ్ హైకోర్టులో న్యాయ వాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార?ండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార?ండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార?ండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## 3 రోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు



**హైదరాబాద్ :**దేశ ప్రజలకు షాక్ ఇచ్చేలా వర్షాకాలం ఊహించని విధంగా ముందుగానే వచ్చేసింది. గత కొద్దిరోజుల నుంచి దేశ వ్యాప్తంగా మోస్తరు నుంచి అతి భారీ వర్షా లు పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడుతున్నాయి. ఇప్పటికే నైరుతి రుతు పవనాలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపించాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. నేటి నుంచి రానున్న మూడు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ఈదురు గాలులు వీస్తూ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ రోజు జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మిగతా అన్ని జిల్లాల్లో సాధారణం నుంచి తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది. రేపు ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, పెద్దపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపింది.

## వేల ఉద్యోగాలకు ఎసరు పెడుతున్న ఏఐ ప్రపంచవ్యాప్తంగా భారీ కోతలు




**హైదరాబాద్ :**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనూహ్యంగా రోజురోజుకూ అభివృద్ధి చెందుతోంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతోంది. ఒకవైపు వేగం, కచ్చితత్వంతో కూడిన ఆటోమేషన్ ద్వారా సంస్థలకు ఎన్నో ప్రయోజనాలు కల్పిస్తున్న మరోవైపు వేలాది మంది ఉద్యోగుల గుండెల్లో గుబులు పుట్టిస్తోంది. మనిషి ప్రమేయం లేకుండానే పనులు చక్కబెట్టే ఏఐ సామర్థ్యం పెరిగిపోవడంతో, పెద్ద పెద్ద సంస్థలు సైతం ఏఐకి ప్రాధాన్యం ఇస్తూ ఉద్యోగాలను తొలగిస్తున్నాయి. దీంతో సిలికాన్ వ్యాలీ నుంచి మన హైదరాబాద్‌లోని హైటెక్ సిటీ వరకు ఎంతోమంది ఐటీ ఉద్యోగులు, ఎప్పుడు ఉద్యోగం ఊడుతుందోనన్న భయంతో జీవిస్తున్నారు.టూల్స్, సిస్టమ్స్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. గతంలో మనుషులు గంటలు, రోజుల పాటు చేసే పనులను ఇప్పుడు ఏఐ నిమిషాల్లో లేదా క్షణాల్లో చేసేస్తోంది. యూట్యూబ్‌లో వీడియో క్రియేషన్ నుంచి కోడింగ్, పెద్ద పెద్ద కంపెనీల సమస్యలను పరిష్కరించేంత వరకు ప్రతిచోట ఏఐని వాడుతున్నారు. దీనితో ఆటోమేషన్ పెరిగి, మానవ వనరుల అవసరం తగ్గుతోంది.గోల్డ్‌మన్ సాచ్స్ నివేదిక ప్రకారం, వల్ల ప్రపంచవ్యాప్తంగా 300 మిలియన్ (30 కోట్లు) ఉద్యోగాలు ప్రభావితమవుతాయని అంచనా వేశారు. ఇందులో సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ ప్రముఖంగా ఉంటుందని పేర్కొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ నివేదిక 2020లో 2025 నాటికి ప్రపంచవ్యాప్తంగా 75 మిలియన్ (7.5 కోట్లు) ఉద్యోగాలను తొలగిస్తుందని అంచనా వేసింది. అయితే, అదే సమయంలో 133 మిలియన్ (13.3 కోట్లు) కొత్త ఉద్యోగాలను కూడా సృష్టిస్తుందని పేర్కొంది. అంటే, నికరంగా 58 మిలియన్ల ఉద్యోగాలు పెరుగుతాయని, కానీ కొన్ని రంగాలలో గణనీయమైన ఉద్యోగ నష్టం ఉంటుందని హెచ్చరించిం ది.ఐఎల్ఓ పోలాండ్‌లోని సంయుక్త అధ్యయనం ప్రకారం.. ప్రపంచవ్యాప్తంగా ప్రతీ నలుగురు ఉద్యోగుల్లో ఒకరి ఉద్యోగం (25%) జనరేటివ్ వల్ల ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అయితే, పూర్తిగా ఉద్యోగం పోవడం కంటే ఉద్యోగ స్వభావం మారడమే ఎక్కువగా జరుగుతుంది.ఏఐ వలన ఎక్కువగా ప్రభావితమయ్యే కొన్ని రంగాలు, ఉద్యోగాలు:ఐటీ రంగం: టెస్టింగ్, డిబగ్గింగ్, బేసిక్ కోడింగ్, క్వాలిటీ అష్యురెన్స్, డేటా ఎంట్రీ వంటి పునరావృత పనులను ఏఐ సిస్టమ్స్ సులభంగా చేయగలవు. కొంతమంది టెక్ నిపుణులు ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలపర్ల కంటే మెరుగైన కోడ్‌ను జనరేట్ చేస్తోందని చెబుతున్నారు. ఇది మిడ్-లెవెల్ రోల్స్‌పై ఒత్తిడిని పెంచుతుంది. అమెరికాలోని సేల్స్‌ఫోర్స్ వంటి ప్రముఖ కంపెనీలు ఇప్పటికే ఏఐ వల్ల పెరిగిన ఉత్పాదకత కారణంగా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ల నియామకాలను నిలిపివేశాయి. భారతదేశంలో కూడా వినియోగం పెరుగుతోంది. ఐటీ కంపెనీలు తమ ఉద్యోగులకు పై ట్రైనింగ్ ఇస్తున్నాయి. చాలా భారతీయ ఉద్యోగులు తమ పనిలో ఉపయోగిస్తున్నారని, లేకుండా తమ పనులను పూర్తి చేయలేరని కూడా నివేదికలు చెబుతున్నాయి.

## వధువుల కోసం విదేశాలకు వెళ్తున్న చైనా యువకులు



**చైనా:**చైనాలో దశాబ్దాల పాటు 'ఒక బిడ్డ పాలసీ' పాటించారు. దేశ జనాభాను నియంత్రించడానికి ప్రభుత్వం ఈ చర్యలను తీసుకుంది. దీనికోసం ప్రజలపై ఒత్తిడి కూడా తెచ్చారు. ఈ పరిస్థితుల్లో మగపిల్లలను కోరుకునే కుటుంబాలు ఆడపిల్లలను కనడం ముఖ్యం కాదని భావించాయి. దీంతో దేశంలో లింగ నిష్పత్తి (సెక్స్ రేషియో) పూర్తిగా దెబ్బతింది. 2000వ సంవత్సరంలో ప్రతి 100 మంది ఆడపిల్లలకు 121 మంది మగపిల్లలు ఉండేవారు. ఈ కారణంగా ఇప్పుడు చైనాలో వేరే దేశాల నుంచి వధువులను వెతుకుతున్న యువకుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ యువకులు పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల నుంచి అమ్మాయిలను పెళ్లి చేసుకుంటున్నారు. దీన్నే 'క్రాస్-బోర్డర్ వెడ్డింగ్' అని అంటారు.బంగ్లాదేశ్‌లో పెళ్లిళ్లపై చైనా ఆంక్షలుతాజాగా, బంగ్లాదేశ్‌లోని చైనా రాయబార కార్యాలయం ఆదివారం (మే 25న) సాయంత్రం ఒక నోటీసును విడుదల చేసింది. ఈ నోటీసులో చైనా పౌరులు బంగ్లాదేశీ మహిళలతో సంబం ధాలు పెట్టుకోవడానికి లేదా వారిని పెళ్లి చేసుకో వడానికి అక్రమ మ్యాచ్‌మేకింగ్ ఏజెంట్లను నమ్మకూడదని హెచ్చరించింది. బంగ్లాదేశ్‌లో పెళ్లి చేసుకునే ముందు రెండుసార్లు ఆలోచించాలని సూచించింది. మరి ఇలాంటి నిబంధనలు కేవలం చైనాలోనే ఉన్నాయా? ఇతర దేశాల్లో లేవా? తెలుసుకుందాం.ఏ దేశాల్లో ఇలాంటి కఠిన నిబంధనలు ఉన్నాయి?క్రాస్-బోర్డర్ వివాహం అంటే రెండు దేశాలకు చెందిన వ్యక్తుల మధ్య జరిగే పెళ్లి. ఇలాంటి వివాహాలకు కొన్ని దేశాల్లో కఠినమైన నియమాలు ఉంటాయి. ఈ నియమాలు వివాహానికి అర్హతలకు సంబంధించినవి కావచ్చు (వయస్సు, మానసిక ఆరోగ్యం), లేదా విదేశీ భాగస్వామికి వీసా, నివాస అనుమతి వంటి వాటికి సంబంధించినవి కావచ్చు. ప్రపంచంలో ఏ దేశంలోనూ క్రాస్-బోర్డర్ వివాహాలను పూర్తిగా నిషేధించలేదు. అయితే, కొన్ని దేశాల్లో మాత్రం క్రాస్-బోర్డర్ పెళ్లిళ్లకు సంబంధించి నిబంధనలు చాలా కఠినంగా ఉన్నాయి.ఉదాహరణకు, ఫిలిప్పీన్స్లో విదేశీ అబ్బాయిలు లేదా అమ్మాయిలతో పెళ్లి సంబంధాలు కలిపే కంపెనీలపై నిషేధం విధించారు. ఈ చట్టం ముఖ్యంగా మహిళలపై జరిగే దుర్వినియోగాన్ని అరికట్టడానికి ఉద్దేశించినది. అయితే, ఈ చట్టం ఫిలిప్పీన్స్ మహిళలు విదేశీ పురుషులను పెళ్లి చేసుకోవడాన్ని కష్టతరం చేస్తుంది.యూకేలో నియమాలు ఎలా ఉన్నాయి?యూకేలో ఇమ్మిగ్రేషన్ కోసం క్రాస్-బోర్డర్ వివాహాలకు చాలా కాలం నాటి చరిత్ర ఉంది. అందుకే అక్కడ క్రాస్-బోర్డర్ వివాహాల విషయంలో దర్యాప్తు చాలా కఠినంగా ఉంటుంది. 2011లో ఇలాంటి పెళ్లిళ్లను అరికట్టడానికి చర్చి పాస్టర్లకు కూడా ఆదేశాలు జారీ చేశారు. దీనివల్ల నిజంగా పెళ్లి చేసుకోవాలనుకునే వారిపై కూడా ఈ నిబంధనల ప్రభావం పడింది.ఫ్రాన్స్, స్లోవేనియా, స్వీడన్‌లలో నిబంధనలుఫ్రాన్స్, స్లోవేనియా, మరియు స్వీడన్ వంటి దేశాల్లో క్రాస్-బోర్డర్ వివాహాల చట్టబద్ధతను పరిశీలించడానికి ప్రత్యేక కౌన్సిలర్ అధికారులను నియమించారు. ఇలాంటి వివాహాలు చేసుకునే వారిపై కొంచెమైనా అనుమానం వస్తే, వారి వీసాలను రద్దు చేస్తారు. ప్రతి దేశానికి క్రాస్-బోర్డర్ వివాహాలపై దాని స్వంత చట్టాలు, సంప్రదాయాలు ఉన్నాయి. ఇవి ఈ రకమైన పెళ్లిళ్లను మరింత క్లిష్టంగా మారుస్తాయి. వివాహ మోసాలు, మానవ అక్రమ రవాణాను అరికట్టడమే ఈ కఠిన నిబంధనల వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం.

## దేశంలో కరోనా కలకలం 1000 దాటిన యాక్టివ్ కేసులు



**ఉత్తరప్రదేశ్:**కరోనా వైరస్ కేసులు దేశంలో మరోసారి పెరగడం మొద లుపెట్టాయి. ప్రతిరోజూ కొత్త కోవిడ్ కేసులు వెలుగులోకి వస్తు న్నాయి. బుధవారం ఉదయం నాటికి భారతదేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 1047కి చేరుకుంది. ముఖ్యంగా మహారాష్ట్రలో 66 కొత్త కేసులు, ఉత్తరప్రదేశ్‌లో 10 కొత్త కేసులు నమోద య్యాయి. కోవిడ్-19 కారణంగా మరణించిన వారి సంఖ్య కూడా 11కి చేరింది. దేశవ్యాప్తంగా కోవిడ్‌ను ఎదుర్కోవడానికి మళ్ళీ సన్నాహాలు ప్రారంభమయ్యాయి. చాలా రాష్ట్రాలు ఆసు పత్రులకు కొత్త మార్గదర్శకాలను జారీ చేశాయి. మహారాష్ట్రలో తీవ్రమవుతున్న పరిస్థితిఆరోగ్య మంత్రిత్వ శాఖ మే 26 వరకు డేటాను అప్‌డేట్ చేసింది. ఆ సమయంలో దేశంలో 1010 యాక్టివ్ కేసులు ఉన్నాయని తెలిపింది. కానీ ఇప్పుడు ఈ సంఖ్య ఇంకాస్త పెరిగింది. మహారాష్ట్రలో 66 కొత్త కేసులు నమోదయ్యాయి. అందులో ముంబై మహానగరంలోనే 31 కేసులు ఉన్నాయి. మహారాష్ట్రలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 325కి చేరింది. ముంబైలో పెరుగుతున్న కరోనా కేసుల దృష్ట్యా, అధికారులు సన్నాహాలు ప్రారంభించారు. జేజే ఆసుపత్రిలో 15 పడకల ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోనూ పెరుగుతున్న కరోనా కేసులుఉత్తరప్రదేశ్‌లో కూడా కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. మే 26 నాటికి ఇక్కడ 15 యాక్టివ్ కేసులు ఉండగా.. ఇప్పుడు అవి మరో 10 పెరిగాయి. ఘజియాబాద్‌లో కూడా కరోనా కేసులు నిరంతరం పెరుగుతున్నాయి. ఘజియాబాద్‌లో కరోనా రోగుల సంఖ్య 14కి చేరుకుంది. వీరిలో 13 మంది రోగులు హోమ్ ఐసోలేషన్‌లో ఉండగా, ఒక రోగి ఆసుపత్రిలో చేరారు. ఘజియాబాద్‌లో 4 నెలల చిన్నారికి కూడా కరోనా పాజిటివ్ అని తేలింది. రాష్ట్రంలోని ఆసుపత్రులను కరోనా విషయంలో అప్రమత్తం చేశారు.రాజస్థాన్‌లో కోవిడ్ అప్‌డేట్‌దేశవ్యాప్తంగా మరోసారి కరోనా కేసుల్లో పెరుగుదల కనిపిస్తోంది. రాజస్థాన్‌లో కూడా కోవిడ్ సంక్రమణ మళ్ళీ మొదలైంది. రాష్ట్రంలో గత కొన్ని రోజుల్లో మొత్తం 7 కొత్త కేసులు నమోద య్యాయి. జోధ్‌పూర్‌లో కూడా సంక్రమణ కేసులు నమోదయ్యాయి. అక్కడ ఒక నవజాత శిశువుతో సహా పలువురు రోగులు కోవిడ్ పాజిటివ్‌గా గుర్తించారు.

## అమెరికా వద్దు.. యూరప్ ముద్దు..



**అమెరికా:**అంతర్జాతీయ ఉన్నత విద్యలో ఒక స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ముఖ్యంగా భారతీయ విద్యార్థులతో సహా వివిధ దేశాలకు చెందిన వారు, తమ ఉన్నత విద్య కోసం అమెరికాకు బదులుగా యూరప్ దేశాల వైపు మొగ్గు చూపుతున్నారు. అమెరికాలో అంతర్జాతీయ విద్యార్థులు ఎదుర్కొంటున్న ఆంక్షలు, వీసా సమస్యలు, అనిశ్చితి వంటివి ఈ మార్పునకు ప్రధాన కారణాలుగా చెప్పవచ్చు.దశాబ్దాలుగా ప్రపంచ స్థాయి విద్య, పరిశోధనా అవకాశాలు, మంచి కెరీర్ అవకాశాల కోసం విద్యార్థులకు అమెరికా ఒక ప్రధాన గమ్యస్థానంగా ఉండేది. అయితే ఇటీవలి కాలంలో కఠినతరం అవుతున్న వలస విధానాలు, వీసాల రద్దు సంఘటనలు, సాధారణంగా నెలకొన్న అనిశ్చిత వాతావరణం అంతర్జాతీయ విద్యార్థులలో తీవ్ర ఆందోళనను రేకెత్తిస్తున్నాయి. ఈ ఆందోళనల కారణంగా చాలా మంది విద్యార్థులు తమ విద్యా గమ్యస్థానాలను పునరాలోచించుకుంటున్నారు.-యూరప్ ఎందుకు ఆకర్షిస్తోంది? అంతర్జాతీయ విద్యార్థులకు యూరప్ ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారడానికి అనేక కారణాలు ఉన్నాయి. అమెరికాకు భిన్నంగా, చాలా యూరోపియన్ దేశాలు విద్యార్థుల పట్ల మరింత సరళమైన వలస విధానాలను కలిగి ఉన్నాయి. ఇది తక్కువ బ్యూరోక్రటిక్ అడ్డంకులకు దారితీస్తుంది. అలాగే, చదువు పూర్తయిన తర్వాత తమ భవిష్యత్తు గురించి భద్రతా భావాన్ని కలిగిస్తుంది. విద్యా స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వడం, సామాజికంగా తక్కువ ఆంక్షలు ఉండటం కూడా విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. యూరోపియన్ విశ్వవిద్యాలయాలు అమెరికాలోని వాటితో పోలిస్తే చాలా తక్కువ ట్యూషన్ ఫీజులను కలిగి ఉండటం ఒక ముఖ్యమైన ఆకర్షణ. కొన్ని దేశాలలో, అంతర్జాతీయ విద్యార్థులకు కూడా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు ఉచితంగా లేదా చాలా తక్కువ ఫీజులతో విద్యను అందిస్తాయి. తక్కువ జీవన వ్యయంతో కలిపి, ఇది యూరోపియన్ విద్యను ఆర్థికంగా చాలా మంది విద్యార్థులకు అందుబాటులోకి తెస్తుంది.అనేక యూరోపియన్ దేశాలలో ప్రశాంతత, సామాజిక స్థిరత్వం, స్వాగతించే వాతావరణం ఉన్నాయి. ఇది అమెరికాలో వలసల చుట్టూ ఉన్న రాజకీయ వాతావరణానికి విరుద్ధంగా ఉంటుంది. విద్యార్థులు తమ చదువులపై, వ్యక్తిగత ఎదుగుదలపై దృష్టి పెట్టడానికి ఇది ఒత్తిడి లేని వాతావరణాన్ని సృష్టిస్తుంది.యూరప్‌లో అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు, బలమైన అకడమిక్ సంప్రదాయాలు, అత్యాధునిక పరిశోధనా సౌకర్యాలు పుష్కలంగా ఉన్నాయి.

## వైసీపీ సర్కార్ పై యతిప్రాసలతో తగులుకున్న గ్రీష్మ



**కడప:**కడపలో అంగరంగవైభవంగా మొదలైన మహానాడులో టీడీపీ నేతలు ప్రసంగిస్తున్నారు. పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ ప్రభుత్వ విధానాలను వెల్లడిస్తున్నారు. ఇదే సమయంలో గత ప్రభుత్వంపైనా తీవ్రస్థాయిలో విరుచుకు పడున్నారు. ఈ సందర్భంగా... గత వైసీపీ ప్రభుత్వంపై ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... వైసీపీ ప్రభుత్వంపై కావలి గ్రీష్మ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇందులో భాగంగా... గత ప్రభుత్వంలో ఎగ్స్ కన్న ఎక్కువగా డ్రగ్స్ అమ్మారని, గల్లీల్లోనూ డ్రగ్స్ దొరికేవని, విద్యార్థులను మత్తుమందులకు బానిసలను చేసి, వారి భవిష్యత్తుపై దెబ్బ కొట్టారని మండిపడ్డారు. అయితే... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిస్థితులు మారాయని తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజు నుంచీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. మదకద్రవ్యాలు, గంజాయిపై ప్రత్యేక దృష్టి పెట్టారని.. దీనికోసం యాంటీ నార్కోటిక్ టాస్క్ ఫోర్స్, ఈగల్ బృందాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ క్రమంలో.. ఈ ఏడాది చివరి నాటికి రాష్ట్రాన్ని డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చాలని నిర్ణయించుకున్నారని వివరించారు.ఈ సందర్భంగా... డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం తీర్మానాన్ని మహానాడులో గ్రీష్మ ప్రవేశపెట్టగా.. టీడీపీ సోషల్ మీడియా కార్యకర్త శశి బలపరిచారు. డ్రగ్స్ సరఫరాదారులు, తయారీదారుల్ని ఆస్తుల్ని స్వాధీనం చేసుకొని, వాటిని రీహాబిలిటేషన్ సెంటర్లుగా మార్చాలని కోరారు. ఇదే సమయంలో.. డ్రగ్స్, గంజాయి, కల్తీ మద్యం అమ్ముతుంటే.. ఫోటోలు వాట్సప్ గవర్నెన్స్ లో నమోదు చేసేలా ఆప్షన్ ఇవ్వాలని చంద్రబాబుని విన్నవించారు.ఈ సందర్భంగా... ఆరు శాసనాలను ప్రవేశపెట్టే, బలపరిచే సమయంలో నేతలు ప్రసంగించారు. వాటిపై వాట్సప్, ఐవీఆరెస్ ద్వారా కార్యకర్తల నుంచి అభిప్రాయాలు తీసుకున్నట్లు చంద్రబాబు వివరించారు. ఇలా సేకరించిన అభిప్రాయాల్లో... కొల్లు రవీంద్ర బాగా మాట్లాడారని 93.1% మంది చెప్పగా.. రవినాయుడు 86%, మద్దిపాటు వెంకట్రాజు 86%, వేణుగోపాల్ 85%, కావలి గ్రీష్మ 85% మంది చెప్పారు.

# పాతికేళ్ల పెద్దదైన బ్రిగెట్టాతో మెక్రాన్ లవ్ స్టోరీ ఎలా మొదలైంది



**ఫ్రాన్స్:**ఇలాంటివి ప్రేమ ఉదంతాలు మన దేశంలో చాలా చాలా అరుదుగా కనిపిస్తాయి. అందునా.. అత్యుత్తమ స్థానాల్లో ఉన్న వారి ప్రేమకథలు చాలా చాలా తక్కువగా వినిపిస్తుంటాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తన సతీమణి బ్రిగెట్టాతో కలిసి వియత్నాం పర్యటనకు వెళ్లిన సందర్భంగా చోటు చేసుకున్న అనూహ్య ఘటన.. అది కాస్తా కెమేరా కంటికి కనిపించటంతో వీరిద్దరి మధ్య బంధంపై ప్రపంచ వ్యాప్త వార్తగా మారింది. దీనికి కారణం వియత్నాం పర్యటన కోసం వారు ప్రయాణిస్తున్న విమానం ల్యాండ్ అయిన వేళలో.. ఫ్లైట్ డోర్ తీసే వేళకు.. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ ఆయన సతీమణి తోసినట్లుగా కనిపించటం తెలిసిందే.దీంతో.. వీరిద్దరి మధ్య బేదాభిప్రాయాలు చోటు చేసుకున్నట్లుగా వార్తలు వచ్చాయి.అయితే.. తమ మధ్య ఎలాంటి అభిప్రాయభేదాలు లేవంటూ ఆయన వివరణ ఇస్తూ.. అది తమ మధ్య జరిగిన సరదా సన్నివేశంగా పేర్కొన్నారు. అదే సమయంలో తమ ఇద్దరి చుట్టూ స్టోరీలు అల్లిన వైనాన్ని తప్పు పట్టారు. ఇక్కడే ఈ ఇద్దరి జంటకున్న విలక్షణత.. ప్రత్యేకతను ప్రస్తావించాలి. ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ కు ఇప్పుడు 47 ఏళ్లు కాగా.. ఆయన సతీమణి బ్రిగెట్టాకు అక్షరాల 72 ఏళ్లు. అంటే.. మెక్రాన్ కంటే ఆమె 25 ఏళ్లు పెద్దది. అదెలా సాధ్యం? వారిద్దరి మధ్య ప్రేమ ఎలా మొదలైంది?వారి ప్రేమకథ ఏంటి? లాంటి ప్రశ్నలకు సమాధానాలు వెతికితే.. కాసేపు వర్తమానం నుంచి గతానికి ప్రయాణం కావాల్సిందే.ఫ్రాన్స్ లోని అమియెన్స్ పట్టణంలోని కేథలిక్ లైసీ లా ప్రావిడెన్స్ లో మెక్రాన్.. బ్రిగెట్టా తొలిసారి కలుసుకున్నారు. అది కూడా 1993లో. అప్పటికి బ్రిగెట్టాకు 39 ఏళ్లు కాగా.. మెక్రాన్ కు 15 ఏళ్లు. అప్పట్లో బ్రిగెట్టా హైస్కూల్లో టీచర్ గా పని చేసేవారు. మెక్రాన్ ఆ స్కూల్లో స్టూడెంట్. అప్పటికే ఆమెకు ఆండ్రీ లూయిస్ అనే బ్యాంకర్ తో పెళ్లైంది.వారికి ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారి పెద్ద కుమార్తె, మెక్రాన్ ఇద్దరు క్లాస్ మేట్స్. అంటే.. తన పెద్ద కూతురు వయసున్న కుర్రాడితో బ్రిగెట్టా ప్రేమలో పడ్డారన్న మాట.వీరిద్దరి మధ్య పరిచయం కాస్తా ఎప్పుడు.. ఎలా ప్రేమగా మారిందన్న విషయాన్ని పక్కన పెడితే.. ఆ తర్వాతి ఏడాది అంటే 1994లో మెక్రాన్.. బ్రిగెట్టా ఇద్దరూ ఒక స్విమ్మింగ్ పూల్ లో కలిసి స్నానం చేస్తున్నప్పుడు.. బ్రిగెట్టా కుటుంబ సభ్యుల కంట్లో పడ్డారు. దీంతో.. భార్యాభర్తలు ఇద్దరు విడిపోయారు. టీన్స్ లో ఉన్న పిల్లాడ్ని అప్పటికే నలభై ఏళ్ల వయసులో ఉన్న బ్రిగెట్టా ఎలా ప్రేమించారన్న సందేహం వస్తుంది. దానికి ఆమె ఇచ్చిన సమాధానం.. పదిహేనేళ్ల వయసులోనే మెక్రాన్ పాతికేళ్ల కుర్రాడిలా బిహేవ్ చేసేవాడని.. అతడి మెచ్యూరిటీ ఎక్కువగా చెబుతారు.ఉన్నత చదువుల కోసం మెక్రాన్ సొంతూరును వదిలేసి పారిస్ వెళ్లారు. అయినప్పటికి కూడా బ్రిగెట్టాతో తనకున్న రిలేషన్ ను మాత్రం వదులుకోలేదు. కొన్నేళ్ల పాటు సాగిన ఈ ప్రేమకథ 2007లో పెళ్లితో మరోఅధ్యాయం మొదలైంది. ఇక్కడో ఆసక్తికరమైన విషయాన్ని చెబుతారు. బ్రిగెట్టా తన మొదటి పెళ్లిని 1974లో ఏ బీచ్ లో అయితే చేసుకున్నారో.. మెక్రాన్ తో పెళ్లి కూడా అదే బీచ్ లో చేసుకోవటం ఆసక్తికర అంశంగా చెప్పాలి.పెళ్లైన తర్వాత ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో మెక్రాన్ గురించి మాట్లాడుతూ.. తమ ప్రేమ ఎక్కువ కాలం సాగదని తాను మొదట్లో భావించేదానినని.. మెక్రాన్ వయసుకు తగ్గ వారు సీన్లోకి వస్తే తనను వదిలేస్తాడేమోనన్న అభిప్రాయాన్ని ఆమె సరదాగా వ్యక్తం చేసేవారు. కానీ.. అలా జరగలేదు. 2014లో మెక్రాన్ ఫ్రాన్స్ ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అతడికి సపోర్టు చేయటం కోసం తన ఉద్యోగానికి రిజైన్ చేసిన ఆమె.. మెక్రాన్ కు మద్దతుగా నిలిచారు. అధ్యక్ష ఎన్నికల్లోనూ వీరి జంట ప్రత్యేకంగా మారింది.

వీరిపై బోలెడన్ని కథనాలు పబ్లిష్ అయ్యాయి. వీరిద్దరి మధ్య విభేదాలు ఉన్నాయంటూ వచ్చిన మీడియా కథనాల మీద స్పందిస్తూ.. తమ ఇద్దరి మధ్య ఉన్న ప్రేమ ఇప్పటికి చెక్కు చెదరట్లేదని మరోసారి స్పష్టం చేశారు మెక్రాన్.

## ఆ సంబంధానికి నిరాకరించిందని 65ఏళ్ల ప్రియురాలిని చంపిన 45ఏళ్ల ప్రియుడు



**ఉత్తరప్రదేశ్:**ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో ఒళ్లు గుర్పొడిచే ఒక దారుణమైన వార్త బయటపడింది. ఇక్కడ 45 ఏళ్ల ఒక వ్యక్తి, తనకంటే 20 ఏళ్లు పెద్దదైన 65 ఏళ్ల తన ప్రియురాలిని గొంతు నులిమి హత్య చేశాడు. ప్రియురాలు శారీలిరక సంబంధం పెట్టుకోవడానికి నిరాకరించడమే ఈ దారుణానికి కారణమని పోలీసులు తెలిపారు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి జైలుకు పంపారు.మే 25న ప్రియురాలు మృతదేహం లభ్యంఈ ఘటన సరాయ్ అకిల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బర్రై గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, 65 ఏళ్ల సావరి దేవి మే 25న తన ఇంట్లో మృతదేహంగా కనిపించింది. ఆమె మెడకు ఒక గుడ్డ ముక్క కట్టి ఉంది.. ఆమె దుస్తులు చిందరవందరగా ఉన్నాయి. పోలీసులు లోతుగా దర్యాప్తు చేసిన తర్వాత, అదే గ్రామానికి చెందిన దినేష్ కుమార్ సేన్‌ను మంగళవారం బసుహార్ మోడ్ సమీపంలో అరెస్టు చేశారు. హత్యకు దారితీసిన వైనంఅదనపు పోలీస్ సూపరింటెండెంట్ రాజేష్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. విచారణ సమయంలో దినేష్ తన నేరాన్ని అంగీకరించాడని చెప్పారు. సావరి దేవికి పిల్లలు లేరని, పెళ్లైన 6-7 సంవత్సరాల తర్వాత ఆమె భర్త ఆమెను వదిలేసి వెళ్ళిపోయాడని దినేష్ తెలిపాడు. సావరి దేవి తన అత్తగారింట్లో ఒంటరిగా నివసిస్తుందని ఏఎస్పీ వివరించారు.దినేష్ సావరి దేవికి పాలు, ఇతర అవసరమైన వస్తువులను అందించేవాడు. కాలక్రమేణా, ఇద్దరి మధ్య సంబంధం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ఆ తర్వాత వారి మధ్య శారీరక సంబంధాలు కూడా ఏర్పడ్డాయి. దినేష్ పోలీసులకు చెబుతూ.. "నేను, సావరి దేవి తరచుగా రాత్రిపూట ఫోన్‌లో మాట్లాడుకునేవాళ్ళం. కొన్నిసార్లు అర్ధరాత్రి నేను ఆమె ఇంటికి కూడా వెళ్ళేవాడిని. మే 23వ తేదీ రాత్రి సుమారు 10 గంటలకు నేను ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఆమె ఇంటికి వెళ్లి శారీరక సంబంధం పెట్టుకోవాలని కోరాను. కానీ సావరి దేవి ఆరోగ్యం బాగోలేదని చెప్పి నిరాకరించింది. అది ఆమె నాటకమని నేను భావించాను" అని తెలిపాడు.

దారుణానికి పాల్పడిన ప్రియుడునిందితుడు దినేష్ తన దారుణాన్ని వివరిస్తూ.. "నేను ఆ రోజు ఆమెతో సంబంధం పెట్టుకోవాలని అనుకున్నాను. ఆమె నిరాకరించినా నేను బలవంతం చేయబోయాను. కానీ ఆమె నన్ను పక్కకు నెట్టివేసింది. దీంతో కోపంతో నేను ఒక గుడ్డ ముక్కతో ఆమె గొంతు నులిమి చంపేశాను" అని చెప్పాడు. అరెస్టు భయంతో దినేష్ ఆమె మొబైల్ ఫోన్‌ను లాక్కుని తన ఇంటి దగ్గర ఉన్న కాలువలో పడశాడు. దినేష్ ఒప్పుకున్న వాంగ్మూలం ఆధారంగా పోలీసులు సావరి దేవి మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. చట్టపరమైన లాంఛనాలు పూర్తి చేసిన పోలీసులు తెలిపారు.

# విదేశీ విద్యార్థులకు వీసాలు నిలిపేసిన అమెరికా




**అమెరికా:**విదేశీ విద్యార్థులకు వీసాలు జారీ చేసే ప్రక్రియను ట్రంప్ పరిపాలన తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో విద్యార్థుల సోషల్ మీడియా కార్యకలాపాలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరమే వీసాలు మంజూరు చేయాలనే దిశగా అమెరికా ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. ఈ మంగళవారం, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రుబియో అన్ని అమెరికా రాయబార కార్యాలయాలు , కాన్సులేట్‌లకు విద్యార్థుల వీసా ఇంటర్వ్యూలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ఒక అంతర్గత టెలిగ్రామ్ ద్వారా వెల్లడైంది. "సోషల్ మీడియా స్క్రీనింగ్ ,ధృవీకరణ ప్రక్రియలను విస్తృతం చేయడానికి సన్నాహాలు చేస్తున్నందున, తదుపరి ఆదేశాలు వెలువడే వరకు వీసా అపాయింట్‌మెంట్‌లు ఇవ్వవద్దు" అని ఆ టెలిగ్రామ్‌లో స్పష్టం చేసినట్లు తెలిసింది.ఇటీవలి కాలంలో వేలాది మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేసేందుకు అమెరికా స్టేట్ డిపార్ట్‌మెంట్ , హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం చర్యలు తీసుకున్నప్పటికీ కొన్ని సందర్భాల్లో న్యాయస్థానాల జోక్యంతో ఆ ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. ఉదాహరణకు హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసిస్తున్న సుమారు 7,000 మంది విదేశీ విద్యార్థుల వీసాలను రద్దు చేయాలని హోంల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టీ నోమ్ తీసుకున్న నిర్ణయాన్ని, న్యాయమూర్తి జెఫ్రీ ఎస్. వైట్ జారీచేసిన జాతీయస్థాయి స్టే ఆర్డర్ నిలిపివేసింది. అయినప్పటికీ, ఇప్పటివరకు నాలుగు వేలకు పైగా విద్యార్థుల వీసాలు రద్దు చేయబడ్డాయని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. వీరిలో కొందరు అగ్నిప్రమాదాలకు పాల్పడటం, వన్యప్రాణుల అక్రమ రవాణా, పిల్లల శిక్షణా దోషాలు, గృహ హింస, మద్యం సేవించి వాహనాలు నడపడం, దొంగతనం వంటి తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.- సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి.. ఏఐ వినియోగంసోషల్ మీడియా ఖాతాల స్క్రీనింగ్ కోసం ప్రభుత్వ విభాగాలు ఇప్పటికే కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత పైలట్ ప్రాజెక్టును ప్రారంభించినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా హమాస్ వంటి తీవ్రవాద సంస్థలకు మద్దతుగా పోస్టులు పెట్టినట్లు గుర్తిస్తే, తక్షణమే వారి వీసాలను రద్దు చేస్తున్నారు. "తీవ్రవాద సంస్థలకు మద్దతు పలికే విదేశీయులకు అమెరికాలో స్థానం లేదు. అలాంటి అభిప్రాయాలను వ్యక్తం చేయడం మన దేశ భద్రతకు పెను ముప్పుగా పరిణమిస్తుంది" అని రుబియో వ్యాఖ్యానించినట్లు సమాచారం. ఇటీవల కొలంబియా యూనివర్సిటీలో ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న మహ్మూద్ ఖలీల్ అనే విద్యార్థి వీసా , గ్రీన్ కార్డును అమెరికా ప్రభుత్వం రద్దు చేసింది. అతను "అపార్థెడ్ డైవెస్ట్" అనే సంస్థకు ప్రతినిధిగా వ్యవహరించినట్లు అధికారులు గుర్తించారు.-రాజకీయ అభిప్రాయాల ఆధారంగా వీసా నిరాకరణ?వీసా మంజూరు ప్రక్రియలో అభ్యర్థుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించడం కొత్తేమీ కాదని, అయితే ఇది గతంలో ప్రధానంగా వివాహాల ద్వారా వీసా పొందే వారి నిజాయితీని నిర్ధారించుకోవడానికి మాత్రమే ఎక్కువగా ఉపయోగించేవారని రీవ్స్ ఇమ్మిగ్రేషన్ లా గ్రూప్ మేనేజింగ్ పార్ట్‌నర్ డెవిన్ కానొల్లి తెలిపారు. అయితే ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కేవలం రాజకీయ అభిప్రాయాల ఆధారంగా కూడా వీసాలు తిరస్కరించే అవకాశం ఉందా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఇజ్రాయెల్-హమాస్ వంటి సున్నితమైన అంశాలపై చేసే వ్యాఖ్యలు వీసా నిరాకరణకు దారితీయవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. కానీ ఆఫ్రికనర్లకు ఆశ్రయం కల్పించడం వంటి ఇతర వివాదాస్పద అంశాలపై చేసే వ్యాఖ్యలు కూడా వీసా తిరస్కరణకు కారణమవుతాయా అనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.

ఈ కీలక పరిణామాలపై శ్వేతసౌధం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. తదుపరి మార్గదర్శకాలు వెలువడే వరకు విదేశీ విద్యార్థులలో ఆందోళన నెలకొంది.

## బంగాళాఖాతంలో బలపడ్డ అల్పపీడనం ఏపీ వైపు వాయుగుండం



**బంగాళాఖాతం:**బంగాళాఖాతాన్ని తాకిన నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. మరింత విస్తరిస్తోన్నాయి. దక్షిణ అరేబియా సముద్రం, మాల్దీవులు, కొమోరిన్ రీజియన్, బంగాళాఖాతం దక్షిణ- మధ్య ప్రాంతం, ఈశాన్య బంగాళాఖాతం ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదలుతున్నాయి. దీనికి అనుకూల వాతావరణ పరిస్థితులు మరింత దోహదపడ్డాయి.ఇప్పటికే కేరళ, తమిళనాడు దక్షిణ ప్రాంతం, కర్ణాటక కోస్తా తీర ప్రాంత జిల్లాల్లోకి రుతు పవనాలు ప్రవేశించాయి. ఫలితంగా ఆయా ప్రాంతాల్లో ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు పడుతున్నాయి. సోమవారం నాడే రాయలసీమ ప్రాంతంలోకీ నైరుతి రుతుపవనాలు అడుగుపెట్టాయి. మిగతా ప్రాంతాలకూ క్రమంగా విస్తరిస్తోన్నాయి.అదే సమయంలో బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం మరింత బలపడిందని భారత వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఒడిశా తీరం వెంబడి వాయవ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడన ఏర్పడింది. ఉపరితల ఆవర్తనం మంగళవారం ఉదయం 8:30 గంటల సమయానికి ఒడిశా తీరం వెంబడి వాయువ్య బంగాళా ఖాతం లో అల్పపీడనంగా మారింది.ఈ తెల్లవారు జామున 5:30 గంటల సమయానికి ఈ అల్పపీడనం మరింత ఉధృతంగా మారింది. అదే ప్రాంతంలో కొనసాగుతోంది. ఈ ఉదయం 8:30 గంటల సమయంలో బంగాళాఖాతం ఉత్తర దిశగా కదలడం మొదలు పెట్టిందని, వచ్చే 24 గంటల్లోగా ఉత్తర బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వివరించింది.క్రమంగా ఈ వాయుగుండం తుఫాన్ గా అవతరించడానికి అనుకూల వాతావరణం ఉందని పేర్కొంది. వాయుగుండంగా బలపడిన తరువాత తుఫాన్ గా మారుతుందని, ఒడిశా తీరం వైపు చురుగ్గా కదిలే అవకాశాలు ఉన్నాయని, ఆ సమయంలో తెలిపింది.

## రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకుల ఎత్తుగడ రుణం కావాలంటే హామీ ఉండాల్సిందే




**హైదరాబాద్ :**భారతీయ బ్యాంకులు అన్ సెక్యూర్డ్ క్రెడిట్‌కు గురికావడాన్ని తగ్గించుకుంటున్నందున షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, ఫిక్స్డ్ డిపాజిట్లు వంటి ఆర్థిక ఆస్తులపై సెక్యూర్డ్ రుణాలను అందించేందుకు మొగ్గు చూపుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల వెల్లడైన బ్యాంకింగ్ రంగ డేటా ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీలపై రుణాలు 18 శాతం పెరిగాయి. బంగారు రుణాలు 103 శాతం పెరుగుదలతో రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. ఈ పెరుగుదల పర్సనల్ లోన్స్ విషయంలో చాలా తక్కువగా ఉంది. పర్సనల్ లోన్స్ గతేడాది 20.7 శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 7.9 శాతానికి తగ్గింది. ఈ సెక్యూర్డ్ రుణాలు తరచుగా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలుగా పేర్కొంటూ ఉంటారు. అయితే ఈ రుణాలపై కూడా కొంత రిస్క్ ఉంటుంది.తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మార్కెట్ అస్థిరతతో హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అయితే తాకట్టు పెట్టిన ఆస్తి విలువ తగ్గితే రుణగ్రహీతలు అదనపు ఆస్తులను తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. లేకపోతే అదనపు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు ఆప్షన్లు కుదరకపోతే జరిమానా వడ్డీ రేట్లను ఎదుర్కోవాలి. అయితే ఈ వడ్డీ ప్రామాణిక రేట్ల కంటే 3 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంటుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ లోన్-టు-వాల్యూను నియంత్రిస్తుంది (ఎల్టివి) అటువంటి రుణాలకు నిష్పత్తిగా పేర్కొంటారు. డీమ్యాట్ రూపంలో ఉన్న ఈక్విటీలు, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్లకు పరిమితి 75 శాతంగా ఉంటుంది. భౌతిక రూపంలో ఉన్న షేర్లకు ఇది 50 శాతానికి తగ్గుతుంది. సావరిన్ గోల్డ్ బాండ్లపై రుణాలు సాంప్రదాయ బంగారు రుణాల మాదిరిగానే 75 శాతం పరిమితిని అనుసరిస్తారు. వ్యక్తిగత రుణాల మాదిరిగా కాకుండా, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు రుణ వ్యవధిలో డివిడెండ్లు, వడ్డీని సంపాదిస్తూనే ఉంటాయి.

## మంచిర్యాల పరిసర ప్రాంత ప్రజలకు గుడ్‌న్యూస్..




**చెన్నై:** చెన్నై సెంట్రల్-భగత్ కి కోఠి-సెంట్రల్ సూపర్ ఫాస్ట్ రైళ్లకు తెలంగాణా రాష్ట్రం మంచిర్యాల స్టేషన్‌లో హాల్ట్ ఇచ్చారు. ఈ మేరకు దక్షిణ రైల్వే విడుదల చేసిన ప్రకటనలో నెం.06157 డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్-భగత్ కి కోఠి వారాంతపు సూపర్ ఫాస్ట్ రైలు ఈ నెల 28వ తేది నుంచి ఉదయం 6.14 గంటలకు మంచిర్యాల స్టేషన్ చేరుకుని 6.15 గంటలకు బయల్దేరుతుంది.అలాగే, నెం.06158 భగత్ కి కోఠి-డా.ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ సూపర్ ఫాస్ట్ ప్రత్యేక రైలు ఈ నెల 31వ తేది నుంచి ఉదయం 10.34 గంటలకు మంచిర్యాల స్టేషన్ చేరుకుని 10.35 గంటలకు బయల్దేరి వెళ్తుందని దక్షిణ రైల్వే తెలియజేసింది.

### కొనసాగుతున్న నష్టాలు 230 పాయింట్లకు పైగా కోల్పోయిన సెన్సెక్స్



**న్యూఢిల్లీ:**అంతర్జాతీయ మార్కెట్లలో ప్రతికూల ప్రభావం దేశీయ సూచీలపై నెగిటివ్ ప్రభావాన్ని చూపిస్తోంది. మంగళవారం భారీగా నష్టపోయిన సూచీలు బుధవారం కూడా అదే బాటలో కొనసాగాయి. అయితే విదేశీ మదుపర్ల అమ్మకాలు కొనసాగి స్తుండడం మాత్రం కాస్త కలిసొచ్చే అంశంగా కనిపిస్తోంది. అయితే ప్రస్తుతం వెలువడుతున్న త్రైమాసిక ఫలితాలు మార్కెట్‌ను ప్రభావితం చేస్తున్నాయి. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ ఈ రోజు కూడా నష్టాల బాటలోనే సాగాయి మంగళవారం ముగింపు (81, 551)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు 100 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ రోజంతా లాభనష్టాలతో దోబూచులాడింది. బుధవారం సెన్సెక్స్ 81, 244-81,613 శ్రేణి మధ్యలో కదలాడింది. చివరకు సెన్సెక్స్ 239 పాయింట్ల నష్టంతో 81, 312 వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 73 పాయింట్ల నష్టంతో 24, 752 వద్ద రోజును ముగించింది.సెన్సెక్స్‌లో ఎల్ఐసీ ఇండియా, సీడీఎస్ఎల్, ఐజీఎల్, కేఈఐ ఇండస్ట్రీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఎస్కార్ట్స్ కుబాటా, అరబిందో ఫార్మా, శ్రీ సిమెంట్స్, ఐటీసీ షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 13 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. బ్యాంక్ నిఫ్టీ 64 పాయింట్లు లాభపడింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 85.36గా ఉంది.

## ఆర్జీయూకేటీ అడ్మిషన్ నోటిఫికేషన్ విడుదల



**మహబూబ్‌నగర్:**రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ 2025-26 విద్యా సంవ త్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు వర్సిటీ వీసి ప్రొఫెసర్ గోవర్ధన్ ప్రక టన విడుదల చేశారు. నోటిఫికేషన్‌కు సంబ ంధించిన వివరాలను యూవర్సిటీ అధి కారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉం చినట్లు పేర్కొన్నారు.ఆరేళ్ల ఇంటిగ్రేటెడ్ బీటెక్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన ప్రవేశ షెడ్యూల్‌తో పాటు ఇతర వివరాలను అందులో తెలి పారు. బాసర క్యాంపస్‌లో 1500 సీట్లు, మహబూబ్ నగర్ క్యాంపస్‌లో 180 సీట్ల భర్తీకి నో టిఫికేషన్ విడుదల చేశారు. ఈ నెల 31 నుంచి జూన్ 21 వరకు ఆన్ లైన్‌లో దరఖాస్తులను స్వీకరి ంచనున్నారు. పదో తరగతి మెరిట్ ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు తెలుస్తోంది.

### అశోకా వర్సిటీ ప్రొఫెసర్ అలీఖాన్ తాత్కాలిక బెయిలు పొడిగింపు



**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సిందూర్ పై సోషల్ మీడియా పోస్టులో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన అశోకా యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ అలీ ఖాన్ మహమూద్ తాత్కాలిక బెయిలును సుప్రీంకోర్టు బుధవారంనాడు పొడిగించింది. సిట్ తన దర్యాప్తు నివేదికను సమర్పించాలని ఈ అశంపై విచారణ సందర్భంగా బెంచ్ ఆదేశించింది. ప్రొఫెసర్ అలీఖాన్ భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రసంగంపై ఎలాంటి ఆంక్షలు లేవని, అయితే కేసు నమోదైనందున ఇందుకు సంబంధించి ఆన్‌లైన్‌లో ఎలాంటి పోస్టులు చేయరాదని స్పష్టం చేసింది.జాతీయ మానవ హక్కుల సంఘానికి కూడా కేసు గురించి చెప్పాలని హర్యానా పోలీసులను సుప్రీంకోర్టు సూచించింది. కాగా, ప్రొఫెసర్ అలీఖాన్‌పై రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు కావడంతో ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్‌ను హర్యానా డీజీపీ శత్రుజిత్ కపూర్ గత వారంలో ఏర్పాటు చేశారు. అలీఖాన్‌కు సుప్రీంకోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరు చేయడంతో ఆయన గత గురువారంనాడు జ్యుడిషియల్ కస్టడీ నుంచి విడుదలయ్యారు.దీనికి ముందు, ఆపరేషన్ సిందూర్‌పై సోషల్ మీడియా పోస్టులకు సంబంధించి మే 18న హర్యానా పోలీసులు అలీఖాన్‌ను అరెస్టు చేశారు. మే 17, 18 తేదీల్లో రాయ్ పోలీసు స్టేషన్‌లో నమోదైన కేసులపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. వచ్చే విచారణ తేదీనాటికి దర్యాప్తు నివేదికను సిట్ సమర్పించాలని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది.

### ఉగ్రవాదుల అంత్యక్రియల్లో ఆర్మీ అధికారులు ఇంతకంటే సాక్ష్యం ఏంకావాలి




**సింగపూర్:** పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీ ఎండగట్టారు. ఆ దేశ ఉగ్రవాదానికి సంబంధించి పబ్లిక్ డొమైన్‌లో ఎన్నో సాక్ష్యాలున్నాయని చెప్పారు. జాతీయ భద్రత, దేశ సార్వభౌమాధికారం అనేవి రాజకీయ విభేదాలకు అతీతమమని చెప్పారు. ఒక రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తిగా అధికారంలో ఉన్న ప్రభుత్వంతో తమకు విభేదాలు ఉండొచ్చుని, కానీ నా దేశం, నా దేశ భద్రత విషయానికి వచ్చేటప్పటికి శక్తివంచన లేకుండా పోరాడతామని అన్నారు. దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అలాంటి సందర్భాల్లో రాజకీయ ప్రయోజనాలను పట్టించుకోమని తెలిపారు.పాకిస్థాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోందనడానికి ఎన్నో సాక్ష్యాలు ఉన్నాయని, ఉగ్రవాదుల అంత్యక్రియల్లో పాక్ మిలటరీ ఉన్నతాధికారులు పాల్గొనడమే ఇందుకు బలమైన నిదర్శనమని అన్నారు. పబ్లిక్ డొమైన్‌లో అందరూ వీటిని చూశారని, ఇంతకంటే సాక్ష్యం ఏమి కావాలని ఆయన ప్రశ్నించారు. జాతీయ భద్రతకు సంబంధించిన కీలక మెసేజ్‌లను విస్తృత వ్యాప్తిలోకి తీసుకువస్తూ సోషల్ మీడియా సత్తా చాటుకుంటోదన్నారు. సంప్రదాయ దౌత్యం కంటే వేగంగా సోషల్ మీడియా దూసుకెళ్తోందని ప్రశంసించారు.ఇండియన్ హైకమిషనర్ శిల్పక్ అంబులే మాట్లాడుతూ, ఇండియా-సింగపూర్ మధ్య 60 ఏళ్ళుగా బలమైన సంబంధాలు కొనసాగుతున్నాయని అన్నారు. పరస్పరం మరింత సహకరించేదుకు డిజిటల్ స్పేస్, స్కిల్లింగ్, హెత్, మారటైమ్, ఎయిర్ కనెక్టివిటీ, అడ్వాన్స్ మాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆరు కీలక రంగాలను గుర్తించామని చెప్పారు. జేడీయూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా సారథ్యంలో సింగపూర్‌లో పర్యటిస్తున్న ఎంపీ ప్రతినిధుల బృందంలో అపరాజిత సారంగి (బీజేపీ), టీఎంసీ ఎంపీ అభిషేక్ బెనర్జీ, బ్రిజ్ లాలా (బీజేపీ), జాన్ బ్రిట్రాస్ (సీపీఎం), ప్రదాన్ బారుహా (బీజేపీ), హేమాంగ్ జోషి (బీజేపీ), సల్మాన్ ఖుర్షిద్, మోహన్ కుమార్ ఉన్నారు.

## గుడి వద్ద పోలీసులను చూసి కారు వదిలేసి పరార్



**హైదరాబాద్:**రాష్ట్రంలో తెలంగాణ తిరుపతిగా పేరుపొందిన యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి ప్రజల ఇలవేల్పుగా వెలుగొందుతున్నారు. కోరికలు తీర్చే కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి ఇటీవల కాలంలో భక్తుల తాకిడి ఎక్కువైంది. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని సాధారణ రోజుల్లో 30 వేలకు పైగా.. శని, ఆదివారం, సెలవు దినాల్లో 50 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు యాదగిరిగుట్టకు వస్తున్నారు.లడ్డు, పులిహోర, దద్దోజనం, చెక్కర పొంగలి, బెల్లం పొంగలి, క్షీరాన్నం, కేసరిబాత్, సిరా, కీర్, జిలేబి, లడ్డూ, వడ, కారా బూంది, దోశ, శొండెలు, బజ్జీలు, చక్క శీతలం, వడపప్పు, కట్టె పొంగలి వంటి భోగాలను స్వామివారికి నైవేద్యంగా సమర్పిస్తారు. యాదాద్రి లక్ష్మి నరసింహ దర్శించుకున్న భక్తులు లడ్డు, పులిహోరాలను మహా ప్రసాదంగా భావిస్తుంటారు. ఈ ప్రసాదాలను ఇంటికి తీసుకువెళ్లి కుటుంబ సభ్యులకు పంపిణీ చేస్తుంటారు.శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఉద్యోగులతోపాటు మరికొందరు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు కూడా పని చేస్తున్నారు. స్వామి వారి సన్నిధిలో పనిచేసే మధు, గణేష్ అనే ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించారు. ప్రసాదాలకు వినియోగించే పదార్థాలపై అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు గణేష్‌లు కన్నేశారు. స్వామి వారి నైవేద్యం, ప్రసాదాలకు వినియోగించే పదార్థాలను గుట్టుచప్పుడు కాకుండా తరలించే ప్రయత్నం చేశారు. ఇంకేముంది.. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కారులో కొండపైకి వచ్చి స్వామి వారి పోటు శాలకు పక్కన ఉండే స్టోరేజ్ వద్దకు చేరుకున్నారు. కొండపైన ప్రసాద తయారీ కేంద్రం నుండి చింతపండు బస్తాలు చోరీకి యత్నించారు. కన్వేయర్ బెల్టు ద్వారా బయటకు తెచ్చి కారులో తరలించేందుకు సిద్ధమయ్యారు.అదే సమయంలో పెట్రోలింగ్ వచ్చిన పోలీసులను చూసి కారు, చింతపండు బస్తాలను వదిలేసి పారిపోయారు. కారులోని 10 చింత పండు బస్తాలను స్వాధీనం చేసుకున్న ఎస్పీఎఫ్ పోలీసులు పారిపోతున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు మధు, గణేష్‌లను పట్టుకున్నారు. ఈ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చింతపండు బస్తాలను దొంగిలించే సమయంలో రికార్డు కాకుండా ఉండేందుకు సీసీ కెమెరాల వైర్లను తొలగించారని ఆలయ అధికారులు చెబుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశామని, ఈ చేతివాటం వెనుక మిగిలిన ఆలయ ఉద్యోగుల హస్తం ఏమైనా ఉందా అనే కోణంలో శాఖపరమైన విచారణ కూడా నిర్వహిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. గతంలో ఇటువంటి ఘటనలు జరిగాయా, రాత్రిపూట ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కొండపైకి ఎలా వచ్చారు..? ఎస్పీఎఫ్ సిబ్బంది నిర్లక్ష్యం ఏమైనా ఉందా అనే కోణంలో కూడా విచారణ జరుగుతున్నట్లు అధికారులు చెబుతున్నారు.

## బీఎస్సీ నర్సింగ్ ప్రవేశాలకు ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ నోటిఫికేషన్




**హైదరాబాద్, మే 28:** రాష్ట్రంలోని పలు నర్సింగ్ కళాశాలల్లో.. 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి బీఎస్సీ నర్సింగ్ (నాలుగేళ్ల) కోర్సులో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆయా కాలేజీల్లో అందుబాటులో ఉన్న కన్వీనర్, యాజమాన్య కోటా సీట్ల భర్తీకి సంబంధించి కామన్ ఎంట్రెన్స్ టెస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విజయవాడ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ప్రకటన జారీ చేసింది. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు మే 28 నుంచి ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. జూన్ 20, 2025వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇతర వివరాలకు అధికారిక వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చు. అలాగే 90007 80707, 80082 50842 ఫోన్ నంబర్లను కూడా సంప్రదించవచ్చు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా 8 రోజులుగా నిర్వహించిన ఏపీ ఈఏపీసెట్ 2025 పరీక్షలు మే 27తో ప్రశాంతంగా ముగిసాయి.

## బేగంపేటలో అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తి..



**బేగంపేట:**సిటీలో మరోసారి డ్రగ్స్ విక్రయాలు కలకలం రేపాయి. బేగంపేట వద్ద డ్రగ్స్ తరలిస్తున్న కరణ్ పరమార్ అనే వ్యక్తిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులు అరెస్ట్ చేశారు. నిందితుడు వ్యాపారవేత్త అని తెలిసింది. అతడి వద్ద నుండి 19.36 గ్రాముల కొకైన్, 6.77 గ్రాముల ఎంజీ కుష్ స్వాధీనం చేసుకున్నారు. గోవాకు చెందిన సంతోష్ జాదవ్ నుంచి ఈ డ్రగ్స్ కొరియర్ ద్వారా తెప్పించి నగరంలో సరఫరా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు.నిందితుడు గతంలో కూడా డ్రగ్స్ క్రయవిక్రయాల్లో పాల్గొన్నట్లు సమాచారం. కరణ్ నుంచి గతంలో డ్రగ్స్ కొనుగోలు చేసిన ఇతర వ్యక్తులను ట్రాక్ చేసేందుకు దర్యాప్తు సాగుతోంది. ఈ కేసు ద్వారా డ్రగ్స్ వ్యాపారం యువతను లక్ష్యంగా చేసుకుంటూ, నగరాలలో ఎలా విస్తరిస్తుందో స్పష్టమవుతోంది. డ్రగ్స్ విక్రయానికి సంబంధించి, కొన్ని ముఠాలు యువతను లక్ష్యంగా చేసుకుంటున్నాయి. మిగతా సంబంధిత వ్యక్తులపై కూడా విచారణ కొనసాగుతుందని అధికారులు తెలిపారు.

## పోస్టల్ సర్వీసుల్లో రెండు కొత్త డిజిటల్ సేవలు



**హైదరాబాద్ :**'డిజిపిన్' మరియు 'పిన్ కోడ్' వెబ్ ప్లాట్‌ఫామ్‌లను ప్రారంభించిన పోస్టల్ విభాగం, డిజిటల్ చిరునామా మరియు సేవా డెలివరీలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. తపాలా శాఖ మంగ ళవారం రెండు కొత్త డిజిటల్ సేవలను ప్రారంభించింది. 'నో యువర్ డిజిపిన్', 'నో యువర్ పిన్ కోడ్'. సేవలను అందు బాటులోకి తీసుకువచ్చింది. ఈ సేవలు దేశంలో డిజిటల్ అడ్రస్సింగ్, ఖచ్చితమైన పోస్టల్ సేవలను సులభతరం చేసేలా వీటిని తీసుకువచ్చింది.దేశంలోని ప్రతి పౌరుడిని డిజిటల్‌గా అనుసంధానించడానికి, మెరుగైన సేవలను అందించడానికి ఈ చొరవ తీసుకున్నట్లు పోస్టల్ శాఖ కార్యదర్శి వందిత కౌల్ తెలిపారు. ఇది డిజిటల్ ఇండియా వైపు పోస్టల్ శాఖ పెద్ద చొరవ.డిజిపిన్ అనేది మొబైల్ స్థానానికి లింక్ చేయబడిన కొత్త డిజిటల్ చిరునామా. దీనిని ఐఐటీ హైదరాబాద్, ఇస్రో సహకారంతో పోస్టల్ శాఖ అభివృద్ధి చేసింది.

# తిరుమల మెట్ల మార్గంలో చిరుతల కట్టడికి టీటీడీ నిర్ణయాలు

**తిరుమల:** తిరుమలలోని అలిపిరి, శ్రీవారి మెట్లమార్గాలు, ఘాట్ రోడ్లల్లో ఇటీవలి కాలంలో వన్యమృగాలు- ముఖ్యంగా చిరుతల సంచారం, వాటి కదలికలు పెరగడం తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు దృష్టి సారించారు. వాటి కట్టడికి, భక్తుల భద్రతపై నిర్ణయాలు తీసుకున్నారు.తిరుమలలోని గోకులంలో ఈ సమీక్షా సమావేశం ఏర్పాటైంది. టీటీడీ కార్యనిర్వహణాధికారి జే శ్యామల రావు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి ఇందులో పాల్గొన్నారు. టీటీడీ అటవీ, వివిధ విభాగాలతో పాటు తిరుపతి జిల్లా అటవీ శాఖ అధికారులు ఇందులో పాల్గొన్నారు. ఈ సమావేశంలో కొన్ని నిర్ణయాలను తీసుకున్నారు.అలిపిరి మెట్ల మార్గంలో భక్తుల భద్రతకు అదనపు సిబ్బంది కేటాయించాలని నిర్ణయించారు. పరిస్థితులకు అనుగుణంగా వారిని ?అప్పటికప్పుడు అలిపిరి నడకదారి, శ్రీవారి మెట్టు, ఘాట్ రోడ్లలల్లో విధులు కేటాయిస్తారు. ఆరోగ్య విభాగం ద్వారా ఎప్పటికప్పుడు చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.టీటీడీ అటవీ, రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆరోగ్యం, విజిలెన్స్ శాఖలతో కలిసి అటవీ శాఖ సమన్వయంతో నడకమార్గంపై నిరంతరం జాయింట్ డ్రైవ్ నిర్వహించాలని అధికారులు ఈ సందర్భంగా నిర్ణయించారు. వన్యప్రాణుల సంచారంపై తక్షణ, దీర్ఘకాలిక చర్యల రూపకల్పనలో వైల్డ్ లైఫ్



ఇన్ స్టిట్యూట్, అటవీ శాఖల సహకారం తీసుకున్నారు.? అలిపిరి మార్గాన్ని చిరుత రహిత ప్రాంతంగా మార్చడానికి కెమెరా ట్రాప్స్, స్మార్ట్ స్టిక్స్, బయో ఫెన్సింగులు, నెట్ గన్స్, హై ఫ్లాష్ టార్చ్ లైట్లు, పెప్పర్ స్ప్రేలు.. తదితర వస్తువులను రక్షణ పరికరాల వినియోగించేలా నిర్ణయం తీసుకున్నారు.? ?నిషేధిత ఆహార పదార్థాల అమ్మకాలపై దుకాణాలపై ఆంక్షలు విధించడం, వాటి యజమానులకు అవగాహన కల్పిస్తామని వెల్లడించారు. అలిపిరి మెట్ల మార్గంలో రెండున్నర కిలో మీటర్ల పొడవు ఉన్న 7వ మైలు నుండి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు పటిష్ట భద్రత కల్పించడం, చిరుతలు- ఇతర వన్యప్రాణుల కదలికలపై నిఘా ఉంచనున్నారు. ?ప్రతి నెల మానవ-వన్యప్రాణి ఘర్షణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి కార్యాచరణ ప్రణాళికల పురోగతిని సమీక్షిస్తారు.ఈ సమావేశంలో వైల్డ్ లైఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ కృష్ణమూర్తి, చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, టీటీడీ డీసీఎఫ్ శ్రీనివాసులు, డిప్యూటీ ఈవో సోమన్ నారాయణ, వెంకటేశ్వరులు, ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్, వీజీవో సురేంద్ర, అలిపిరి ఏవీఎస్ఓ రమేష్ కృష్ణన్ పాల్గొన్నారు.రెండు రోజుల కిందటే అలిపిరి కాలిమార్గంలో చిరుత సంచరించిన విషయం తెలిసిందే. 350వ మెట్టు సమీపంలో భక్తులు చిరుతను గుర్తించారు. భయంతో భక్తులు పరుగులు తీశారు. టీటీడీ భద్రత సిబ్బంది- అలిపిరి మెట్ల మార్గంలో భక్తులను గుంపులు గుంపులు పంపించారు.భక్తులు ఒంటరిగా కొండపైకి వెళ్లొద్దని సూచించారు. గుంపులుగా మాత్రమే వెళ్లాలని కోరారు. 12 సంవత్సరాలలోపు వయస్సున్న వారిని ఈ మార్గంలో అనుమతించకూడదని ప్రాథమికంగా నిర్ణయించారు. భక్తుల భద్రత కోసం టీటీడీ అటవీ విభాగం సిబ్బంది అలిపిరి నడకమార్గం పొడవునా పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు.

# టీం లోకేశ్ లో ఎవరెవరు ఉంటారు 'మహా' మార్పులే టాక్ ఆఫ్ ద ఏపీ

**అమరావతి:**మహానాడుతో టీడీపీలో భారీ మార్పులపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. యువనేత లోకేశ్ ను పార్టీ భావినేతగా ఈ వేదిక ద్వారానే ప్రకటిస్తారని అంటున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడిగా చంద్రబాబును మరోమారు ఎన్నుకున్నా.. ఇక నుంచి పార్టీకి లోకేశ్ అన్నీతానై నడిపిస్తారనేది టీడీపీ వర్గాల టాక్. అంతేకాకుండా టీడీపీ ఆవిర్భావం నుంచి కొన్నిపదవుల్లో కొనసాగుతున్న వారు రిటైర్ అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రధానంగా పార్టీలో అత్యంత ప్రధానమైన పొలిట్ బ్యూరోను సమూలంగా ప్రక్షాళించి యువరక్తాన్ని ఎక్కిస్తారని అంటున్నారు. దీంతో టీడీపీ కొత్త జట్టుపై రకరకాల అంచనాలు వ్యక్తమవుతున్నాయి.భావినేత లోకేశ్ టీంలో ఎవరు ఉంటారనేది మాత్రమే ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. ఇదే టాపిక్ టాక్ ఆఫ్ ద ఏపీగా ఉంది. ఎందుకంటే 94 శాతం స్ట్రైక్ రేట్ తో గత ఎన్నికల్లో విక్టరీ కొట్టిన టీడీపీ కూటమి రాష్ట్రం నలుమూలలా అత్యంత బలమైన రాజకీయ శక్తిగా అవతరించింది. మరోవైపు ప్రతిపక్ష వైసీపీ వలసలతో కుదేలవుతోంది. ఈ పరిస్థితుల్లో రాష్ట్రాన్ని మరో 30 ఏళ్లు పాలిస్తామని చెప్పుకుంటున్న టీడీపీ.. అందుకు అవసరమైన శక్తిని కూడదీసుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఏ పార్టీ అయిన పది కాలాలు పనిచేయాలంటే సమర్థ నాయకత్వం అత్యంత అవసరం. ప్రస్తుతం చంద్రబాబు రూపంలో టీడీపీకి సమర్థుడైన రాజకీయ చాణక్యుడు ఉన్నారు. అందుకే 43 ఏళ్ల టీడీపీ ప్రస్థానంలో 30 ఏళ్లుగా ఎటువంటి ఆటంకం లేకుండా చంద్రబాబు పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.ఇక 75 వసంతాల చంద్రబాబు ప్రస్తుతం యాక్టివ్ గా ఉన్నప్పటికీ ఆయన వయసు, పార్టీ భవిష్యత్తు దృష్ట్యా లోకేశ్ కు పార్టీ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ ఎక్కువగా



వినిపిస్తోంది. అంతేకాకుండా పార్టీలో చంద్రబాబు సహచరులు కూడా తమ పదవులను వీడాలని యువతరం కోరుతుంది. ప్రస్తుతం టీడీపీలో పదవులు, బాధ్యతల బదిలీ తప్పనిసరిగా చేయాలని అంటున్నారు. దీంతో పొలిట్ బ్యూరోలో అత్యంత సీనియర్లు అయిన అశోక్ గజపతిరాజు, యనమల రామక్రిష్ణుడు, గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అయ్యన్నపాత్రుడు, కేఈ క్రిష్ణమూర్తి వంటి నేతలు స్వచ్ఛందంగా తప్పుకుని యువతరానికి అవకాశం ఇవ్వాలంటున్నారు.అయితే 43 ఏళ్లుగా పార్టీలో కొనసాగుతున్న వీరికి ఇప్పుడు ఎలాంటి స్థానం కల్పిస్తారన్న ప్రశ్నతోపాటు వీరి స్థానంలో పార్టీ బాధ్యతలు తీసుకునే నేతలు ఎవరెవరు? అన్న ప్రశ్న ప్రధానంగా వినిపిస్తోంది. ఇటు శ్రీకాకుళం నుంచి అటు చిత్తూరు వరకు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీకి బలమైన నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడిపడంతోపాటు సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శిగా నిలవడం, అధినేతకు, భావినేతకు నమ్మకస్తులుగా ఉండేవారికి మాత్రమే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు.ఇలాంటి వారు ఎవరెవరు? అంటూ పార్టీ పెద్దలు ఇప్పటికే ఆరా తీశారు. ఈ మహానాడులో వారి పేర్లు ప్రకటించే అవకాశం ఉందంటున్నారు. పార్టీ పొలిట్ బ్యూరోలోకి కొత్తగా ఎంట్రీ ఇచ్చేనేతల పేర్లలో కొన్ని విస్తృతంగా ప్రచారంలోకి వచ్చాయి. వాటిలో శ్రీకాకుళం నుంచి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, గౌతు శిరీష, విజయనగరం నుంచి మాజీ మంత్రి సుజయ క్రిష్ణ రంగారావు, విశాఖ నుంచి గంటా శ్రీనివాస్, గోదావరి జిల్లాల నుంచి జ్యోతుల నవీన్, సాన సతీశ్, పుట్టా మహేశ్ కుమర్, క్రిష్ణా నుంచి దేవినేని ఉమామహేశ్వరరావు, బుద్ధా వెంకన్న పేర్లు వినిపిస్తున్నాయి.అదేవిధంగా గుంటూరుకు చెందిన కోడెల శివరామ్, కోవెలమూడి రవీంద్ర, లావు శ్రీక్రిష్ణదేవరాయులు, ప్రకాశం జిల్లా నుంచి దామచర్ల సత్య, నెల్లూరు నుంచి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వంటివారి పేర్లు లోకేశ్ జట్టులో ఉండే అవకాశం ఉందంటున్నారు. అదేవిధంగా రాయలసీమ ప్రాంతం నుంచి బైరెడ్డి శబరి, రెడ్డప్పగారి మాధవీరెడ్డి, పరిటాల శ్రీరామ్, జేసీ పవన్ కుమార్ రెడ్డి లేదా అస్మిత్ రెడ్డి వంటివారికి పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందంటున్నారు.పార్టీలో ఇటు యువతరం, అటు వృద్ధనేతలను సమన్వయం చేసేలా కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం అధినేత చంద్రబాబు అధ్యక్షతన ఉన్న జాతీయ, రాష్ట్ర కార్యవర్గాల్లో 65 ఏళ్లు పైబడి వారిని తప్పించి వారి స్థానంలో 35 నుంచి 55 ఏళ్ల మధ్య వయసు ఉన్న నేతలకు ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని టీడీపీ హైకమాండ్ ఆలోచిస్తోందని చెబుతున్నారు. దీంతో లోకేశ్ జట్టులో ఆసక్తి అందరిలో కనిపిస్తోంది.


# కమల్ హాసన్‌కు కన్నడ చరిత్ర తెలియదా సీఎం సిద్దరామయ్య ఫైర్



**కర్ణాటక:**'లోకనాయకుడు' కమల్ హాసన్ ఇటీవల కన్నడ భాషపై చేసిన వ్యాఖ్యలు కర్ణాటకలో పెద్ద వివాదానికి దారితీశాయి. కన్నడ భాష తమిళం నుంచే పుట్టిందంటూ కమల్ హాసన్ చేసిన ఈ వ్యాఖ్యలపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య పరోక్షంగా విమర్శలు గుప్పించారు. కన్నడ భాషకు ఉన్న గొప్ప చరిత్ర గురించి కమల్‌కు తెలియదంటూ ఎద్దేవా చేశారు. "కన్నడ భాషకు గొప్ప చరిత్ర ఉంది. పాపం కమల్ హాసన్, అతనికి ఆ విషయం తెలియదు" అని కమల్ హాసన్ వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా ముఖ్యమంత్రి సిద్దరామయ్య అన్నారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటక ప్రజల మనోభావాలను దెబ్బతీశాయి.ఈ వివాదం మరింత తీవ్రమైంది. కర్ణాటక బీజేపీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర కూడా కమల్ హాసన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. కమల్ హాసన్ తన మాతృభాషను కీర్తించే ప్రయత్నంలో కన్నడ భాషను అగౌరవపరిచారని ఆయన పేర్కొన్నారు. కమల్ హాసన్ తన అప్ కమింగ్ మూవీ 'థగ్ లైఫ్' ఆడియో లాంచ్ సందర్భంగా చెన్నైలో మాట్లాడుతూ.. కన్నడ నటుడు శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారు. కమల్ హాసన్ మొదట తమిళ భాషపై తన లోతైన అనుబంధాన్ని వ్యక్తం చేస్తూ ఉయిరే ఉరవే తమిళ్ (నా ప్రాణం, నా కుటుంబం తమిళం) అని అన్నారు.అదే వేదికపై ఉన్న శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి, "నటుడు శివరాజ్‌కుమార్ నా కుటుంబ సభ్యుడు, మరొక రాష్ట్రంలో నివసిస్తున్నాడు. మీ భాష తమిళం నుంచే పుట్టింది. కాబట్టి మీరు కూడా ఆ వరుసలో చేరిపోయారు" అని కమల్ హాసన్ వ్యాఖ్యానించారు.

# విదేశీ విద్యార్థులకు కొత్త సవాల్


**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కఠిన విధానాలతో గందరగోళంలో ఉన్న విదేశీ విద్యార్థులకు ఇప్పుడు మరో దిగులు పట్టుకుంది. అదే సోషల్ మీడియా వెట్టింగ్! విదేశీ విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాల తనిఖీపై అగ్రరాజ్యం మరింత దృష్టి సారించింది. ఈ క్రమంలోనే ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా రాయబార కార్యాలయాల్లో కొత్తగా విద్యార్థి వీసా కోసం దరఖాస్తు చేసుకునే వారి ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను తాత్కాలికంగా నిలిపివేసింది.-ఇంతకీ ఏంటీ సోషల్ మీడియా వెట్టింగ్?వీసా దరఖాస్తుదారులకు అనుమతి ఇవ్వొచ్చా.. లేదా అనే దాన్ని అంచనా వేయడం కోసం వారి ఆన్‌లైన్ యాక్టివిటీని అధికారులు తనిఖీ చేయడాన్నే 'సోషల్ మీడియా వెట్టింగ్' అంటారు. సంబంధిత విద్యార్థుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను పరిశీలించిన



తర్వాతే వీసా మంజూరు చేస్తారు. దీనిపై ప్రస్తుతం అమెరికా సన్నాహాలు చేపట్టింది. అప్పటివరకు విద్యార్థులకు వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లను నిలిపివేశారు.-ఎలా చేస్తారు?దీనిపై అమెరికా విదేశాంగ శాఖ ఇప్పటివరకు ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. అయితే ఉగ్రవాదులను నియంత్రించడం, యూదు వ్యతిరేకతను ఎదుర్కోవడమే లక్ష్యంగా ఈ తనిఖీ చేయనున్నట్లు అగ్రరాజ్యం వెల్లడించింది. ఉదాహరణకు.. ఎవరైనా విద్యార్థి తమ సామాజిక మాధ్యమ ఖాతాలో పాలస్తీనా జెండాను పోస్ట్ చేసినట్లయితే ఆ వ్యక్తిని మరింత క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. వారి వల్ల దేశ భద్రతకు ఎలాంటి ప్రమాదం లేదని నిర్ధారించుకున్న తర్వాతే వారిని అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతినిస్తారు. అప్పుడే వారికి విద్యార్థి వీసా లభిస్తుంది.గతంలో కొంతమంది విద్యార్థులు, ప్రొఫెసర్ల సోషల్ మీడియా సంగతి తెలిసిందే.

# ఇంటి ప్రాంగణంలోని కారుపై ఎర్రటి టవల్.. డౌట్ వచ్చి ఏంటని చూడగా

**హైదరాబాద్ :**హైదరాబాద్ మహానగరం శివారు జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మావోయిస్టు బెదిరింపుల కేసు అచ్చం సినిమా తరహాలో ఉంది. డబ్బులకు ఆశపడి ఇంటి యజమానికి బెదిరింపు లేఖ రాశారు. అది కూడా సదాసీదా లేఖ కాదు. మావోయిస్టుల పేరుతో లేఖను రాశారు. మావోయిస్ట్ దళ సభ్యుడు శంకరన్న పేరుతో ఈ లేఖ ను రాశారు. దీనిపై విచారించిన పోలీసులు ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకుని వీరు ఫేక్ మావోయిస్టులుగా తేల్చారు.ఈ వ్యవహారం కొద్ది రోజుల క్రితం షాపూర్‌లో ఉన్న కూనా రవీందర్ గౌడ్‌కు ఒక బెదిరింపు లేఖ రావడంతో మొదలైంది. ఆ లేఖ మావోయిస్టుల పేరుతో రాసినట్లు ఉంది. దీనిని రవీందర్ గౌడ్ తన ఇంటి ప్రాంగణంలోని కారుపై ఉంచారు. కారుపై ఎర్రటి టవల్‌ను ఉంచి దాని కింద లేఖ పెట్టడం ద్వారా అది నిజమైన మావోయిస్టుల చర్యలా కనిపించేలా చూశారు. ఈ తతంగాన్ని గమనించిన రవీందర్ గౌడ్ వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఆ లేఖలో తీవ్రతరమైన బెదిరింపులు ఉన్నాయి. 50 లక్షల రూపాయల డబ్బు ఇవ్వకపోతే, అతని కుమారుడిని చంపేస్తామని, అంతే కాకుండా అతని ఇంటిని కూల్చేస్తామని పేర్కొన్నారు. అంతటితో ఆగకుండా, తమ వద్ద బాంబులు ఉన్నాయని, అవి అమర్చి పేలుస్తామని హెచ్చరించారు. ఒకవేళ పోలీసులకు ఫిర్యాదు చేస్తే మరింత కఠినంగా వ్యవహరిస్తామని వార్నింగ్ ఇచ్చారు. దీంతోపాటు బెదిరింపులకు పాల్పడినందుకు శ్రీకాకుళం నుండి బాంబులు సైతం తీసుకొచ్చామని లేఖలో పేర్కొన్నారు. నిందితుల బెదిరింపులపై జీడిమెట్ల పోలీసులకు





ఫిర్యాదు చేశాడు రవీందర్ గౌడ్. ఈ కేసు నమోదు చేసిన తర్వాత, జీడిమెట్ల పోలీసులు ఈ విషయంలో మరింత లోతుగా దర్యాప్తు చేపట్టారు. విచారణలో, రవీందర్ గౌడ్ ఇంట్లో అద్దెకు నివసిస్తున్న వ్యక్తి ఒకరు అనుమానస్పదంగా ఉన్నట్లు గుర్తించారు. అద్దెకు ఉంటున్న ఎర్రంశెట్టి రాజుతో పాటు అతని మిత్రుడు కందురెళ్ళి రాజు ఈ కుట్రలో భాగస్వామిగా ఉన్నట్లు పోలీసులకు ఆధారాలు లభించాయి. ఇద్దరూ కలిసి ఈ మావోయిస్టు ముసుగులో బెదిరింపులు చేయాలని కుట్ర పన్నినట్లు నిర్ధారణ అయింది. ఈ కుట్ర వెనుక వారి ఉద్దేశ్యం పూర్తిగా ఆర్థిక లాభం పొందడమే అని పోలీసులు తెలిపారు. వారు భయపెట్టి డబ్బు వసూలు చేయాలన్న ప్రయత్నంతో నకిలీ మావోయిస్టుల్లా వ్యవహరించినట్లు పోలీసులు తెలిపారు.బెదిరింపులకు మరింత నిజమైన రూపం ఇవ్వాలనే ఉద్దేశంతో, వారు శ్రీకాకుళం జిల్లా నుండి నాటు బాంబులను తెచ్చుకోవడం మరింత దురుద్దేశాన్ని స్పష్టంగా చూపించింది. నాటు బాంబులు అంటే సాధారణంగా గ్రామీణ ప్రాంతాల్లో తయారయ్యే దేశీయ తయారీ పేలుడు పదార్థాలు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

# ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు శుక్రవారం వేలం పాట

## ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి: మే 28,** :అక్రమ నాటుసారా, బెల్లం సరఫరా చేసి పట్టుబడిన వాహనాలను వేలం పాట వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ వచ్చే శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎక్సైజ్ కార్యాలయం నందు కల్వకుర్తి సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన వాహనాల వేలంపాట ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు,త్రి చక్ర వాహనాలు,ఫోర్ వీలర్ వాహనాలను వేలం వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సీఐ కోరారు

# సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఉరి వేసుకొని ఆర్టీసీ డ్రైవర్ ఆత్మహత్య



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మే 28,:**చనిపోయిన వ్యక్తి వివరాలు : రెడ్డి అప్పలస్వామి మృతి చెందిన వ్యక్తి దివంగత సత్యం సాలూరు టౌన్ వాసి, వయస్సు 58 సంవత్సరాలు, కొప్పల వెలమ కులానికి చెందిన వ్యక్తి, రామ కాలనీ నివాసి, ప్రస్తుతం ఏపీఎస్ ఆర్టీసీ సాలూరు డిపోలో ఆర్టీసీ డ్రైవర్ గా పనిచేస్తున్నట్టు సమా చారం.ఫిర్యాదుదారు: రెడ్డి రామకృష్ణ స/ఓ సత్యం దివంగత, వయస్సు 69 సంవత్సరాలు, బంగారమ్మ కాలనీ టౌన్ సాలూరు.అతను కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నాడు. ఇటీవలి ఆరోగ్య సమస్యలే అతని ఆత్మహత్యకు ప్రాథమిక కారణాలు అని సాలూరు టౌన్ సీఐ బొమ్మిడీ అప్పలనాయుడు ఆర్టీఐ నిఘా న్యూస్ కు తెలిపారు.

# జీలకుంట గ్రామపంచాయతీ ఆవరణలో జరిగినటువంటి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**ఓదెల:మే 28** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కార్యక్రమంలో భాగంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో వాడేటువంటి యూరియా వాడకాన్ని తగ్గించాలని రసాయనక పురుగుమందుల వినియోగాన్ని ఎక్కువగా వాడుతున్నారని అదేవిధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రసీదు తప్పనిసరిగా భద్రపరచుకోగలరని తెలియజేశారు. అలాగే రైతులు చెట్లను నరికి వేస్తున్నారని దాని మూలంగా మనకు జరిగే నష్టాన్ని వివరించారు. వరి పంటలో మనం ఒక కిలో బియ్యం పండి ఇవ్వడానికి 2000- 3000 లీటర్ల నీటిని వాడుతున్నామని దానికి బదులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. పంట యాజమాన్య పద్ధతులు మెలకువలు నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు తెలియజేశారు. కార్యక్రమంలో కునారం వ్యవసాయ పరిశోధన స్థానం శ్రీధర్, కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం గాయత్రి, వ్యవసాయ సహాయం సంచాలకులు, శ్రీనాథ్ హార్టికల్చర్ ఆఫీసర్ మహేష్ మరియు ఏఈఓ మౌనిక రైతులు పాల్గొన్నారు.

# వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహణ



**వర్ధన్నపేట ప్రతినిధి :మే 28** ప్రజల క్షేమం కోసం నిత్యం పాటుపడుతున్న సైనికుల సేవలు మరువలేనివని బిజెపి రాష్ట్ర సంఘటన కార్యదర్శి ప్రధాన చంద్రశేఖర్ తివారి అన్నా రు వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర( సంఘటన) ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి , పా ల్గొని మాట్లాడారు వర్ధన్నపేట బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారువర్ధన్నపేట నియోజకవర్గ ప్రాంత నుండి ఆపరేషన్ సింధూర్ లో పాల్గొన్న ఆర్మీ జవాన్లకు ముగ్గురికి సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమెందర్ రెడ్డి , వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ శాసనసభ్యులు ఆరూరి రమేష్, కొండేటి శ్రీధర్ , మాజీ జిల్లా అధ్యక్షులు , ఎడ్ల అశోక్ రెడ్డి , వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి జిల్లా నాయకులు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# ఘనంగా యుగపురుషుడు దివంగత నందమూరి తారక రామారావు 102 వ జయంతి వేడుకలు

**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 28,:**తెలుగువారి ఆత్మగౌరవం,ఖ్యాతి దశదిశలా చాటి తెలుగు వారి అభిమాన కథానా యకుడు,సామాన్య స్థాయి నుండి మొదలై తెలుగు జాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ అనే మూడు అక్షరాలు నిలిచి ఉండేలా ఘన కీర్తి సొంతం చేసుకున్నారు.ప్రతి ఏడాది మే 28 న ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారకరామారావు జయంతి సందర్భంగా సాలూరు వెంకటేశ్వర సినిమా హాలు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి,ఇటీవల మృతి చెందిన అదాడ సత్తిబాబు గృహం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో కస్తూరి రామకృష్ణ,చింతగడ ఆనందరావు,కాళ్ళ శ్రీనివాసరావు, ఆదాడ సత్తిబాబు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వీర్ సావర్కర్ ను ఆదర్శంగా తీసుకోవాలి: రాజ్ కుమార్ రెడ్డి

## పేటలో వీర్ సావర్కర్ కు నివాళులు అర్పించిన రాజ్ కుమార్ రెడ్డి, కుర్మన్న



**నారాయణపేట: మే 28** :దేశంలో ఉన్న ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చి జాతీయవాదాన్ని చాటిచెప్పిన మహా నాయకుడు వినాయక్ దామోదర్ వీర్ సావర్కర్ అని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. వీర్ సావర్కర్ 142వ జయంతి సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని వీర్ సావర్కర్ విగ్రహానికి ఆర్ఎస్ఎస్ ప్రాంత ధర్మ జాగరణ్ విభాగ్ ప్రతినిధి కుర్మన్న, ఫౌండేషన్ సభ్యులతో కలిసి రాజ్ కుమార్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీర్ సావర్కర్ దేశానికి చేసిన సేవలను యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశం కోసం పోరాటం చేసిన మహనీయుల బాటలో ప్రతిఒక్కరూ పయనించాలని కోరారు. ఈ కార్య్ర కమంలో ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, బాలాజీ, పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, రాఘవేందర్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, శివరాజ్, నర్సింహనాయుడు, వై.సంతోష్, నాగురావు, నందుకుమార్, వెంకటరావు, అశోక్, చామకూర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిర్పూర్ లో సవ్వాళ్ళ రాజకీయంసవాల్... ప్రతి సవాల్



**కాగజ్ నగర్:మే 28** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు కొనసాగుతున్నాయి. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టుపై బహిరంగ చర్చకు రావాలంటూ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు మంగళవారం సవాల్ విసిరారు. ఎమ్మెల్యే సవాల్ను కోనేరు స్వీకరించారు. బుధవారం ఉదయం 11 గంటలకు తుమ్మిడి హెట్టి వద్ద బహిరంగ చర్చకు ఇద్దరు నేతలు, వారి అనుచరులు సిద్ధమయ్యారు. ఎమ్మెల్యే హరీష్ బాబు తుమ్మిడి హెట్టి వద్దకు వెళ్లకుండా ఆయన ఇంటి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. మరోవైపు కోనప్ప, ఆయన అనుచరులను కూడా అడ్డుకున్నారు. తుమ్మడిహెట్టి ప్రాజెక్టుకు సంబంధించి నీళ్లు సిద్ధిపేటకు తరలిపోతుంటే కోనేరు కోనప్ప చూస్తూ ఊరుకున్నారని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు ఆరోపణలు చేశారు. తుమ్మిడి హెట్టి నుంచి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలించినా కోనప్ప మాట్లాడలేదని దుయ్యబట్టారు. కోనప్ప వల్లే సిర్పూరుకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయంలో మాజీ ఎమ్మెల్యే కోనప్ప సైతం ఎమ్మెల్యేపై పలు ఆరోపణలు చేశారు. తుమ్మిడి హెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ కట్టవద్దని గతంలో ఎమ్మెల్యే హరీష్ తల్లి ధర్నాలు చేశారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఇరువురు నేతల మధ్య మాటల యుద్ధం జరిగింది. దీనిపై బహిరంగ చర్చకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్యే సిద్ధమయ్యారు. తుమ్మడిహెట్టి ప్రాజెక్టు వద్దనే బహిరంగ చర్చ పెడతామంటూ ఇద్దరూ రెడీ అయ్యారు. అయితే, చర్చకు వెళ్లకుండా ఇద్దరినీ పోలీసులు అడ్డుకున్నారు. ప్రస్తుతం కోనప్ప ఇంటి వద్ద పోలీసులు మోహరించారు.

# యోగా కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన యోగా మాస్టర్ పరంగి రవి



**హైదరాబాద్ : మే 28, :** ఆయుష్ యోగా మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు అనగా బుధవారం ఉదయం (28మే 2025) హైదరాబాద్ లోని సెక్రటేరియట్ లో ఆయుర్వేద డిస్పెన్సరీలో యోగా మాస్టర్ గా పని చేస్తున్న పరంగి రవి బ్యాండ్ లైన్ క్రీడా స్థలంలో స్థానికులతో కలిసి మొక్కలు నాటి , వారికి యోగా తరగతులు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం కోసం ఖచ్చితంగా యోగా సాధన చేయాలి అని , స్థానికులకు ఆరోగ్యం పట్ల అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బీట్ల చంద్రకాంత్ , రేణుక , విద్యార్థిని విధ్యార్థులు పాల్గొన్నారు.

# మహిళ సమైక్య సభ్యులకు రూ.27 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులు అందచేత

**-చెన్నారావుపేట, నెక్కొండ మండలాల మహిళ సమైక్య సభ్యులకు బ్యాంకు లింకేజీ రుణాలను పంపిణీ చేసిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి**



**నర్సంపేట నియోజకవర్గం: 28 మే** వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట, నెక్కొండ మండలాల మహిళ సమైక్య సభ్యులకు రూ.27 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అందజేశారు.ఈ మేరకు బుధవారం చెన్నారావుపేట, నెక్కొండ మండల కేంద్రాలలోని రైతు వేదికలో నిర్వహి ంచిన మహిళా సమాఖ్య సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొని చెన్నారావుపేట మండల మహి ళలకు రూ.12 కోట్ల రూపాయలు, నెక్కొండ మండల మహిళలకు రూ.15 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును మహిళా సంఘాల బాధ్యులకు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ: మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యతగా భావించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.త్వరలో మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.మహిళలు తీసుకున్న రుణాలతో స్వయం ఉపాధికి ఉపయోగించుకొని ఆర్థికంగా మరింత ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు, కార్పొరేటు పాఠశాలలో అధిక ఫీజులు నియంత్రించాలి



**హన్మకొండ : మే 28, :** ప్రైవేటు,కార్పొరేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు నియంత్రించాలని హన్మకొండ డిఇఓ వాసంతి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ.నగరంలో ప్రైవేటు,కార్పొరేటు పాఠశాలల్లో, విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజుల పేరిట లక్షలు రూపాయలు దండుకుంటున్న యాజమాన్యాలు. ప్రస్తుతం చదువుకునే పరిస్థితి లేదు. అధిక ఫీజులు తీసుకోవడం వల్ల ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనార్టీ, పేద,బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు దూరమవుతుంది.ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా యాజమాన్యాలు ఇష్టం వచ్చినట్లు వివిధ రకాల, ఐఐటి,మెడికల్, సీబీఎస్ఈ సివిల్ వివిధ రకాలను జోడిస్తూ విద్యార్థులను తల్లిదండ్రులు మోసం చేస్తున్నారు. కాబట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అధిక ఫీజులను నియంత్రణ చేసి, ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని డిమాండ్ చేస్తున్నాం.అదే విధంగా తెలంగాణ రాష్ట్రానికి వెంటనే విద్యా శాఖ మంత్రి కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం.ఈ యొక్క కార్యక్రమంలో రాష్ట్ర కోఆర్డినేటర్ కాడపాక రాజేందర్, ఎన్ఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు జరిపోతుల వంశీకృష్ణ. కోట రమేష్, నాగారం మణి తేజ తదితరులు పాల్గొన్నారు.

# విపరీతంగా జుట్టు రాలుతుందా? అయితే ఈ రెమిడీస్ ట్రై చెయ్యండి



జుట్టు మనిషి అందాన్ని మరింత ఇనుమడింప చేస్తుంది. అటువంటి జుట్టు రాలిపోతున్న సమస్య ఇప్పుడు చాలా ఎక్కువగా పెరిగిపోయింది. ఎవరు చూసినా జుట్టు రాలిపోతోందని తెగ బాధప డుతున్నారు. జుట్టు రాలకుండా ఉండాలంటే ఏం చేయాలి? ఏం చేస్తే మనం ఆరోగ్యకరమైన జుట్టును సొంతం చేసుకోవచ్చు? ఈ ప్రశ్నలు ప్రతి ఒక్కరిని ఆలోచించేలా చేస్తున్నాయి.జుట్టు రాలటానికి అనేక కారణాలుఅయితే జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒత్తిడి జుట్టు రాలడానికి ముఖ్యమైన కారణం. అంతేకాదు ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న, జన్యుపరమైనటువంటి కారణాలు ఉన్న, హార్మోన్లలో అసమతుల్యత, థైరాయిడ్ సమస్యలు, విటమిన్ల లోపం, ఐరన్ లోపం వంటి సమస్యలు ఉన్న జుట్టు రాలిపోతుంది. కొన్ని రకాల మందులను వినియోగించే వారికి కూడా జుట్టు రాలే సమస్య ఎక్కువగా ఉంటుంది.జుట్టు రాలిపోతున్న సమస్యను నివారించడం కోసం చాలామంది రకరకాల నూనెలను వాడుతూ ఉంటారు. అయితే నూనెలకు బదులుగా జుట్టు రాలే సమస్యను నివారించడానికి మంచి ఆహారం తీసుకోవడం అవసరం. ప్రోటీన్లు, ఐరన్, విటమిన్లు సమృద్ధిగా ఉండే సమతుల ఆహారాన్ని తీసుకోవడం వల్ల జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. కొబ్బరి నూనె, బాదం నూనె వంటి నూనెలతో తలకు మసాజ్ చేయడం వల్ల జుట్టు రాలే సమస్య నివారణ అవుతుంది. ఇది రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. ఈ విషయాల్లో జుట్టు ఆరోగ్యం కోసం జాగ్రత్తయోగా, ధ్యానం వంటి పద్ధతుల ద్వారా కూడా జుట్టు రాలే సమస్యను నివారించవచ్చు. మనం ఉపయోగించే సబ్బులు,
షాంపూల వల్ల కూడా జుట్టు రాలే సమస్య వస్తుంది కాబట్టి, వీటి విషయంలో కూడా జాగ్రత్తగా ఎంపిక చేసుకొని జుట్టు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఇక జుట్టు స్ట్రైయిటనింగ, కర్లింగ్ వంటి చర్యలతో కూడా జుట్టుకు హాని కలుగుతుంది.ఇంట్లోనే సహజసిద్ధమైన ఉల్లి రసాన్ని, తలకు బాగా పట్టించి 15 నిమిషాల పాటు మసాజ్ చేసుకుంటే జుట్టు రాలడం తగ్గి, మళ్లీ జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. అదేవిధంగా బియ్యం కడిగిన నీళ్లను తలకు బాగా పట్టించి, 15 నిమిషాల తర్వాత జుట్టు కడుక్కుంటే జుట్టు రాలే సమస్య తగ్గుతుంది.

# రోహిణీ నక్షత్రంలోకి బుధుడు... ఈ రాశుల పంట పండింది



గ్రహాల రాకుమారుడు బుధుడు ఎప్పటికప్పుడు తన రాశులతోపాటు నక్షత్రాలను కూడా మారుస్తుంటాడు. ఈనెల 28వ తేదీన బుధుడు రోహిణీ నక్షత్రంలోకి సంచారం చేశాడు. తెలివితేటలకు, మేధస్సుకు, తర్కానికి, జ్ఞానానికి కారకుడైన బుధుడి సంచారం కొన్ని రాశులపై సానుకూల ప్రభావాన్ని చూపుతుండగా మరికొన్ని రాశులపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. బుధుడు రోహిణీ నక్షత్రంలోకి ప్రవేశించడంవల్ల ఏయే రాశులు, ఏవిధంగా ప్రభావితమయ్యాయనే విషయాన్ని తెలుసుకుందాం.సింహ రాశివ్యాపారస్తులకు ఈ సమయం చాలా అనుకూలంగా ఉంటుంది. లాభాలద్వారా వచ్చిన డబ్బును దుబారా చేసే అవకాశం ఉంది. అలా కాకుండా ఇతర వ్యాపారాల్లో పెట్టుబడిగా పెడితే భవిష్యత్తులో మంచి రాబడి వస్తుంది. వాటిల్లో కూడా లాభాలుంటాయి. కుటుంబంలో సంతోషకరమైన వాతావరణం నెలకుంటుంది. ఉద్యోగస్థులకు కొత్త ఉద్యోగాల అవకాశాలు తలుపుతడతాయి. ఆర్థికంగా ఇబ్బందులుండవు. పరిస్థితి చాలా నిలకడగా ఉంటుంది.దాంపత్య జీవితంలోని మాధుర్యాన్ని అనుభవిస్తారు. ప్రేమ, శాంతి, సుఖసంతోషాలకు ఇది మంచి సమయం. ఉద్యోగంలో విజయాన్ని సాధిస్తారు. పై అధికారుల నుంచి మద్దతు లభిస్తుంది. వేతనం పెరుగుతుంది.

# గురు బలంతో ఇల్లు, కారు కొనే రాశులు వీరే



గ్రహాలు నిర్దిష్ట సమయంలో ఒక రాశి నుంచి మరో రాశికి సంచారం చేస్తుంటాయి. ఇలా సంచారం చేసే క్రమంలో కొన్ని రాశులకు మంచి ఫలితాలు, మరికొన్ని రాశులకు వారి కర్మల ప్రకారం ప్రతికూల ఫలితాలను ప్రసాదిస్తుంటాయి. దేవతల గురువైన బృహస్పతి జాతకంలో అనుకూలంగా ఉంటే అన్నీ సమకూరతాయి. ఆధ్యాత్మికతకు, జీవిత లక్ష్యాన్ని చేరుకునేందుకు, సంతానానికి, శ్రేయస్సుకు, అదృష్టానికి, వివాహానికి కారకుడు గురుడు. నవగ్రహాల్లో ఆయనకు ప్రత్యేక స్థానం ఉంటుంది. జ్ఞానాన్ని ప్రసాదించే బృహస్పతి కర్కాటక రాశిలోకి ప్రవేశించబోతున్నాడు. దీనివల్ల ఏయే రాశులకు బాగా కలిసిరానుందనే వివరాలను తెలుసుకుందాం.ధనుస్సు రాశిఈ రాశివారి వైవాహిక జీవితం చాలా సుఖంగా ఉంటుంది. సంతోషంగా భార్యాభర్తలు జీవిస్తారు. జీవిత భాగస్వామి సలహా సంప్రదింపులతో చేసే పనుల్లో ఆర్థికంగా విజయాన్ని అందుకుంటారు. జీవితంలో వృత్తి పరంగా, వ్యాపార పరంగా ఉన్నతస్థాయికి చేరుకుంటారు. కొత్తగా ఇంటిని కొనుగోలు చేస్తారు. అలాగే వాహనాన్ని కూడా కొనుగోలు చేస్తారు. నవగ్రహాలకు ప్రదక్షిణ చేయడంతోపాటు గురువును పూజించడంవల్ల మరిన్ని మంచి ఫలితాలు కలుగుతాయి. ఒకరకంగా చెప్పాలంటే వీరికి అదృష్టం అనేది దరిద్రం పట్టినట్లు పట్టుకుంటుంది.

# వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలి !

వ్యవసాయ రంగంలో కీలక మార్పులు వస్తున్నాయి. రైతులు కూడా ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పుల ను గమనిస్తున్నారు. కొత్త తరహా సేద్యానికి అలవాటు పడుతున్నారు. కేవలం వరిపైనే ఆధారపడకుండా కూరగాయలు, పళ్లతోటల పెంపకం,పాడిపశు వుల పెంపకంపైనా శ్రద్ధ పెడుతున్నారు. ఈ క్రమంలో రైతులకు మరింత ఆసరా దక్కాలి. బ్యాంకులు కొర్రీలు లేకుండా రుణాలు ఇవ్వాలి. పంటలకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు మారాలి. వారికి వ్యవసాయశాఖ పరంగా అన్ని సూచనలు, సలహాలు అందాలి. అన్నింటికిమించి బీమా సౌకర్యం అందించాలి. ఇలా చిన్నిచిన్న సాయాలుచేస్తే రైతాంగం మరింతగా కష్టపడి దేశ పురోభివృద్ధిలో భాగస్వామ్యం కాగలదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ధాన్యం దిగుబడులు భారీగా పెరిగాయి. ఈ రెండు రాష్ట్రాల్లో ముందునుంచి పంటల దిగుబడి పెరుగుతూ వస్తోంది. రైతులు చెమటోడ్చి పంటలు పండిస్తున్నా ఆర్థికంగా మాత్రం ఎదగడం లేదు. పంటలు బాగా పండాయనడానికి ధాన్యం రాశులే దీనికి నిదర్శనం. ధాన్యం కొనుగోళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్న దృశ్యాలు చూస్తుంటే ఎంతగా ధాన్యం దిగుబడి అయ్యిందో గమనించాలి. ఓ వైపు జోరుగా కొనుగోళ్లు జరుగుతున్నా మరోవైపు తమ ధాన్యం కొనడం లేదని రైతులు ఆందోళనలకు దిగితున్నారు. ఉచిత విద్యుత్‌కు తోడుగా, అందుబాటులో నీరు ఉండడంతో జిల్లాల్లో ధాన్యం దిగుబడులు పెరిగాయి. తెలంగాణ కూడా ఇప్పుడు వ్యవసాయికంగా బాగా పురోగమించిందనే చెప్పాలి. మరోవైపు ధాన్యం దిగుబడిలో ఇప్పటికే అగ్రస్థానం లో నిలిచిందని సిఎం రేవంత్ అన్నారు. కాళేశ్వరం నీళ్లు లేకున్నా పంటల దిగుబడి పెరిగిందని మంత్రులు అంటున్నారు. వరిదిగుబడి, ధాన్యం సేకరణలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిం దని భారత ఆహార సంస్థ గతంలో చేసిన ప్రకటన తెలంగాణ వ్యవసాయరంగం పురోగమిస్తోందనడానికి సంకేతం. వ్యవసాయ రంగంలో విప్లవం సాధించిన ఘనత ఎలా ఉన్నా, ధాన్యాగారంగా మారడానికి అన్నదాతల కష్టాలను అభినందించాల్సిందే. దేశంలో ఏ రాష్ట్రం కూడా తెలంగాణ మాదిరిగా ధాన్యాన్ని కొనుగోలు చేయలేదు. గ్రామాల్లోనే కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనడం సరికొత్త అధ్యాయాన్ని లిఖించింది. ఈ దశలో వ్యవసాయంలో మరో విప్లవాత్మక మార్పునకు తెలంగాణ సర్కారు దృఢ నిశ్చయంతో ఉన్నది. కృష్ణా, గోదావరి, మూసీ నదీ జలాలు పుష్కలంగా లభిస్తున్న తరుణంలో పంట మార్పిడి దిశగా నియంత్రిత సాగు విధానాన్ని అమలు చేయాలని భావిస్తున్నది. గిరాకీ ఉన్న పంటల్నే పండించడం, డిమాండ్ ఉన్నప్పుడే పంటను మార్కెట్‌కు తేవడం.. నియంత్రిత వ్యవసాయం లక్ష్యం. వ్యవసాయానికి పెట్టుబడి సాయం మొదలు విత్తనాల్లో సబ్సిడీ, ఎరువుల్లో రాయితీ సమకూర్చుతున్న ప్రభుత్వం... రైతులు మూస విధానం వీడి మంచి ఆదాయం పొందేలా మేధోమధనం జరిపింది. ఈ మేరకు జిల్లా నేలలకు అనువైన పంటలు వేసి లాభాలు గడించేలా ప్రణాళిక రూపొందించింది. ఒకే రకమైన పంటలసాగుతో ధరలు తగ్గి రైతులు నష్ట పోతున్న నేపథ్యంలో డిమాండ్ ఉన్న పంటలకు రైతులు కూడా మొగ్గుచూపు తున్నారు. ఇక అవసరమున్న పంటలను పండించాలన్న లక్ష్యంతో వ్యవసాయ రంగం బహుముఖంగా అభివృద్ధి చెందనుంది. కరోనా కాలం కష్ట సమయంలో ధాన్యాగారంగా,యావద్దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అవతరించింది. ఈ విజయం వ్యవసాయరంగ పురోభివృద్ధిలో సాధించిన మైలురాయిగా చూడాలి. అయితే ఉభయ రాష్ట్రాల్లో కరువులు, వలసలతో కొండంత కష్టాలతో కుమిలి పోయిన అన్నదాతల జీవితాలు మాత్రం గట్టెక్కడం లేదు. రైతుభరోసా పెట్టుబడి సాయంతో పాటు 24 గంటల పాటు నాణ్యమైన కరెంటు సరఫరా అవుతున్నా అనేక కష్టాలను ఈదాల్సి వస్తోంది.



అన్నింటికి మించి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు దక్కక పోవడం, సకాలంలో కొనుగోళ్లు చేయకపోవడం వంటి సమస్యలు పరిష్కారం కావడం లేదు. యాసంగి దిగుబడిలో మునుపెన్నడూ ఎరుగని రీతిలో వరి దిగుబడి సాధించి రైతులు రికార్డు సృష్టించారు. ఆ తరువాత పండించిన ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వమే కొనడంతో అన్నదాతలకు భరోసా దక్కింది. తెలంగాణ ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసిన యాసంగి ధాన్యం విలువ పదివేల కోట్ల రూపాయల పై మాటే అని తెలుస్తోంది. యాసంగిలో పండిన వరిధాన్యం సేకరణలో జాతీయస్థాయిలో తెలంగాణది కీలక భాగస్వామ్యమని ఎఫ్‌సిఐ పేర్కొన్నది. ఈసారి అత్యధికంగా 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ఈ సందర్భంగా అధికారులు, కలెక్టర్లను అభినందించారు. రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించడం ఇబ్బందిగా మారింది.. ధాన్యం కొనుగోలు చేసి ఇప్పటి వరకు రైతులకు రూ. 12184 కోట్లు చెల్లించినట్లు ప్రకటించారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ధాన్యం సేకరించిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తున్నామని తెలిపారు. కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత సంఘటనలు జరుగుతున్నాయి.. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లనే అని దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు.. కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను వెల్లడించాలి.. కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి.. వైఫల్యాలు ఉంటే సరిదిద్దుకోవాలి.. తప్పుడు ప్రచారం చేస్తే వివరణ ఇవ్వండి.. చిన్న చిన్న సమస్యలు ఉంటే తక్షణమే పరిష్కరించండని కూడా సూచించారు. ఒక్క నిముషం వృధా చేయొద్దు.. నిర్లక్ష్యం వహించొద్దు.. అవసరమైతే లోకల్ గోడౌన్స్ హైర్ చేయండి.. మిల్లర్లు, దళారులు రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసారి 29 శాతం వర్షపాతం అధికంగా ఉంది.. సీజన్ ముందు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.. రైతులకు విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నాయి.. పంటల వివరాలు, స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చూడాలి.. నకిలీ విత్తనాలు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. అవసరమైతే అలాంటి వారిపై పీడీ యాక్ట్ పెట్టాలి. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలి.. అప్పుడే కొన్ని సమస్యలయినా తీరుతాయి. రైతులకు అనుగుణంగా వ్యవసాయాధారిత పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించడం, కూలీల సమస్యను అధిగమించడం కూడా ముఖ్యం.

# ఆర్టీసీని గట్టెక్కించడం అందరి బాధ్యత

### కార్మికులను కాపాడుకోవడమూ ముఖ్యమే

**హైదరాబాద్,మే28:** నష్టాల బాటలో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించడం కోసం ఎండి సజ్జన్నార్ రకరకాల ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే కరిమింగిన వెలగపండులా ఆర్టీసీ రోజురోజుకూ కుదేలవుతోంది. ప్రస్తుత నష్టాలను చార్జీల ద్వారా గట్టెక్కించడం అసాధ్యం. దీనికితోడు పెరుగుతున్న డీజిల్ ధరలు కూడా ఆర్టీసికి గుదిబండగా మారాయి. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ మరింత నష్టాల్లోకి దిగజారింది. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకోవడంలో వెనకాడరాదు. అదేపనిగా టిక్కెట్ ధరలు పెంచినా గట్టెక్కించడం అసాధ్యం. ఆర్టీసిని లాభాల్లోకి తీసుకుని రావడంతో పాటు, కార్మికులకు కాపాడుకునే బాధ్యత యాజమాన్యంపై ఉంది. అయితే ఎండిగా సజ్జన్నార్ బాధ్యతలు తీసుకున్న తరవాత గతంకన్నా మేలనే చెప్పాలి. అనేక విధాలుగా ఆర్టీసీని గట్టెక్కించే చర్యలు తీసుకుంటున్నారు. ఎక్కడా చిన్న అవకాశం వదలకుండా కృషి చేస్తున్నారు. ఆర్టీసీని రక్షించుకునే ప్రయత్నంలో కార్మికుల జీవితాలకు కూడా భరోసా కల్పించి ముందుకు సాగాల్సి ఉంది. ప్రజలకు ఉత్తమ, మెరుగైన రవాణా సౌకర్యాలు, బస్సుల్లో అధికరద్దీని తగ్గించడం, అనుకూలమైన, అందుబాటు టికెట్ ధరలు, ఎక్కువ సంఖ్యలో బస్సులు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశంతో సాగుతున్నది. ఆర్టీసీ రక్షణతో పాటు,కార్మికులు పక్షాన కూడా ఆలోచనతో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే నష్టాల్లో ఉన్న ఆర్టీసీని గట్టెక్కించాల్సి ఉంది. మరోవైపు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఆధీనంలోని వివిధ రంగాల్లో ప్రైవేట్ పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నాయి. వాటిని పాక్షికంగా లేదా పూర్తిగా ప్రైవేటీకరించే దిశగా ప్రయత్నిస్తున్నాయి. అనేక సంక్షేమ పథకాల అమలు వల్ల ఎప్పటికప్పుడు నిండుకుంటున్న ఖజానాతోపాటు, ఆర్థిక మాంద్యం



దెబ్బతో బడ్జెట్ లెక్కలను నేల మీదకు దించక తప్పలేదు. ఈ పరిస్థితుల్లో ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయటం ఇప్పటికిప్పుడు సాధ్యమయ్యే పనికాదనేది ఆర్థిక రంగ నిపుణుల అభిప్రాయం. మారిన పరిస్థితుల్లో ట్రాన్స్‌పోర్టుకు పూర్తిగా ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడుతున్న వారు మినహా మిగిలిన జనం పెద్దగా ఇబ్బంది పడటంలేదు. ఆర్టీసీని కూడా ఏదో రకంగా గట్టెక్కించి లాభాల్లోకిరాకున్నానస్టాలు రాకుండా చూడగలగాలి. ఇది ఏ ఒక్కరిద్దరి సమస్యనో కాదు. 50వేల మంది కార్మికులు, వారి కుటుంబాలతో ముడిపడి ఉన్న అంశం. నిబద్ధతతో పని చేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని టీజీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్‌మెంట్ తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు- పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామన్నారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలు ఇచ్చామని వీసీ సజ్జనార్ వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి వైద్య పరీక్షలు చేశామని సజ్జనార్ పేర్కొన్నారు. ఈ ఆరోగ్య టెస్టుల ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వాములను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందన్నారు. అలాగే, మహాలక్ష్మి పథకం అమలుతో సిబ్బందిలో పెరిగిన పని భారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆర్టీసీలో 3036 రెగ్యూలర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందని.. సాంకేతిక కారణాల వల్ల నియామక పక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయి.. అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని వీసీ సజ్జనార్ చెప్పారు. అలాగే, ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని వీసీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగులు, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగా, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని ఎండీ సజ్జనార్ వెల్లడించారు.

# అస్తవ్యవస్తంగా ముంబై డ్రైనేజీ వ్యవస్థ

- భారీ వర్షం పడితే సముద్రం తలపించేలా వీధులు
- పాలకలు చిత్తశుద్ధి లోపంతో ప్రజలకు అవస్థలు



**ముంబై,మే28:**ముంబై మహానగరంలో ఏటా వర్షాలు వస్తే నరకం చూడాల్సిందే. చిన్నపాటి వర్షం అయినా చిగురుటాకులా వణికిపోతుంది. అలాంటిది సాధారణం కన్నా రెండు వారాల ముందుగానే ప్రవేశించిన నైరుతి రుతుపవనాలు 107 ఏళ్ల నాటి రికార్డులను చెరిపివేస్తూ కురిపించిన కుండపోతతో దేశ ఆర్థిక రాజధాని అతలాకుతలమైంది. ఎంతటి మహానగరమైనా వరుణుడు కన్నెర్ర చేస్తే నడిసంద్రంలా మారుతున్న తీరు మన పాలకుల ముందుచూపు లేమికి నిదర్శనంగా నిలిచిపోతోంది. గతంలో బెంగళూరు, చెన్నై, హైదరాబాద్, విజయవాడ... ఇలా ఎన్నో ఉదాహరణలు ఉండనే ఉన్నాయి. 2021లో ఇదే ముంబై నగరం భారీ వర్షాలకు తీవ్రంగా నష్టపోయింది. ఆకస్మికంగా భారీ వర్షాలు కురిస్తే తీసుకోవలసిన జాగ్రత్తలపై నిపుణుల కమిటీలు పలు సిఫార్సులు చేశాయి. కానీ, పాలకులు వాటిని అమలు చేయకుండా బుట్టదాఖలు చేయడం వల్లనే ఇటువంటి నష్టాలు తిరిగి సంభవిస్తున్న పరిస్థితి. ప్రధానంగా ఆక్రమణలు, డ్రైనేజీ వ్యవస్థ అల్లకల్లోలం చేస్తున్నాయి. ఆర్థిక నగరానికి ఆదాయం ఉన్నా దానిని బాగు చేసే ఆలోచనలో పాలకులు లేరు. ఎవరు అధికారంలో ఉన్న ముంబై అతలాకుతలం కావాల్సిందే. మౌలిక సదుపాయాల కల్పనపై శ్రద్ధ చూపకపోవడం నగరాలు, పట్టణాలు నీట మునకకు కారణమవుతున్నాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా డ్రైనేజిలు తదితర మౌలిక వసతులు కల్పించి, నీటి ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకునేందుకు ఇప్పటి-కై-నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భుజంభుజం కలపాలి. ప్రకృతికి అనుకూలంగా ఉండే ప్రాజెక్టులను రూపొందించడం, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరచడం, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం, నూతన నగరాల నిర్మాణంలో, ఉన్న నగరాల విస్తరణలో నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడం లాంటి చర్యలు అత్యావశ్యకం.ఈ ఏడాది 16 రోజులు ముందుగానే రావడం గత 75 ఏళ్లలో ఇదే తొలిసారి. మునిగిన రహదారులు, భూగర్భ మెట్రో లైన్లు, రైల్వే స్టేషన్లతో నగర జీవనం స్తంభించిపోయింది. రోడ్డు, రైలు, విమాన సర్వీసులకూ తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఎల్లో అలర్ట్‌ను జారీచేయడం ద్వారా ఈ స్థాయి వర్షాలను అంచనా వేయడంలో భారత వాతావరణ శాఖ విఫలమైనట్టే! గతంలో వయనాడ్‌లో భారీ వర్షాలతో కొండచరియల బీభత్స సమయంలోనూ వాతావరణ శాఖ వైఫల్యం మనమెరిగిందే! ఇంతటి భారీ వర్షపాతానికి సముద్ర ఉష్ణోగ్రతల పెరుగుదల, వాతావరణ మార్పులు ప్రధాన కారణమని ఐఎండి చెబుతోంది. ధారాపాతంగా రాత్రంతా కురిసిన 200 మిల్లీమీటర్లకు మించిన వర్షపాతం ముంబైని ముంచెత్తింది. పొరుగున ఉన్న కొలాబాలో సోమవారం 295 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావడం 1918 నాటి రికార్డు 279.4 మిల్లీమీటర్లను తిరగరాసింది. దక్షిణ ముంబైలో 13 గంటల్లోనే 252 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కర్ణాటక, కేరళ తదితర రాష్ట్రాల్లోన్రూ వర్షాలు ప్రభావం చూపాయి. కేరళలో రుతుపవనాలు ప్రవేశించిన పది రోజులకు మహారాష్ట్రకు రావాల్సి ఉండగా 24 గంటల్లోనే ఇక్కడ ప్రతాపం చూపాయి. సాధారణంగా ఏటా జూన్ 11న ముంబైలో రుతుపవనాలు ప్రవేశిస్తాయి. వాతావరణ శాఖ మరింత అధునాతన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా నష్టాల తీవ్రతను కొంతమేరకైనా తగ్గించవచ్చు. ప్యారిస్ వాతావరణ ఒప్పందం అమలుకు అమెరికాలాంటి అగ్రరాజ్యాలు చేతులెత్తేయడం, పర్యావరణ పరిరక్షణకు చేసిన తీర్మానాల అమలుకు శ్రద్ధ చూపని ధనిక దేశాల తీరు ప్రకృతి వైపరీత్యాల తీవ్రతను భారీగా పెంచేస్తున్నాయి. మూడో ప్రపంచ దేశాలకు పెనుముప్పుగా మారిపోతున్నాయి.ఏటా అంతక్రితం ఏడాదితో పోలిస్తే భారీ వర్షాలు నమోదవుతూనే ఉన్నాయని కేంద ఎర్త్ సైన్స్ విభాగం ఐదేళ్ల క్రితమే అంచనా వేసింది. కుండపోత వర్షాలు కురిసినా చెరువులు, వాగులు, వంకలు లాంటి సహజ సిద్ధమైన ప్రవాహ మార్గం ద్వారా

# కలియుగంలో భగవన్నామస్మరణమే

# ( ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల,మే28:**కలియుగంలో భక్తి పారాయణం అన్నది భగవంతుడి కృప పొందడానికి ఉన్న ఏకైక మార్గం. తపస్సులు ఆచరించి భగవంతుడిని సాధించడానికి ఈ కలికాలంలో అసాధ్యం. నామస్మరణ ద్వారా అనుభూతి కలుగుతుంది. అది అనుభవించిన వారికే దాని మాధుర్యం తెలుస్తుంది. భగవన్నామ స్మరణ ఒక్కటే వారికి మోక్షదాయకమని వేదపురాణాలు చెబుతున్నాయి. సప్త వ్యసన పరులైనా చనిపోయేముందు రామనామ జపం చేస్తారు. నారాయణుడి పేరును తులస్తారు. నారాయణ నామం పదేపదే ఉచ్ఛరించడం వల్ల నేరుగా వైకుంఠానికి చేరుకుంటామన్న భావన కారణంగా ఇలా చేస్తారు.అందుకే భగవంతుడు స్మరణతోనే సాక్షాత్కరించే యుగం ఇది. కలియుగంలో కేవలం మనస్సును లగ్నం చేసి స్మరించాలి. భగవంతుణ్ని



చేరడానికి నామస్మరణే సులభమైన భక్తి మార్గమని మన పూర్వీకులు, మునులు సూచించారు. శ్వాస, ధ్యాసలను ఆ పరమాత్ముని నామ జపం మీదే ఉంచి ఆయన్ని చేరడానికి ప్రయత్నించాలి. భజనలు, పారాయణాలు, పూజలు మాత్రమే చేయాల్సి ఉంటుంది. ప్రముఖ వాగ్గేయకారులంతా భగవంతుడి నామస్మరణలో తమదైన స్తోత్రాలు చేశారు. అన్నమయ్య, రామదాసు, త్యాగరాజు లాంటి వారంతా భగవంతుడిని ప్రేమతో ఆరాధించారు. నామస్మరణలు, భజనలు, ఆరాధనలు కేవలం భక్తిని మాత్రమే కాకుండా మనిషిలో ఏకాగ్రత, ఆత్మ విశ్వాసం కలిగిస్తాయి. అనిర్వచనీయమైనా ఆత్మానందాన్ని ఇస్తాయి. మానసిక ఉల్లాసానికి కారణమవుతాయి. ఆశావహదృక్పథం, ప్రేమతత్వం పెరుగుతంది. ఈ జీవితంలో భగవన్నామ స్మరణ ఒక్కటే ముక్తికి దగ్గరి దారి అని మహర్షులెందరో చాటి

## ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఏపిడి పుల్లారెడ్డి



**అనంతపురం :28:** మండలంలోని వివిధ గ్రామాల్లో జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులు బుధవారం ఏపిడి పుల్లారెడ్డి పరిశీలించడం జరిగింది. పుట్లూరు మండల పరిధిలోని తక్కళ్లపల్లి, గూడూరు, తదితర గ్రామాల్లో ఏపీడి పుల్లారెడ్డి పర్యటించి ఉపాధి హామీ కూలీల పని దినాలు, తదితర వసతులను గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలను పనుల ఎండ వేడిమికి గురికాకుండా ఉదయం పూట పనులకు వచ్చి సకాలంలో పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో నరేంద్ర, టెక్నికల్ అసిస్టెంట్లు రామంజి, ఫీల్డ్ అసిస్టెంట్లు చంద్రిక ,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రాయదుర్గంలో 16 ఏళ్ల బాలికను పెళ్లాడిన వృద్ధుడు

### కళ్లు మూసుకున్న అధికారులు

**అనంతపురం : 28** అనంతపురం జిల్లా రాయదుర్గంలో దారుణం చోటు చేసుకుంది 16 ఏళ్ల బాలికను వృద్ధుడు బలవంతంగా పెళ్లిచేసుకున్నాడు.అయితే బాధిత బాలిక అతి కష్టం మీద తప్పించుకుని పోలీసులను ఆశ్రయించింది అయితే పెళ్లిని ఎందుకు ముందే పసిగట్టలేకపోయారో బాధ్యత గల అధికారులే జవాబు చెప్పాల్సి ఉందని జిల్లాలో ఒక్క బాల్య వివాహం కూడా జరగడానికి వీల్లేదని కలెక్టర్ వినోద్ కుమార్ పదేపదే మొత్తుకుంటున్న అధికాలకు చలనం లేదు ఇలా ఇంకెన్ని బాల్య వివాహాలు చూడాల్సి వస్తుందో అర్థం కావడం లేదని ప్రజలు ఇస్తూపోస్తున్నారు

## తణపల్లిలో గంగమ్మ జాతరకు చెవిరెడ్డి సారె సమర్పణ



**తిరుపతి :**తిరుపతి రూరల్ మండలం తణపల్లి గ్రామం లో జరుగుతున్న గంగమ్మ జాతరకు చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి సారెను సమర్పించారు. బుధ వారం తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం నుంచి గంగమ్మ జాతరకు సారెను తీసుకువెళ్లిన ఆయన తణపల్లి గ్రామంలో జాతర నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలోకి వచ్చిన చెవిరెడ్డి సారెకు మహిళలు కర్పూర హారతులు అందించి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం నడివీధి గంగమ్మకు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గంగమ్మ జాతర సందర్భంగా గ్రామంలో ఆలయం వద్దకు వచ్చిన మహిళలు, పెద్దలు అందరినీ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆప్యాయంగా పలుకరిస్తు జాతర మహోత్సవంలో పాలు పంచుకున్నారు. సారె సమర్పించిన వారిలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డితో పాటు వైస్ఎంపీపీ మాదవరెడ్డి, తణపల్లి గ్రామ పంచాయతీ పార్టీ అధ్యక్షుడు విజయ్ సింహ రెడ్డి, పార్టీ నేతలు దశరథ రామిరెడ్డి, హేమంత్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, హరి, సూరి తదితరులు వున్నారు.

## పెరుమాళ్లపల్లి ఉపసర్పంచ్‌కు పరామర్శ



**తిరుపతి రూరల్ :**మండలం పెరు మాళ్లపల్లి పంచాయతీ ఉపసర్పంచ్ వెంకట నారాయణ రెడ్డి బైక్‌లో వెళుతుండగా కిందపడటంతో తీవ్ర గాయాలయ్యాయి. బుధవారం స్విమ్స్ ఆసుపత్రి అత్యవసర విభాగంలో చేరిన ఆయనను జిల్లా వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి పరామర్శించారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించాలని అక్కడి వైద్యులకు విన్నవించారు. ప్రమాదానికి గల కారణాలు కుటుంబీకుల నుంచి తెలుసుకున్న ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మునీశ్వరరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ విద్యార్థి విభాగం నియోజకవర్గం అధ్యక్షులు చెంగల్ రెడ్డిలు వున్నారు.

## మహాత్మ జ్యోతిరావు పూలే ఎంట్రన్స్ పరీక్షలో విజన్ విద్యార్థుల విజయపరంపర.



**యాడికి మే 28** మహాత్మ జ్యోతిరావు పూలే ఎంట్రన్స్ పరీక్షలో నాలుగో తరగతికి చెందిన విద్యార్థులు ఎస్ ఇషానా రెడ్డి నూటికి 91 మార్కులు, డి సిరింతాజ్ నూటికి 91 మార్కులు సాధించి స్టేట్ 11 మరియు 12 ర్యాంకులను సాధించడం జరిగింది. అలాగే వి తేజస్విని 88 మార్కులతో 29వ ర్యాంకును,పి.హరిని 86 మార్కులతో 57వ ర్యాంకును వి దేవేస్ కుమార్ 85 మార్కులతో 77 వ ర్యాంకును,కే కేదార్నాథ్ 85 మార్కులతో 125 ర్యాంకును, వి యోగేష్ లక్కీ 84 మార్కులతో 158 వ ర్యాంకును, సి తేజ ప్రతాప్ 82 మార్కులతో 231 ర్యాంకును సాధించారు.వీరి విజయం పట్ల విజన్ పాఠశాల యాజమాన్యం మరియు తల్లిదండ్రులు వర్షం వ్యక్తం వ్యక్తం చేశారు..

## అగాపే ఆశ్రమంలో నందమూరి తారక రామారావు గారి జయంతి



**యాడికి మే 28** యాడికి మండలం, కమలపాడు రోడ్డు, రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో మాజీ ముఖ్యమంత్రి నటసార్వ భౌముడుకీ"శే" నందమూరి తారక రామారావు గారి 102వ జయంతిని జ్ఞాపకం చేసుకొని అగాపే ఆశ్రమంలోని నిరాశ్రయులకు కడ్డీల నాగేంద్ర, వడ్డే మహేష్, బ్రదర్ రాజు మరియు ఆయన అభిమానులు అన్నదానం ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్ గారు మాట్లాడుతూ, ఈరోజు ఎంతోమంది ఆక లితో అలమటిస్తూ, తినడానికి తిండి లేక, అవస్థలు పడుతున్న వారు ఎంతో మంది ఉన్నారు. అలాంటి అంతర్జాతీయ ఆకలి దినోత్సవ సందర్భంగా కీ"శే" నందమూరి తారక రామారావు జయంతిని జ్ఞాపకం చేసుకొని ఆశ్రమంలో భోజనాలు పెట్టడం మాకెంతో సంతోషకరంగా ఉందన్నారు. ఇందు నిమిత్తమై ఆశ్రమంలోని వారంతా వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఐరాస శాంతి పరిరక్షకుల సేవలు అనన్య సామాన్యం

**(29 మే "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" సందర్భంగా)**

ప్రపంచవ్యాప్తంగా పలు యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలు, పర్యావరణ విపత్తులు వ్యాపించిన సంధి కాలంలో మనం ఉన్నాం. ఇలాంటి సంక్షోభ ప్రాంతాల్లో సామాన్య ప్రజలు పడే బాధలు వర్ణనాతీతం.ప్రమాదకర,ప్రాణాపాయ దుస్థితుల్లో చావు, బతుకుల మధ్య బతుకులు ఈడుస్తున్న పిల్లలు, మహిళలు, సామాన్య ప్రజలను ఆదుకోవడానికి ఐరాస చొరవతో శాంతి పరిరక్షణకు దళాలను (పీస్‌కీపర్స్) ఏర్పాటు చేసి ప్రపంచ నలుమూల సంక్షోభ మంటల్లో చిక్కుకున్న అభాగ్యులను ఆదుకోవడం 29 మే 1948 నుంచి ప్రారంభమైంది. ఈ మహత్తర కార్యక్రమానికి గుర్తుగా ప్రతి ఏట 29 మే రోజున ప్రపంచదేశాలు "అంతర్జాతీయ ఐరాస శాంతి పరిరక్షకుల దినం" లేదా "ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్" పాటించుట ఆనవాయితీగా మారింది. 2025 ఇంటర్నేషనల్ డే ఆఫ్ యూఎన్ పీస్‌కీపర్స్ ఇతివృత్తంగా "శాంతి పరిరక్షకుల భవిష్యత్తు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరిగింది. శాంతి పరిరక్షణ దళాల్లో ఎంపిక చేసిన పౌరులు, మిలటరీ, పోలీసు సిబ్బంది పాల్గొనడం జరుగుతున్నది. ఇప్పటి వరకు ఐరాస దాదాపు 77 శాంతి పరిరక్షణ దళాలను వివిధ సంక్షోభ ప్రాంతాలకు పంపించడా జరిగిందని గమనించాలి.

**శాంతి పరిరక్షకుల త్యాగాలు మరువలేనివి:**

అత్యంత ప్రమాదకర వాతావరణాల్లో ప్రాణాలకు తెగించి అమూల్య సేవలను అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలను గుర్తించడంతో పాటు తమ విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన త్యాగధనులను గుర్తు చేసుకోవడానికి ఈ వేదిక వినియోగపడుతున్నది. నేటికీ 68,000 శాంతి పరిరక్షకులు ప్రపంచవ్యాప్తంగా తమ సేవలను విస్తరించడా జరుగుతోంది. అదే విధంగా ఇప్పటి వరకు దాదాపు 4,400 మంది శాంతి పరిరక్షకుల విధి నిర్వహణలో తమ ప్రాణాలను సహితం కోల్పోయారు. చావు కోరల్లో చిక్కుకొని బిక్కు బిక్కున జీవితాలు గడుపుతున్న అభాగ్యులకు ఆశా దీపాలుగా శాంతి పరిరక్షకులు నిలుస్తున్నారు. లైబేరియా, నమీబియాల నుంచి కాంబోడియా వరకు ఆకలి కోరల్లో చిక్కిన బడుగు జీవులకు ఆపన్నహస్తం అందిస్తున్న శాంతి పరిరక్షకుల సేవలు గాజా, ఉక్రెయిన్ లాంటి యుద్ధ క్షేత్రాలకు చెందిన ప్రజలు/పిల్లలు/మహిళలకు కూడా శాంతి పరిరక్షక దళాలు గొడుగులు పట్టడం చూస్తున్నాం.మన పరిసర పౌర సమాజంలో కూడా ఆకలి కోరల్లో చిక్కి అలమటిస్తున్న అభాగ్యుల ఎందరో ఉన్నారని గమనించి మనం కూడా అవసరార్థులకు చేయూతను ఇవ్వడానికి ప్రయత్నాలు చేద్దాం. కొన ఊపిరిలో ఉన్న జీవచ్ఛవాలకు ఊపిరి పోద్దాం. నిత్యజీవితంలో మనం కూడా శాంతి పరిరక్షకులమని చేతల్లో రుజువు చేసుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఐపిఎల్ సంచలనంగా నిలిచిన 14-ఏండ్ల వైభవ్ సూర్యవంశీ

తాజ్‌పూర్ గ్రామం, సమస్తీపూర్ జిల్లా బీహార్‌కు చెందిన వైభవ్ సూర్యవంశీ 27 జనవరి 2011న జన్మించి తన 13-ఏటనే ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో రంగ ప్రవేశం చేసి, దేశీయ క్రికెట్‌లో బీహార్ తరఫున రంజీ ట్రోఫీలో అతి చిన్న వయస్సులో క్రికెట్ ఆడి, ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపిఎల్)లో రంగ ప్రవేశం చేసి రాజస్థాన్ రాయల్స్ జట్టు సభ్యుడిగా చరిత్ర సృష్టించడా చూస్తున్నాం.ఎడమ చేతి బ్యాటర్‌గా దిగ్గజ బౌలర్లు వేసే బంతులను అవలీలగా బౌండరీలు దాటిస్తూ తన బ్యాటింగ్ సత్తాను చాటుకుంటున్నాడు. నాలుగు ఏండ్లకే బ్యాట్ పట్టిన సూర్యవంశీ తొమ్మిదేళ్లకే సమస్తీపూర్ క్రికెట్ అకాడమీలో చేరి, తండ్రి శిక్షణలో ఓనమాలా నేర్చుకోవడం ప్రారంభించాడు. తదనంతరం ఇండోర్ క్రికెట్ స్టేడియంలో ప్రాక్టీస్ చేయడం మొదలు పెట్టాడు.

**అండర్-19 జట్టులో కౌమార వైభవ్ సూర్యవంశీ:**

12 ఏండ్ల వయస్సులతోనే బీహార్ అండర్-19 జట్టు తరఫున వినూ మంకడ్ ట్రోఫీలో ఆడాడు. 2023లో ఇండియా బి అండర్-19 జట్టు పక్షాన చతుర్ముఖ సీరీస్‌లో ఆడి, ఆరు ఇన్నింగ్స్‌లో 89 జయంతులు ఆడి రెండు హాఫ్ సెంచరీ చేసి 195 పరుగులు తన ఖాతాలో వేసుకున్నాడు. 2024 సెప్టెంబర్‌లో భారత అండర్-19 జట్టులో సభ్యుడిగా ఆస్ట్రేలియా అండర్-19 జట్టుతో ఆడి 58 బంతుల్లో సెంచరీ సాధించి, అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన భారతీయ యోధుడిగా, అంతర్జాత స్థాయిలో 2వ వాడిగా రికార్డు సృష్టించాడు. 2024లో అండర్-19 ఆసియా కప్‌లో ఆడి యూఏఈ ఎదురుగా 46 బంతుల్లో 76 పరుగులు చేశాడు. అదే సీరీస్‌లో సెమీ-ఫైనల్స్‌లో శ్రీలంకకు ఎదురుగా 36 బంతుల్లో 67 పరుగులు చేశాడు.

**ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో సుర్యవంశీ అరంగేట్రం:**

2024 జనవరిలో 12 ఏండ్ల 284 రోజుల వయస్సులో బీహార్ తరఫున రంజీ జట్టుకు ఎంపికై ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో అరంగేట్రం చేసి,4వ భారతీయ అతి చిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. 2024 నవంబర్‌లో తన 13 ఏండ్ల 241 రోజుల వయస్సులో 18వ సీరీస్ టి20 క్రికెట్‌లోకి ప్రవేశించి సయ్యద్? ముష్తాక్ అలీ ట్రోఫీలో,2024- 25లో విజయ్ హజారే ట్రోఫీల్లో బీహారు తరపున ఆడాడు.ఎడమ చేయి ఓపనింగ్ బ్యాటర్‌గా వైభవ్ చూపుతున్న ప్రతిభ అనన్యసామాన్యమే కాదు ఆశ్చర్యకరం కూడా.

**ఐపిఎల్-18 సీరీస్‌లో వైభవ్ అద్భుత రంగ ప్రవేశం:**

ఆట తీరు, ప్రతిభను గుర్తించిన రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్ సూర్యవంశీని 1.1 కోట్లు చెల్లించి ఎంపిక చేసుకోవడం విశేషం. 19 ఏప్రిల్ 2025న రాజస్థాన్ రాయల్స్ జట్టుకు ఎంపికై తొలిసారి ఐపిఎల్‌లో అరంగేట్రం చేస్తూ, లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడి 20 బంతుల్లో 34 పరుగులు చేశాడు. ఆ ఇన్నింగ్స్‌లో అవుటై కన్నీరు పెట్టుకుంటూ పెవిలియన్ దారి పట్టడం చూసిన వారందరినీ కలచివేసింది. 28 ఏప్రిల్ 2025న గుజరాత్ టైటన్స్ ఎదురుగా ఆడి 38 బంతుల్లో 101 పరుగులు చేసి అందరినీ ఆశ్చర్య చకితులను చేశాడు. అతి తక్కువ బంతుల్లో సెంచరీ చేసిన ఐపిఎల్ తొలి భారతీయుడిగా, అంతర్జాతీయ స్థాయిలో రెండవ బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. తర్వాత చెన్నైపై అర్థ శతకం చేసి మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చాడు. ఈ ఐపిఎల్ సీజన్లో 7 మ్యాచ్‌లో ఆడి 252 పరుగులు చేశాడు. 20-ఏండ్ల లోపు అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాటర్‌గా నిలిచాడు. 219 స్ట్రైక్ రేట్‌తో బౌలర్లకు చుక్కలు చూపించాడు. ఐపిఎల్ తొలి బంతికే సిక్సర్ కొట్టాడు మన కౌమార వైభవ్. టి20లో పంజాబీ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 4 సిక్సర్లు, 4 ఫోర్లు కొట్టి 40 పరుగులు చేసిన వాడిగా పేరుగాంచాడు. ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టి రికార్డు నెలకొల్పాడు. జూన్ - జూలై 2025లో ఇంగ్లాండ్‌లో జరిగే 50 ఓవర్ల అండర్-19 జట్టుకు ఎంపికైన వైభవ్ సోషల్ మీడియా సెన్సేషన్‌గా నిలిచిన 14 ఏండ్ల కుర్రాడు, క్రీడాభిమానుల మన్ననలు చూరగొన్నాడు. కౌమార లేత దశలోనే అద్భుత ఆటతీరు, వినయం, ఆట పట్ల ఆరాధనా భావం ప్రదర్శిస్తున్న వైభవ్ సూర్యవంశీ రాబోయే రోజుల్లో మరో సునీల్ గవాస్కర్, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల తర్వాత భారత జట్టులో తన సత్తాను చాటుకుంటూ, దేశ క్రికెట్ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరుకుందాం, వైభవ్ క్రికెట్ జీవితం దివ్యంగా, వైభవంగా కొనసాగాలని ఆశీర్వదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు



**అనంతపురం ప్రతినిధి: 28:**విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు తెలుగువారి కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప చేసిన నాయకుడు, సామాన్యులకు సైతం రాజకీయాలను చేరువ చేసిన మహోన్నత శిఖరం, తెలుగుజ్యాతి ఔనత్యాన్ని దశ దిశల వ్యాప్తి చేసిన ధీరుడు, రెండు రూపాయల కిలో బియ్యం అందించి పేదల ఇంట్లో ఆపద్బాండావుడిల,సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు అన్న నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి ఆనాటి ఢిల్లీ పాలకుల గుండెల్లో దడ పుట్టించిన నాయకుడు అన్న నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భవన్ వద్ద రామారావు విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేసి ఘన నివాళి అర్పించారు అనంతరం ఎమ్మెల్యే కార్యాలయం ప్రజా వేదిక వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పార్టీ జెండా ఎగురవేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు కార్యక్రమంలో కౌన్సిలర్లు అచ్చువల్లి అనిత, పిట్టి వెంకటేషులు, అబ్రహం, మాజీ కౌన్సిలర్లు కృష్ణమోహన్, కోనంకి అమరబిందు, నరసింహులు, అక్కమ్మ ఆలయ కమిటీ చైర్మన్ పద్మావతి, బిక్కి గోవిందప్ప, షామీర్, ఇటుకల రామాంజనేయులు, సునీల్, తలారి సత్తి, ఆకుల రెహమాన్ డిష్ రమణ, జయప్ప, నిర్మల, లక్ష్మీ, వసంత మంజుల, నాగమణి, దొనస్వామి గౌని మంజునాథ రెడ్డి, అన్వర్ భార్గవ్ మహేష్ విజయ్ రామన్న రామాంజనేయులు రమేష్ యాదవ్ ఎరుకల హరి నాగేంద్ర వెంకటేషులు శ్రీరాములు ప్రసాద్ రమేష్ వడ్డే రమేష్ శ్రీనివాసులు వెంకీ నవీన్ పెయింటర్ బాబా నరేష్, మోహన్ ప్రకాష్ పాపన్న రోషన్ తదితరులు పాల్గొన్నారు

# కడప గడపలో అనంత ఆడబిడ్డ ముఖ్యమంత్రి సమక్షంలోజన్మదిన వేడుకలు





**అనంతపురం ప్రతినిధి: 28** మహానాడు వేదికగా శుభాకాం క్షలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఎమ్మెల్యే పరిటాల సునీతకు శుభాకాంక్షలు తెలిపిన వేలాది మంది అభిమానులు శ్రీరామ్ ద్వారా స్వీట్ తినిపించిన ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు.ఎమ్మెల్యేల శుభాకాంక్షల వెల్లువ పరిటాల వారికోడలు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కడపలో మహానాడు జరుగుతున్న నేపథ్యంలో ఆమె రెండు రోజులుగా అక్కడే ఉంటున్నారు. బుధవారం ఎమ్మెల్యే సునీత జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో తరలివచ్చిన అభిమానుల మధ్య జరిగాయి. ముందుగా ఉదయం ఆమె కుమారుడు పరిటాల శ్రీరామ్ కేక్ కట్ చేసి ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఉదయం 7.30 గంటల నుంచి 9.30వరకు విడిది కేంద్రంవద్ద అభిమానుల తాకిడి కనిపించింది. అనంతపురం జిల్లా నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పరిటాల అభిమానులు, టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే సునీతకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఊహించని స్థాయిలో అభిమానులు రావడంతో కాసేపు అదుపు చేయలేని పరిస్థితి వచ్చింది ఎమ్మెల్యే సునీతను కలిసేందుకు పోటీ పడ్డారు. ఆ తర్వాత మహానాడు వేదిక పై ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు ఎమ్మెల్యే సునీత సీఎం ఆశీస్సులు తీసుకున్నారు. స్వీట్ తీసుకుని పరిటాల శ్రీరామ్ చేతుల మీద ఎమ్మెల్యే సునీతకు తినిపించారు. ఈ సన్నివేశాన్ని చూసిన కార్యకర్తలు పెద్ద ఎత్తున ఈలలు కేకలు వేస్తూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మధ్యాహ్నం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని కలిశారు ఆయన ఎమ్మెల్యే సునీతకు ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. మహానాడు వేదికగానే కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు పెమ్మసాని టీడీపీ అధ్యక్షులు పల్లా రాష్ట్ర మంత్రులు అనిత సవిత సంధ్యారాణి, ఆనం భరత్ అచ్చన్నాయుడు సచహర ఎమ్మెల్యేలు ఇతర నాయకులు పెద్ద ఎత్తున కలిసి ఎమ్మెల్యే సునీతకు శుభాకాంక్షలు తెలిపారు ఇంత మంది మధ్యలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు ఇంత పెద్ద కుటుంబాన్ని నాకు అందించిన తన భర్త పరిటాల రవీంద్రకు కృతజ్ఞతలు తెలియజేశారు ఇదే అభిమానం తన బిడ్డ శ్రీరామ్ పై చూపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె ఒకింత ఉద్వేగంగా తన అభిప్రాయాలను పంచుకున్నారు

# గర్భవతులకి ఆరోగ్య పరీక్షలు





**యాడికి మే 28:**యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఈరోజు జిల్లా మలేరియా అధికారి డి. ఓబుల్ సారుగారు ఆదేశాల ప్రకారంప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ల్యాబును తనిఖీ చేయడం జరిగినది రికార్డులు పరిశీలించడం జరిగినది అలాగే యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోకి జ్వరము అని వచ్చిన ప్రతి ఒక్కరికి మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ చికెన్ గునియా మరియు కామెర్లు పరీక్షలు నిర్వహించాలని తెలియజేయడం జరిగినది ల్యాబ్ నందు ల్యాబ్ టెక్నీషియన్ శిరీష కు రికార్డులు సక్రమంగా రాయవలెనని తెలియజేయడం జరిగింది అలాగే యాడికి త్రీ సచివాలయం నందు ఈరోజు యూనివర్సల్ ఇమేజెస్ ప్రోగ్రామ్ నందు అక్కడికి వచ్చినా గర్భవతులకు బాలింతలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత గురించి ఫ్రైడే డ్రై డే గురించి వివరించడం జరిగినది గర్భవతులు తప్పక ప్రాథమిక ఆరోగ్య కేంద్రములకు వచ్చి డాక్టర్ గారితో చెకప్ చేయించుకొని అన్ని రకాల రక్త పరీక్షలు చేయించుకోవాలని తెలియజేయడం జరిగినది తప్పక 108 ద్వారానే ప్రభుత్వ ఆసుపత్రులకు కాన్పులకు వెళ్ళవలెను తెలియజేయడం జరిగినది గర్భవతులకు ఎవరైనాను రక్తం తక్కువ ఉన్నచో ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునకు వచ్చి డాక్టర్ గారితో చెకప్ చేయించుకొని ఐరన్ సుక్రోజ్ ఇంజక్షన్లు వేయించుకోవాలని తెలియజేయడం జరిగినది ఈ కార్యక్రమంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు ఏఎన్ఎం మరియమ్మ ల్యాబ్ టెక్నీషియన్ శిరీష ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

న్యూస్-9
సామాజిక అవసరం....సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## తాడిపత్రి లో నందమూరి తారక రామారావు 102వ ఘనంగా శత జయంతి వేడుకలు





**తాడిపత్రి : 28** తాడపత్రి పట్టణంలో తాడపత్రి శాసనసభ్యులు జెసి అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి తాడిపత్రి నియోజకవర్గ శాసనసభ్యులు జెసి అష్మిత్ రెడ్డి పట్టణంలోని కొత్త మున్సిపల్ మార్కెట్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు.అనంతరం జెసి అష్మిత్ రెడ్డి అభిమానులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు

## ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు



**కర్నూలు జిల్లా :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి జయంతి సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా గారు.

## వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్



**కర్నూలు జిల్లా** కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో పొగాకు కొనుగోలుపై సంబంధిత కంపెనీల ప్రతినిధులు, జిల్లా వ్యవసాయాధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య

## ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్

**కర్నూలు నగరపాలక కమిషనర్**



**కర్నూలు జిల్లా :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి క్రీ.శే. నందమూరి తారక రామారావు నేటి తరానికి ఆదర్శప్రాయుడని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ జయంతి పురస్కరించుకుని నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం గూడు, కూడు, గుడ్డ అందించిన మహోన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. పేదలకు 2 రూపాయలకే బియ్యం, తాలుకా వ్యవస్థ నుండి మండల వ్యవస్థ రూపకల్పన, మహిళలకు సమాన ఆస్తి వాటా హక్కు వంటి గొప్ప సంస్కరణలకు నాంది పలికారని కొనియాడారు. చిన్న గ్రామంలో జన్మించి, దేశంలో ఎంతో ప్రఖ్యాతి పొందారని, చరిత్రలో నిలిచిపోయేలా అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నీరంతా మద్రాసు వెళ్ళకుండా స్థానిక ఆంధ్ర ప్రాంతానికి తాగునీటి అందించేందుకు కృషి చేసిన మహనీయులు ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. రాజకీయ, సినిమా రంగాల్లో తన నైపుణ్యాన్ని ప్రదర్శించారని, క్రమంతప్పకుండా సమయపాలన పాటించేవారని, నేటి సమాజం ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలని కమిషనర్ తెలిపారు.కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ రెడ్డి, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ చుండి ప్రసాద్, ఇంచార్జ్ ఎస్ఈ శేషసాయి, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు రామక్రిష్ణ, స్వర్ణలత, మంజూర్ బాష, సుబ్బన్న,పాల్గొన్నారు

## రైతులకు క్రాప్ లోన్ మంజూరులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలి.:-ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్.

**ఆదోని/మే :- 28** రైతులకు క్రాప్ లోన్లు మంజూరులో ఎటువంటి అవరోధాలు కలగకుండా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులు మరియు బ్యాంకింగ్ రంగ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు సమయానికి క్రాప్ లోన్ల కోసం దరఖాస్తు చేసుకుంటే, వారు అర్హులైతే వెంటనే రుణం మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ విధానాల ప్రకారం



అర్హులైన రైతులకు రుణాలు మంజూరు చేయడంలో ఆలస్యం జరగకుండా చూడాలని, రుణాల మంజూరు చేసే విషయంలో రెవెన్యూ సంబంధించిన అంశాలు సమస్య ఉంటే వాటిని సంబంధించిన తాసిల్దారులతో నివృత్తి చేసుకొని, సమస్యను పరిష్కరించి రుణాలు మంజూరు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని వ్యవసాయ శాఖ అధికారి బాల వర్ధి రాజు, ఎమ్మిగనూరు వ్యవసాయ శాఖ అధికారి ఖాద్రి, ఆదోని కెనరా బ్యాంకు చీఫ్ మేనేజర్ రాజేష్ రాజు మోహన్, డివిజన్లోని తాసిల్దారులు పాల్గొన్నారు.!

## జూన్ 2 తేదీన తహశీల్దార్ కార్యాలయాల దగ్గర ఇంటిస్థలాలు కోసము ధర్నా ను జయప్రధము చేయండి సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పిలుపు

**అనంతపురం :28:**సీపీఐ.నార్పల 6వ మండల మహసభలుసీపీఐమండలకార్యదర్శి గంగాధర.అధ్యక్షతనజరిగిన ఈ మండల మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సిపిఐ జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్సన్ బాబు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పాళ్యమునారాయణస్వామి సింగనమల నియోజకవర్గ కార్యదర్శి టి నారాయణ స్వామి. జిల్లారైతుసంఘముఅధ్యక్షులు డి.చిన్నప్పయాదవ్ హాజరుకావడ ముజరిగింది.ఈ సంధర్భంగా సీపీఐ జిల్లాకార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని సూపర్ సిక్స్ హామీలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జూన్ 2 వతేదీన ఈ అంశాలపై రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్వో కార్యాలయాలవద్ద ధర్నానిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ పేర్కొన్నారు చంద్రబాబు నాయుడు ఎన్నికల మేనిఫెస్టో లో గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, నగర ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇంటి పట్టాలు ఇస్తూ ఇంటి నిర్మాణానికి రూ. 4 లక్షలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇసుక, ఇనుము, సిమెంటు ధరలు పెరగడం వలన ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల ఇవ్వాలని కమ్యూనిస్టు పార్టీ డిమాండ్ చేస్తుందని గ్రామ సచివాలయాల వద్ద ఎమ్మార్వో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద దశలవారీగా ఉద్యమం నడపడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం క్యాబినెట్లో ఇంటి స్థలాల పంపిణీ చేయడానికి అంగీకారం తెలిపిందన్నారు.ఇంతవరకు ఇచ్చిన





దరఖాస్తులను విచారణ చేయలేదన్నారు. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 33 లక్షల మందికి స్థలాలు ఇవ్వడం జరిగిందన్నారు అప్పట్లో ఇంటి నిర్మాణాలు చేపట్టలేదని టిడ్కో ఇంటికి సంబంధించి 80 శాతం పూర్తి అయిందని ప్రభుత్వం సంవత్సరం కాలం గడుస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టలేదన్నారు. టిడ్కో ఇంటి కోసం 25 వేల నుంచి లక్ష రూపాయల వరకు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. వారికి బ్యాంకు నుంచి ఈఎంఐ కట్టాలని ఒత్తిడి వస్తోందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ పథకాలు సంవత్సరం గడుస్తున్న అమలు కాలేదని పింఛన్ రూ. 4000 ఇస్తూ చాలామందికి కోత పెడుతున్నారన్నారని సంవత్సరానికి మూడు సిలిండర్లు అన్నారు కానీ ఒక్క సిలిండర్ కు మాత్రమే సబ్సిడీ వస్తుందన్నారు. తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు 1,500 ప్రతి మహిళకు ఉచిత బస్సు సర్వీస్ రైతు సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు ఇస్తామన్నారు కానీ ఏ ఒక్కటి అమలు కాలేదు ఈ విషయాలపై రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాలు నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుఇచ్చిందని అనంత జిల్లాలో పెద్ద ఎత్తున ధర్నా కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈమహసభలకు,పుట్లూరుమండలకార్యదర్శి,పెద్దయ్య,శింగనమలమండల కార్యదర్శి,మధుయాదవ్, నార్పల మండలసహయ కార్యదర్శులు చాపలరామాంజిసుధాకర్ లలితమ్మ,పెదపెద్దయ్య, నాగరాజు పెద్దక్కఉమాపతి యంగప్ప చంద్ర,అల్తాఫ్ ,అంజినేయులు రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.నార్పల నూతన మండల కమిటి సీపీఐ మండలకార్యదర్శి. గంగాధర,మండలసహయకార్యదర్శులుచాపలరామాంజి,సుధాకర,9మంది మండలకార్యవర్గసభ్యులు, 15మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడముజరిగింది.

## మహానాడు సందర్భంగా గువ్వల చెరువులో లక్ష మందికి భోజన ఏర్పాట్లు

**భోజన ఏర్పాట్లను పరిశీలించిన టిడిపి నాయకులు**

**డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి**

**రామాపురం, మే 28:**కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమం సందర్భంగా ఈనెల 29వ తేదీ రాయ చోటి మీదుగా వచ్చే టిడిపి నాయకులు, కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులకు భోజన వసతి ఏర్పాట్లు చేయడం జరుగు తుందని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డి లు పేర్కొన్నారు.బుధవారం గువ్వలచెరువు నందు ఏర్పాటు చేసే భోధన వసతులను, వాహన పార్కింగ్ స్థలాన్ని టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి, మౌర్యా రెడ్డి, నిచ్చల్ నాగిరెడ్డిలు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కడప



పట్టణంలో మొట్టమొదటిసారిగా నిర్వహించే మహానాడు కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. మహానాడు కార్యక్రమానికి రాయచోటి మీదుగా వచ్చే టిడిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులు దాదాపు లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వాహనాలలో వచ్చే వారికి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ప్రత్యేక వాహన పార్కింగ్ స్థలం కేటాయించడం జరిగిందన్నారు.ప్రతి ఒక్కరూ గువ్వల చెరువు నందు భోజనం చేసి మహానాడు కార్యక్రమానికి హాజరు కావాలన్నారు.ఈనెల 29వ తేదీ చివరి రోజు నిర్వహించే మహానాడు కార్యక్రమానికి రాయచోటి ప్రాంతం నుంచి పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## నేడు మాతంగా మహాపీఠ ఆవిర్భావన కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లె మే 28** లక్కిరెడ్డిపల్లె మండలం లో వేంపల్లి మార్గమధ్యమంలోనిదొరుచెరువు వద్ద నూతనంగా ఏర్పాటు కానున్న మాతంగ మహాపీఠ ఆవిర్భావన కార్యక్రమాన్ని మాతంగా నందగిరి స్వామీజీ మాతంగ మహాపీఠాధిపతి, అన్నమయ్య జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు మధ్యరేవుల సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ కాలాడి జనార్ధన్ రెడ్డితో కలిసి బుధవారం అన్నమయ్య ఆర్డీవో శ్రీనివాసులు, డి.ఎస్.పి కృష్ణమోహన్ లు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి అనగానీ సత్యప్రసాద్, తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, కేంద్ర మంత్రులు మురుగన్, కేంద్ర మాజీ మంత్రి మునియప్ప, ఏపీ రాష్ట్ర మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తోపాటు పలు రాష్ట్రాలకు చెందిన మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు మాతంగ మహాపీఠాధిపతి



ధర్మాధికారి ,అన్నమయ్య జిల్లా బిజెబి మాజీ అధ్యక్షులు ఏ . వీ.సుబ్బారెడ్డి పేర్కొన్నారు . ఈ మహా యజ్ఞం కార్యక్రమంలో 108 మంది నూతన జంటలు 108 హోమము లో పాల్గొనే దుకు వీలుగా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తా ఉన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చే భక్తాదుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి దాతల సహకారంతో ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు.ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీస్ సిబ్బందితో పాటు స్వయంసేవక్ లను వాలంటీర్లుగా ఏర్పాటు చేసుంకోవాలనిడి . ఎస్ . పి , సిఐవెంకటకొండారెడ్డిలు తెలియజేశారు.

## మడకశిర ఎమ్మెల్యే వాల్మీకి బోయల పై చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

**అనంతపురం : 28** మొన్నటి రోజున మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు వాల్మీకి బోయల ఆత్మగౌరవాన్ని, ఆత్మాభి మానాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లాడడంతో ఆ మాటలు వెనక్కి తీసుకోవాలని రుద్రంపేటలో వాల్మీకి భవన్లో ఉమ్మడి అనంతపురం జిల్లా వాల్మీకి నాయకులు తమ యొక్క వ్యతిరే కతను తెలియజేశారు.ఈ సందర్భంగా బహుజన యువసేన రాష్ట్ర అధ్యక్షులు చంద్ర హరి మాట్లాడుతూ శాసనసభ్యులు అయ్యుండి కూడా కుల ప్రస్తావన ఎలా తీసుకొస్తారని మీరు మడకశిరలో గెలిచింది రిజర్వేషన్ ద్వారా అనే విషయం గుర్తుంచుకోవాలని వాల్మీకి నాయకులందరూ ఎక్కువ జనాభా ఉన్నారని అందువల్లనే వాల్మీకుల ఓట్ల శాతం ప్రకారం ఎమ్మెల్యేలు ఎంపీలు అయ్యారని మాజీ ఎంపీ తలారి రంగయ్య గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడానికి ఈ వ్యాఖ్యలు రంగయ్య



ను కాదు రాష్ట్ర వాల్మీకులు అందరికీ వర్తించేలా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.ఉమ్మడి ఐక్య వాల్మీ కులందరూ వ్యతిరేకత వ్యక్తం చేస్తూ రాజకీయాల గురించి మాట్లాడుకోండి తప్పులేదు కానీ వాల్మీకికుల ప్రస్తావన తీసుకు రావడం వాల్మీకుల మనోభావాల ను దెబ్బతీయడమేనని వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవా లని లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు తెరతీయాల్సి వస్తుందని ఆంధ్రప్రదేశ్ వాల్మీకులు తరఫున డిమాండ్ చేశామన్నారు ఈ కార్యక్రమంలో బోయ సాంబశివ రేనాటి శ్రీనివాసులు కుంటిమద్ది రమేష్ పేరూరు మోహన తిప్పయ్య గుత్తి చంద్ర మోపూరి ఈశ్వర్ గంగవరం శశి విజయ్ నారాయణస్వామి రవితేజ తదితరులు పాల్గొన్నారు

## సూర్య, కేతువుల కలయికతో వీరు నక్కతోక తొక్కుతున్నారు!

వేద జ్యోతిష్య శాస్త్రంలో 9 గ్రహాలు ద్వాదశ రాశులలో సంచారం చేస్తూ ఉంటాయి. ప్రతి గ్రహం నిర్దిష్ట కాలంలో ఒక రాశి నుంచి మరొక రాశిలోకి సంచారం చేస్తుంది. గ్రహాలు సంచారం చేస్తున్న క్రమంలో వివిధ రాశులలో ఇతర గ్రహాలతో కలిసి అనేక యోగాలను ఏర్పరుస్తాయి. సింహరాశిలో కేతువు తిరోగమన దిశలో సంచారం చేస్తున్నాడు.సింహరాశిలో సూర్య కేతువుల కలయిక ఆగస్టు మాసంలో సింహరాశిలో గ్రహాల రాజు సూర్యుడు, సింహరాశిలో సంచరించే కేతువుతో సంయోగం చెందుతాడు. ఈ సంయోగం కొన్ని రాశుల వారికి శుభ ఫలితాలను మరికొన్ని రాశుల వారికి అశుభ ఫలితాలను ఇస్తుంది. ఇక సూర్య కేతువుల కలయిక కారణంగా శుభ ఫలితాలను పొందే రాశులు ఏమిటో తెలుసుకుందాంసింహరాశి సూర్య, కేతువుల కలయిక సింహరాశిలో జరుగుతున్న కారణంగా సింహరాశి జాతకులకు అన్ని విధాలా కలిసివస్తుంది. ఈ సమయంలో సింహ రాశి వారు శుభ ఫలితాలను పొందుతారు. అవివాహితులకు వివాహం జరుగుతుంది. సింహరాశి వారి ఆత్మవిశ్వాసం ఈ సమయంలో పెరుగుతుంది. జీవిత భాగస్వామి మద్దతు లభిస్తుంది. ఏ పని చేసినా విజయం వరిస్తుంది.తులారాశి సూర్యుడు మరియు కేతువు సింహరాశిలో సంయోగం జరుపుతున్న వేళ తుల రాశి జాతకులకు అదృష్టం కలిసి వస్తుంది. తులారాశి జాతకులు ఈ సమయంలో నూతన ఆదాయ మార్గాలను కనుగొంటారు. వీరికి ఈ సమయంలో ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయి. వ్యాపారులకు లాభాలు వస్తాయి. ఆర్థిక సమస్యలు తీరుతాయి. ఈ సమయంలో పనులు సానుకూలంగా పూర్తవుతాయి. ఉద్యోగాలు చేసేవారికి పురోగతి ఉంటుంది.మకర రాశి మకర రాశి జాతకులకు సూర్య కేతువుల కలయిక సానుకూల ప్రయోజనాలను ఇస్తుంది. సూర్య కేతువుల కలయిక కారణంగా మకర రాశి జాతకులకు విద్యార్థులకు చాలా బాగుంటుంది. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అనుకూలమైన ఫలితాలు వస్తాయి. వ్యాపారాలను విస్తరణ చేసే అవకాశం ఉంది. ఉద్యోగాలు చేసే వారికి మంచి ప్రయోజనాలు కలుగుతాయి పదోన్నతులు వచ్చే అవకాశం ఉంది.



## ముంబయి జట్టులోకి బెయిర్ స్టో

025 ఐపీఎల్ ప్లేఆఫ్స మ్యాచ్?లపై క్లారిటీ వచ్చేసింది. క్వాలిఫయర్? 1లో పంజాబ్- ఆర్సీబీ, ఎలిమినేటర్? మ్యాచ్?లో గుజరాత్- ముంబయి తలపడనున్నాయి. నాలుగు జట్లు ఛాంపియన్?గా నిలవడమే లక్ష్యంగా ప్లేఆఫ్స? బరిలో దిగనున్నాయి. ఈ నేపథ్యంలో ముంబయి ఇండియన్స్?కు కాస్త ఊరటనిచ్చే వార్త.ప్లేఆఫ్స పోరు?లో ముంబయి జట్టులో టీ20 స్టార్ ప్లేయర్ బరిలో దిగనున్నాడు. ఆల్?రౌండర్? విల్ జాక్స? స్థానాన్ని ఇంగ్లాండ్ ప్లేయర్ బెయిర్ స్టో భర్తీ చేయనున్నాడు. ఇప్పటికే ముంబయి క్యాంప్?లో చేరిన బెయిర్ స్టో, నెట్స్?లో తీవ్రంగా ప్రాక్టీస్ చేస్తున్నాడు. దీనికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు ముంబయి తమ సోషల్ మీడియా అకౌంట్?లో పోస్ట్ చేసింది. మే 30న గుజరాత్?తో జరగనున్న ఎలిమినేటర్ మ్యాచ్?లో బెయిర్ స్టో బరిలో దిగడం పక్కా! ఇది ముంబయికి కలిసొచ్చే అంశం. దీంతో ముంబయి ఫ్యాన్స్? ఫుల్ ఖుషి అవుతున్నారు.సీనియర్ బ్యాటర్ రోహిత్ శర్మతో కలిసి బెయిర్ స్టో ఓపెనింగ్ చేసే ఛాన్స్ ఉంది. తొలి బంతి నుంచే హిట్టింగ్ ప్రారంభించే రోహిత్?తో బెయిర్ స్టో జతకట్టనుండడం అభిమానుల్లో అంచనాలు పెంచేస్తోంది. అటు రోహిత్- ఇటు బెయిర్ స్టో ధనాధన్ ఇన్నింగ్స్?తో జట్టుకు మంచి ఆరంభం ఇవ్వాలని ముంబయి ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. కాగా, గతేడాది జరిగిన మెగా వేలంలో బెయిర్? స్టో అన్?సోల్డ్?గా మిగిలి పోయాడు. వేలంలో అతడిని ఏ ఫ్రాంచైజీ కొనుగోలు చేయలేదు. తాజాగా ఈ టోర్నీలో ఆడే ఛాన్స్ దక్కింది. విల్ జాక్స్?కు రిప్లేస్?మెంట్?గా ముంబయి బెయిర్ స్టోను తీసుకుంది. అతడు రూ. 5.25 కోట్లకు ముంబయి జట్టుతో చేరాడు.కాగా, ముల్లాన్?పుర్ వేదికగా మే 30న గుజరాత్- ముంబయి మధ్య ఎలిమినేటర్ మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన జట్టు క్వాలిఫయర్ 2కు అర్హత సాధిస్తుంది. ఓడిన టీమ్ టోర్నీ నుంచి ఎలిమినేట్ అవుతుంది.

## కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తా...

**● లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్**

లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషభ్ పంత్ ఈ సీజన్‌లో పెద్దగా ఆకట్టుకోలేదు. తాజాగా బెంగళూరుతో మ్యాచ్‌లో సెంచరీ మినహా, పంత్? చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఆడలేదు. భారీ అంచనాలతో దిగిన పంత్ 14 మ్యాచ్?ల్లో 24.45 సగటుతో కేవలం 269 పరుగులే చేసి, అభిమానులను తీవ్ర నిరాశ పర్చాడు. ఇక లఖ్‌నవూ మ్యాచ్‌లు ముగిశాయి. వచ్చే నెలలో టీమ్ఇండియా ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. ఈ నేపథ్యంలో రిషభ్ పంత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించడం మానేస్తానని అన్నాడు. కాస్త బ్రేక్ తీసుకొని, ఇంగ్లాండ్?తో ఐదు టెస్టుల సిరీస్? కోసం మళ్లీ ప్రాక్టీస్ మొదలు పెడతానని చెప్పాడు. కాగా, ఈ సిరీస్?కు బీసీసీఐ ఇటీవల భారత జట్టును ప్రకటించింది. ఈ జట్టుకు శుభ్?మన్ గిల్ కెప్టెన్?, పంత్ వైస్ కెప్టెన్?గా ఎంపికయ్యాడు. ఈ సిరీస్ జూన్ 13 నుంచి ఆగస్టు 04 వరకు జరగనుంది.'ఐపీఎల్ టోర్నీ త్వరలోనే ముగుస్తుంది. ఆ తర్వాత టీమ్ఇండియా, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో నేను కొన్ని రోజులు క్రికెట్ గురించి ఆలోచించను. ఆ తర్వాత ఇంగ్లాండ్ టెస్టు సిరీస్?కు ప్రిపేర్ అవుతాను. ప్రతి మ్యాచ్‌లోనూ బాగా ఆడాలనే అనుకుంటాను. కానీ, అన్నిసార్లు మనం అనుకున్నట్లు జరగదు. బెంగళూరుతో మ్యాచ్‌లో నాకు మంచి ప్రారంభం దక్కింది. దీన్ని భారీ ఇన్నింగ్స్?గా మార్చాలి అనుకున్నా. నేను ఇప్పటికీ ఉత్తమ ప్లేయర్ల నుంచి నేర్చుకుంటూనే ఉంటున్నాను' అని పంత్ ఆర్సీబీ మ్యాచ్ అనంతరం మాట్లాడాడు.ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్). రిషభ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, శార్దూల్ ఠాకూర్, జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ప్రసిధ్ కృష్ణ, ఆకాశ్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్‌దీప్ యాదవ్



## ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలు



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) జట్టు ఐపీఎల్ 2025 ప్లేఆఫ్స్‌కు దూసుకెళ్లింది. ఈ సీజన్‌లో అద్భుతమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచి, క్వాలిఫైయర్ 1 ఆడేందుకు అర్హత సాధించింది. ఆర్‌సీబీ చరిత్రను పరిశీలిస్తే, ప్రతిసారి పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచిన సందర్భంలో ఫైనల్‌కు చేరుకుంది. ఇది ఆర్‌సీబీ అభిమానుల్లో కొత్త ఆశలను రేకెత్తిస్తోంది.ఆర్‌సీబీ ఐపీఎల్ చరిత్రలో మూడుసార్లు (2009, 2011, 2016) ఫైనల్‌కు చేరుకుంది. ఈ మూడు సందర్భాల్లోనూ లీగ్ దశలో పాయింట్ల పట్టికలో టాప్ 2లో నిలిచింది. ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, డెక్కన్ ఛార్జర్స్ (అప్పటి హైదరాబాద్ ఫ్రాంచైజీ)తో ఫైనల్‌లో తలపడింది. 2011 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో అగ్రస్థానంలో నిలిచి, చెన్నై సూపర్ కింగ్స్ తో ఫైనల్‌లో ఆడింది. 2016 సీజన్: ఆర్‌సీబీ లీగ్ దశలో రెండవ స్థానంలో నిలిచి, సన్‌రైజర్స్ హైదరాబాద్ తో ఫైనల్‌లో పోటీపడింది.ఈ మూడు సందర్భాల్లోనూ ఆర్‌సీబీ టైటిల్ గెలవలేకపోయినా, ఫైనల్‌కు చేరుకుంది. ఈసారి కూడా టాప్ 2లో నిలవడంతో, ఆర్‌సీబీ ఫైనల్‌కు చేరుకుంటుందనే అంచనాలు బలంగా ఉన్నాయి.ఆర్‌సీబీ ఇప్పుడు పంజాబ్ కింగ్స్ తో క్వాలిఫైయర్ 1 మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే ఆర్‌సీబీ నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. ఒకవేళ ఓడినా, క్వాలిఫైయర్ 2లో ఎలిమినేటర్ విజేతతో మరో అవకాశం లభిస్తుంది. ఆర్‌సీబీ అభిమానులు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ట్రోఫీ ఈసారి దక్కుతుందేమో చూడాలి.


## 58 మందిలో వైభవ్ సూర్యవంశీదే అగ్రస్థానం



ఐపీఎల్ 2025 సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ సంచలన ప్రదర్శనతో క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరిచాడు. కేవలం 14 ఏళ్ల వయసులో గుజరాత్ టైటాన్స్ తో జరిగిన మ్యాచ్‌లో అతను చేసిన శతకం ఎన్నో రికార్డులను బద్దలు కొట్టింది. ముఖ్యంగా, తన శతకంలో అతను బౌండరీల ద్వారా సాధించిన పరుగుల శాతం ప్రపంచంలోనే అత్యధికంగా నిలిచి, 58 మంది సెంచరీ హీరోల జాబితాలో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో వైభవ్ సూర్యవంశీ కేవలం 38 బంతుల్లో 101 పరుగులు (7 ఫోర్లు, 11 సిక్సర్లతో) సాధించి, ఆర్ఆర్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. అతని ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో 94 పరుగులు కేవలం బౌండరీల ద్వారానే రావడం విశేషం. అంటే, తన శతకంలో 93% పరుగులు బౌండరీల ద్వారానే సాధించాడు. ఇది ఐపీఎల్ చరిత్రలో ఏ బ్యాట్స్‌మెన్ సెంచరీలోనైనా బౌండరీల ద్వారా సాధించిన అత్యధిక పరుగుల శాతంగా మారింది.ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు 58 మంది బ్యాట్స్‌మెన్ సెంచరీలు సాధించారు. ఈ 58 మందిలో వైభవ్ సూర్యవంశీ తన శతకంలో అత్యధిక బౌండరీ పర్సంటేజీతో అగ్రస్థానంలో నిలిచాడు. ఈ రికార్డును సాధించడం ద్వారా అతను తన సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ రికార్డును బద్దలు కొట్టాడు.

## లక్నో చెత్త రికార్డు నమోదు

ఐపీఎల్ 2025 చివరి లీగ్ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు ఆర్సీబీ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. 227 పరుగులు చేసినప్పటికీ రిషబ్ పంత్ కెప్టెన్సీలోని లక్నో జట్టు ఈ దారుణమైన ఓటమిని చవిచూసింది. ఈ క్రమంలో లక్నో జట్టు బౌలింగ్ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఐపీఎల్ చరిత్రలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇంత పెద్ద లక్ష్యాన్ని ఛేదించడం ఇదే తొలిసారి. అదే సమయంలో ఈ మ్యాచ్‌లో ఓటమి తర్వాత ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్స్ జట్టు పేరు మీద చెత్త రికార్డు నమోదైంది.ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ ముందుగా బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 227 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో రిషబ్ పంత్ 118 పరుగులతో అజేయంగా నిలిచాడు. అయినప్పటికీ లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లు ఈ భారీ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయారు. ఆర్సీబీ 18.4 ఓవర్లలోనే ఈ భారీ లక్ష్యాన్ని ఛేదించింది. ఈ మ్యాచ్‌లో గెలిచి ఆర్సీబీ క్వాలిఫయర్-1కి చేరుకుంది. అదే సమయంలో ఈ సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్ మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసింది. ఆ మూడు సార్లు కూడా లక్నో జట్టు ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది. ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో మూడు సార్లు 200 కంటే ఎక్కువ స్కోరు చేసిన తర్వాత కూడా ఓడిపోయిన మొదటి జట్టుగా లక్నో సూపర్ జెయింట్స్ నిలిచింది. ఈ సీజన్ లో ముందుగా మార్చి 24న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుపై లక్నో 209 పరుగులు చేసింది. కానీ లక్నో జట్టు ఆ లక్ష్యాన్ని కాపాడుకోలేకపోయింది. ఢిల్లీ ఆ మ్యాచ్‌లో విజయం సాధించింది. దీని తర్వాత రెండోసారి లక్నో సూపర్ జెయింట్స్ సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుపై 205 పరుగులు చేసింది. ఈ మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేసిన కెప్టెన్ రిషబ్ పంత్ తన ఐపీఎల్ కెరీర్‌లో రెండో సెంచరీని సాధించాడు. ఐపీఎల్‌లో ఈ అద్భుతమైన సెంచరీని రిషబ్ పంత్ ఏడేళ్ల తర్వాత చేశాడు.



## టికెట్ల కోసం హెచ్‌సీఏ సెక్రటరీ బెదిరింపులు


**● హెచ్ సీఏ వర్సెస్ సన్ రైజర్స్ వివాదం..**

**● అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తి**

సన్ రైజర్స్ హైదరాబాద్, హెచ్ సీఏ జట్ల మధ్య జరిగిన వివాదం మరో మలుపు తిరిగింది. ఈ వివాదంపై తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విజిలెన్స్ విచారణలో విస్తుపోయే నిజాలు తెలిశాయి. హెచ్‌సీఏ అక్రమాలపై సంచలన విషయాలు బయటపడ్డాయని సమాచారం. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ అక్రమాలపై విజిలెన్స్ విచారణ పూర్తయిందని, ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి పంపినట్లు తెలుస్తోంది. ఐపీఎల్ అదనపు టికెట్ల కేటాయింపు వ్యవహారంలో విచారణ జరిగిన విషయం తెలిసిందే. హెచ్‌సీఏ సెక్రటరీ జగన్మోహన్ రావు సన్ రైజర్స్ ఫ్రాంచైజీ పై ఒత్తిడి తీసుకొని వచ్చినట్లు నిర్ధారణ అయినట్లు తెలుస్తోంది. టికెట్ల కోసం ఎస్ఆర్‌హెచ్ యజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేసినట్లు సమాచారం. నిజానికి ఇప్పటికే ప్రతి మ్యాచ్ కు సంబంధించి పది శాతం టికెట్లను ఎస్ఆర్‌హెచ్ ఫ్రీగా ఇస్తోంది. మరో 10 శాతం టికెట్లు కావాలని యాజమాన్యంపై సెక్రటరీ ఒత్తిడి తెచ్చినట్లు ఎస్ఆర్‌హెచ్ ఆరోపించింది.. ఇక నిబంధనలకు మించి ఫ్రీగా 10 శాతం టికెట్లు అదనంగా ఇచ్చే ప్రసక్తి లేదని ఎస్ఆర్‌హెచ్ యజమాన్యం తేల్చి చెప్పగా, ఓపెన్ మార్కెట్లో కొనుగోలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని జగన్మోహన్ రావు డిమాండ్ చేశారని తెలుస్తోంది. హెచ్‌సీఏ ద్వారా రిక్వెస్ట్ పెడితే టికెట్లు ఇచ్చేందుకు ఒప్పుకుందని తెలుస్తోంది. తనకు వ్యక్తిగతంగా 10% టికెట్లు కావాలని జగన్మోహన్ డిమాండ్ చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఎస్ఆర్‌హెచ్ టికెట్లు ఇవ్వకపోవడంతో మ్యాచ్‌ల సందర్భంగా ఫ్రాంచైజీని సెక్రటరీ.. ఇబ్బందుల గురిచేశారు . లక్నో మ్యాచ్ సందర్భంగా వీఐపీ గ్యాలరీలకు తాళాలు కూడా వేశారు. ఎస్ఆర్‌హెచ్‌ను హెచ్ సీఏ పెద్దలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నట్లుగా విజిలెన్స్ నివేదికలో నిర్ధారణ అయింది. కాగా.. హెచ్‌సీఏపై చర్యలకు విజిలెన్స్ ఆదేశించగా, తాజాగా విచారణ పూర్తయి, నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. పాసుల విషయంలో హెచ్ సీఏ ఇబ్బందులు పెడుతున్నట్లు ఫ్రాంచైజీ వర్గాలు ఆరోపణలు చేశాయి. ఇందుకు సంబంధించిన ఒక మెయిల్ కూడా బహిర్గతమైంది. అలాగే, పాసుల కోసం హెచ్?సీఏ తమను బెదిరింపులకు గురి చేసిందని %ూ=న% యాజమాన్యం సంచలన ఆరోపించింది. పాసులు ఇవ్వకపోతే స్టేడియంలోని కొన్ని బాక్సులకు తాళాలు వేసి ఇబ్బందులు పెట్టారని పేర్కొంది..

# స్పిరిట్ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడం సరైనదేనా

## సందీప్ వంగా ఎందుకింతగా రియాక్ట్ అయ్యారు



అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ స్టార్ డైరెక్టర్ అనిపించుకున్న సందీప్ రెడ్డి వంగా అనూహ్యంగా వార్తల్లోకి వచ్చాడు. నిజానికి స్పిరిట్ సినిమా నుంచి దీపికా తప్పుకుందనే వార్త ముందు వెలుగులోకి వచ్చింది. దానికి దీపికా పెట్టిన కొన్ని కండిషన్స్ కారణమని కూడా అన్నారు. దీపికా పెట్టిన కండిషన్స్ నచ్చకపోవడంతో ఆమెను ప్రాజెక్టు నుంచి తప్పోమని కోరారని, దాంతో ఆమె వెళ్లిపోయిందని బయటకు తెలిసింది. అంతేకాదు, అనిమల్ సినిమాలో సెకండ్ హీరోయిన్ లాంటి పాత్రలో బోల్డ్ క్యారెక్టర్‌లో నటించిన తృప్తి డిమ్రి స్పిరిట్‌లో హీరోయిన్ అంటూ సందీప్ రెడ్డి ప్రకటించాడు. అయితే అనూహ్యంగా ఈ వార్తలు వచ్చిన తర్వాత బాలీవుడ్‌లో స్పిరిట్ ఒక ఏ రేటెడ్ సినిమా అని, ఎక్కువగా బోల్డ్ సీన్స్, లిప్ లాక్‌లు ఉండడంతోనే దీపికా నటించలేనని బయటకు వచ్చిందని బాలీవుడ్ మీడియా పోర్టల్స్‌లో ప్రచారం మొదలైంది. దీంతో ఈ విషయం మీద ఫైర్ అవుతూ సందీప్ రెడ్డి ట్వీట్ చేశాడు. సినిమా కథ చెప్పి మిమ్మల్ని సినిమాలోకి ఆహ్వానించినప్పుడే ఒక సైన్ చేయని నాన్ డిస్‌క్లోజర్ అగ్రిమెంట్‌లోకి మీరు అడుగుపెట్టినట్లే, కానీ మీరు ఒక యంగ్ యాక్టర్‌ని నాశనం చేయాలనే ఉద్దేశంతో ఆ సినిమా కథ బయటికి చెప్తున్నారని తెలిసింది. అక్కడే మీ క్యారెక్టర్ ఏంటో బయటపడుతుంది. ఇంకా ఈ ఫేక్ ఫెమినిజం ముసుగుతో ఏం చేయాలనుకుంటున్నారు? సరే, ఈసారి కథ మొత్తం చెప్పండి, నాకు ఏమీ ఫరక్ పడదు అంటూ ఆయన రాసుకొచ్చాడు. అయితే నిజానికి దీపికా పడుకోనే గతంలో ఎప్పుడూ వివాదాల జోలికి వెళ్లలేదు. ఆమె పలువురు హీరోలతో డేటింగ్ చేస్తుందనే వార్తలు వచ్చినా సరే, వాటిని ఖండించలేదు సరికదా, తర్వాత ఒక స్టార్ హీరోని వివాహం చేసుకొని రిలేషన్‌లోకి అడుగు పెట్టింది. ఆమెను వెనకేసుకొస్తూ ఇప్పుడు బాలీవుడ్‌లో ఆర్టికల్స్ రావడంతో దాన్ని పిఆర్ స్టంట్ అంటూ సందీప్ రెడ్డి వంగాతో సహా చాలామంది అభివర్ణిస్తున్నారు. అయితే ఇక్కడ తప్పు ఎవరిది అనే ప్రస్తావన వస్తే, ఎవరిదీ అని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చిన వారు ఎవరూ సినిమా మీద ఇలాంటి విషపు ప్రచారాలు చేయించలేదు. తనకంటూ ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న సందీప్ రెడ్డి వంగా ఇమేజ్ మరికొంత డామేజ్ అయ్యే అవకాశం ఉంటుంది.

# తదుపరి సినిమాలపై మహేశ్ టీమ్ ఫోకస్




## • పలువురు దర్శకులను లైన్‌లో పెట్టినట్లు టాక్

గుంటూరు కారం సినిమా తర్వాత మహేష్ బాబు ప్రస్తుతం రాజమౌళి దర్శకత్వంలో సినిమా చేస్తున్నారు. ఇప్పటికీ ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేయలేదు. ప్రస్తుతానికి పలు షెడ్యూల్స్ పూర్తి చేసుకున్న ఈ సినిమాకి సమ్మర్ బ్రేక్ ఇచ్చారు. ఎప్పటిలాగే మహేష్ బాబు వెకేషన్‌కి వెళ్లిపోయాడు. ఆయన తిరిగి వచ్చిన తర్వాత మళ్లీ షెడ్యూల్ ప్రారంభం అయ్యే అవకాశం ఉంది. అయితే ఈ సినిమా షూటింగ్ ఎప్పుడు పూర్తవుతుంది, సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుంది అనే విషయం మీద ఎవరికీ క్లారిటీ–లేదు. అయినప్పటికీ ఈ సినిమా పూర్తయిన తర్వాత మహేష్ బాబు ఎవరితో సినిమా చేయాలనే విషయం మీద ఆయన టీం ప్లానింగ్ రెడీ చేస్తోంది. నిజానికి ఈ సినిమా పూర్తి అయిన వెంటనే ఆయన ముగ్గురు దర్శకులను లైన్‌లో పెట్టారు. ముందుగా సందీప్ రెడ్డి డైరెక్షన్‌లో ఒక సినిమా చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు– చెబుతున్నారు. ఒకవేళ అప్పటికే సందీప్ రెడ్డి సిద్ధంగా లేకపోతే, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సినిమా సిద్ధం చేసే పనిలో ఉన్నారు. ఎందుకంటే కల్కి సినిమా తర్వాత ఆ సినిమా బాగా నచ్చడంతో మహేష్ బాబు స్వయంగా ఆయనతో సినిమా చేయడానికి ఆసక్తి చూపాడు. వైజయంతి మూవీస్‌తో అనుబంధం కారణంగా నాగ్ అశ్విన్ కూడా మహేష్ తో సినిమా చేయడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. అయితే ఆ సమయానికి ఆయన కూడా అందుబాటులో లేకపోతే.. అప్పుడు బుచ్చిబాబు డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశం ఉంది. ప్రస్తుతానికి బుచ్చిబాబు రామ్ చరణ్ హీరోగా 'పెద్ది' అనే సినిమా చేస్తున్నాడు. అయితే మహేష్ కోసం తాను ఇప్పటికే స్క్రిప్ట్ సిద్ధం చేసుకుంటు–న్నానని గతంలో కూడా ఆయన వెల్లడించారు. కాబట్టి రాజమౌళి సినిమా తర్వాత వెంటనే ఈ ముగ్గురిలో ఎవరో ఒకరితో ఒక సినిమా ప్లాన్ చేసే అవకాశం ఉంది.

# రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ



గుంటూరు కారం' సినిమా తర్వాత త్రివిక్రమ్ ఎవరితో సినిమా చేస్తాడు అనే విషయం మీద చాలా చర్చలు జరిగాయి. మొదట ఈ మాటల మాంత్రికుడు అల్లు అర్జున్‌కి కథ చెప్పాడు, దాదాపుగా అది ఫిక్స్ అయిపోయింది అనుకున్న తరుణంలో, అల్లు అర్జున్‌కి, కథ నచ్చకపోవడంతో ఆయన అట్లీతో సినిమా చేసేందుకు వెళ్లారు. ఇప్పుడు త్రివిక్రమ్ ఇతర హీరోలతో సినిమాలు చేసేందుకు ప్లానింగ్ చేసి, చివరికి వెంకటేష్ హీరోగా ఒక సినిమా ఫైనల్ చేశారు. ఇందులో హీరోయిన్‌గా రుక్మిని వసంత్ ని కూడా ఫిక్స్ చేశాడు. అయితే ఇప్పుడు ఈ మూవీకి సంబంధించిన మరో షాకింగ్ న్యూస్ వైరల్ అవుతుంది. ఈ సినిమాలో ఒక కీలక పాత్ర కోసం రామ్ చరణ్‌ను సంప్రదించగా, ఆ పాత్రలో నటించేందుకు చరణ్ కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇక త్వరలోనే ఆ సినిమా పట్టాలెక్కనున్నది. ఇక ఇప్పుడు మరో వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దాని ప్రకారం రామ్ చరణ్ తర్వాత సినిమా కూడా త్రివిక్రమ్ శ్రీనివాస్‌తోనే ఉండబోతోంది. ప్రస్తుతానికి రామ్ చరణ్ 16వ సినిమాగా 'పెద్ది' రూపొందుతోంది. ఈ సినిమా పూర్తియిన వెంటనే ఆయన వెంకటేష్ సినిమాలో నటించబోతున్నాడు. ఆ సినిమా పూర్తి అయిన వెంటనే త్రివిక్రమ్, రామ్ చరణ్ కాంబినేషన్‌లో ఒక మంచి పాన్ ఇండియా సబ్జెక్ట్ రూపొందిస్తున్నారని తెలుస్తోంది. ఆ రకంగా రామ్ చరణ్ బ్యాక్ టు– బ్యాక్ ప్రాజెక్ట్స్ గురూజీ తోనే చేయబోతున్నాడు. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, ఇప్పటివరకు త్రివిక్రమ్ ఏ సినిమా చేసినా సితార ఎంటర్–టైన్‌మెంట్స్ లేదా హారిక హాసినితోనే చేసేవాడు. కానీ ఇప్పుడు రామ్ చరణ్‌తో చేయబోయే సినిమాకి కొత్త బ్యానర్ ఒకటి రంగంలోకి దిగబోతున్నట్లుగా తెలుస్తోంది.




# కమల్‌తో అనుబంధం మరువలేనిది

## - థగ్‌లైఫ్ ప్రమోషన్‌లో శివరాజ్ కుమార్

తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ కు ఎలాంటి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందో మనకు తెలిసిందే హీరోల్లో సైతం ఆయనకు పిచ్చ ఫ్యాన్స్ ఉన్నారు. ఇక ప్రజంట్ మణిరత్నం దర్శకత్వంలో 'థగ్ లైఫ్' మూవీ నటించాడు. త్రిష, శింబు వంటి స్టార్స్ అందరూ భాగం కాబోతున్న ఈ సినిమా విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ క్రమంలో ప్రమోషన్ కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. ఇటీవల చెన్నైలో ఈ సినిమా ఆడియో ఈవెంట్‌లో ఎంతో అద్భుతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శివరాజ్ కుమార్, తన అభిమాన నటుడి గురించి మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. ఒకసారి కమల్ సర్ మా ఇంటికి వచ్చారు. నాన్నగారితో మాట్లాడుతుంటే నేను పక్కన నిలబడి ఆయన్నే చూస్తూ ఉన్నాను. అప్పుడు ఆయన నన్ను చూసి షేక్‌హ్యాండ్ ఇచ్చారు.

# మిరాయ్ టీజర్ అదుర్స్




హనుమాన్' లాంటి భారీ హిట్ అందుకున్నా తేజ సజ్జ మళ్ళీ అదే తరహాలో 'మిరాయ్' వంటి భారీ పాన్ వరల్డ్ చిత్రంతో వస్తున్నాడు. యంగ్ అండ్ టాలెంటెడ్ దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని తెరకెక్కిస్తున్న ఈ షూటింగ్‌కి, కొంచెం ఎక్కువ సమయం తీసుకుంటున్నప్పటికీ ఆ మధ్య వచ్చిన గ్లింప్స్ అందరికీ షాకిచ్చింది. ఒక్కో పోస్టర్ మాత్రం మూవీ అంచనాలు బాగా పెంచేసింది. ఇక ఈ రోజె అవై–టె–డ్ టీ–జర్‌ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ ఊహించని రీతిలో ఉందని చెప్పాలి. ఒక్క మాటలో చెప్పాలంటే మరో ప్రపంచంలోకి తీసుకెళ్లేలా ఉంది. ఇండియన్ సినిమా దగ్గర ఎన్నో భారీ సినిమాలు వస్తున్నాయి కానీ కంటెంట్ ఉంటే దానికి తగ్గట్టుగా కావాల్సిన ప్రామిసింగ్ విజువల్స్ కూడా చాలా మెయిన్. ఇక 'మిరాయ్' దానికి అతీతంగా ఉందని చెప్పడంలో సందేహం లేదు. స్టన్నింగ్ విజువల్ ఎఫెక్ట్స్‌తో ఒక హాలీవుడ్ సినిమా చూస్తున్న ఫీల్ వచ్చింది. ముఖ్యంగా మంచు మనోజ్.. అదరకొట్టాడు. సాహస సన్నివేశాల్లో తేజ ఎక్కడా కూడా అసలు కాంప్రమైజ్ అయినట్టే కనిపించడం లేదు. అలాగే ఇండియన్ సినిమాకు ఒక సరికొత్త అవుట్ ఆఫ్ ది బాక్స్ సినిమాగా ఇవ్వబోతున్నట్లు–తెలుస్తుంది. ఇక లాస్ట్ షాట్‌లో రాముని రాకపై చూపించిన విజువల్ వర్ణనాతీతం..

# హరిహర వీరమల్లులో అదిపోతున్న సాంగ్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, దర్శకులు క్రిష్ జాగర్లమూడి అలాగే జ్యోతి కృష్ణలు తెరకెక్కించిన భారీ పాన్ ఇండియా చిత్రం 'హరిహర వీరమల్లు'. నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ మూవీ ఎప్పుడో రావాల్సింది.. కానీ ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని ఫైనల్‌గా ఈ జూన్ 12న గ్రాండ్ గా పాన్ ఇండియా లెవెల్ లో రిలీజ్ కాబోతుంది. ఇక విడుదల సమయం దగ్గర పడుతుండడంతో, ఒక్కో అప్ డేట్ వదులుతున్నారు మూవీ మేకర్స్. కాగా ఇప్పటికే మూడు పాటలు రిలీజ్ కాగా, తాజాగా సినిమా నుంచి నాలుగో సాంగ్ కూడా విడుదలైంది. ఇక ఈ సాంగ్ లో నిధి లుక్ అదిరిపోయింది.






# బాబోయ్ స్విమ్మింగ్ పూల్‌లో అనసూయ రచ్చ.. భర్తతో క్యూట్ రొమాన్స్

అందాల ముద్దుగుమ్మ అనసూయ నిత్యం వార్తలలో నిలుస్తుంటుంది. ఈ అమ్మడు ఏం చేసిన అది వార్తనే. ఈ మధ్య అనసూయ కొత్తింటి గృహప్రవేశం చేసింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన విలాసవంతమైన ఇంటిలో అడుగుపెట్టింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861